
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ f : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
30-8-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 211, పేజీలు : 10+4 వెల : 6.50



నాసా: ఆర్టెమిస్ వన్ ప్రయోగం వాయిదా.. 5లో
పాక్ వరదల్లో 1061 మంది మృతి


# వచ్చేది రైతు సంక్షేమ సర్కార్

**బిజెపిని పారద్రోలుదాం.. జాతీయ రాజకీయాల్లోకి రమ్మని రైతాంగం నన్ను కోరుతోంది..**

**వ్యవసాయానికి కాదు.. మోడీకే మీటర్ పెట్టాలి**

**పెద్దపల్లిలో సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించిన సిఎం కెసిఆర్**


పెద్దపల్లిలో సోమవారం కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్. చిత్రంలో సిఎస్ సోమేశ్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** ఇటీవల 27 రాష్ట్రాల నుంచి రైతు సంఘాల నేతలు వచ్చి తనను కలిశారని, జాతీయ రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారని టిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వెల్లడించారు. మరి పోదామా... జాతీయ రాజకీయాల్లోకి అంటూ జనాన్ని అడిగారు. సోమవారంనాడు పెద్దపల్లిలో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ≫7



# ₹6 వేల కోట్లు ఎపికి ఇచ్చేయండి..

## రూ. 6756 కోట్ల బకాయిలు ఎపికి చెల్లించాలన్న కేంద్రం

**హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలకు 6,756.92 కోట్ల రూపాయల మేర బకాయిలను తెలంగాణ విద్యుత్ సంస్థలు చెల్లించాలని కేంద్రం తేల్చి చెప్పింది. విద్యుత్ బకాయిల కింద అసలు 3,441.78 కోట్ల రూపాయలు, లేట్ పేమెంట్ నిమిత్తం సర్‌చార్జి కింద 3,315.14 కోట్ల రూపాయలను 30 రోజుల లోపుగా చెల్లించాలని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అనురూప్ సింగ్ బిషత్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం రాష్ట్రం విభజన జరిగిన 2014 జూన్ 2వ తేదీ నుండి 2017 జూన్ నెల 10వ తేదీ వరకూ తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసినందుకు గాను 3,441.78 కోట్ల రూపాయలను చెల్లించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సర్ చార్జీ విషయానికి వస్తే విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో దాని నిమిత్తం సర్ చార్జీ కింద గత నెల అంటే జూలై 31వ తేదీ వరకూ 3,315.14 కోట్ల రూపాయలను చెల్లించాలని తెలిపింది. కాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యుత్ సంస్థలతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వద్ద పలు మార్లు సమావేశం జరిపినా బకాయిల విషయం తేలలేదు. ఈ ఏడాది మార్చి నెలలో రెండు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించిన కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆశిష్ కుమార్, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ శాఖ అధికారులతో వర్చువల్ సమావేశంలో ఈ విషయం చర్చిండం జరిగింది. తెలంగాణ సంస్థలు మొదటి నుండి సమస్యను పరిష్కరించేందుకు సుముఖంగా ఉందని, ఈ దిశగా కొంత పురోగతి సాధించామని అందులో స్పష్టం చేసింది. అయితే ఎపి విద్యుత్ సంస్థలు ఎన్‌సీఎల్‌టిని ఆశ్రయించగా, ఈ అంశాన్ని తెలంగాణ హైకోర్టులో టిఎస్ విద్యుత్ సంస్థలు రిట్ పిటీషన్ దాఖలు చేశాయి. బకాయిల విషయంలో తమకు ఎలాంటి వివాదం లేదని, ≫2

**ఆ మొత్తం 30 రోజుల్లో ఇవ్వాలని కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశం**

**పునర్విభజన చట్టం ప్రకారం చెల్లింపులు తప్పవన్న కేంద్రం**

**ఎపి నుంచే భారీగా బకాయిలు రావాలంటున్న తెలంగాణ విద్యుత్ సంస్థలు**

## విద్యుత్ ఉద్యోగులకు డిఎ పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాత వార్త:** తెలంగాణలోని విద్యుత్ ఉద్యోగులకు కరవు భత్యంలో పెరుగుదల చోటు చేసుకుంది. విద్యుత్ ఉద్యోగులకు కరవు భత్యాన్ని 3.646 శాతం పెంచుతూ జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కరవు భత్యం పెంపు విద్యుత్ శాఖలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా వర్తించనుంది. అలాగే డియర్ నెస్ అలవెన్స్ (డీఏ) 24.992 శాతం నుండి 28.638 శాతానికి పెంచారు. గత జూలై నెల ≫2

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య


రోహిత్ (ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29 ప్రభాత వార్త:** ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదివేందుకు గత పది హేను రోజుల క్రితంనగరానికి వచ్చి ప్రైవేటు హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తాను నివాసం ఉంటున్న ప్రైవేటు హాస్టల్ గదిలోనే ఉరివేసుకొని విద్యార్థి ≫2

# నోట్ల గుట్టలు

**హైదరాబాద్‌లో భారీ సైబర్ క్రైం గుట్టురట్టు**

**రూ.9.81కోట్ల నగదు స్వాధీనం.. నలుగురు నిందితుల అరెస్టు**

**మార్కెట్‌బాక్స్ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్ పేరుతో భారీ మోసం**


సోమవారం సైబరాబాద్‌లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 29 ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్ద సైబర్ క్రైం సొత్తును సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్టాక్ ట్రేడింగ్ పేరుతో అమాయకులను బురిడీ కొట్టిస్తున్న మార్కెట్ బాక్స్ యాప్ నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు వారి వద్ద నుంచి దాదాపు 9.81కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. సైబర్ క్రైం నిందితుల వద్ద నుంచి ఇంత భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకోవడం దేశంలోనే మొదటిసారి అని సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. ఈ నేరానికి పాల్పడిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం చందోళీ జిల్లా పరిధిలోని మొగుసరాయ్ ప్రాంతానికి చెందిన అభిషేక్ జైన్(32) ఈ కుట్రలో ప్రధాన నిందితుడు. స్టాక్ ట్రేడింగ్‌లో అభిషేక్‌కు 8 సంవత్సరాల అనుభవం ఉండగా, ట్రేడింగ్‌తో భారీగా నష్టపోయిన ఇతను అమాయకుల వద్ద నుంచి డబ్బు కాజేయాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పూర్‌కు చెందిన ఫిన్‌టెక్ వ్యాపారం చేసే పవన్‌కుమార్ ప్రజాపథ్(35), భువానా ఉదయ్‌పూర్‌కు చెందిన ఫిన్‌టెక్ వ్యాపారం చేసే అకాశ్ రాయ్(39),ఉత్తరప్రదేశ్ రాష్ట్రం చందోళీ అలంపూర్‌కు చెందిన క్రిష్ణకుమార్(38)లతో ≫2



# ఖజానా విలవిల

**హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త:** ఆశాజనకంగా లేని ఆదాయం, పెరుగుతున్న ఖర్చులు, సహకరించని కేంద్రం వెరసి నిధుల కొరతతో తెలంగాణ రాష్ట్ర ఖజనా విలవిల్లాడుతోంది. ఆదాయం, వ్యయానికి మధ్య అంతరం పెరిగిపోయి ఆర్థిక పరిస్థితి దిగజారుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం వేజ్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌లు, స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీతోపాటు, చివరకు ఓవర్ డ్రాఫ్ట్‌పై ఆధారాపడాల్సిన అగత్యం ఏర్పడింది. దీంతో సాధారణ ఎన్నికల సమయం దగ్గర పడుతుండగా, సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు, హామీల అమలు వంటి వాటిని అమలు చేసే విషయంలో ఆర్థిక శాఖ తీవ్ర ఆందోళన చెందుతోంది. ఒకటి రెండు శాఖల్లో ఒకింత ఆదాయం పెరిగినా, మరికొన్నింటిలో తగ్గుతుండడంతో ఖజానా ఆర్థిక పరిస్థితి మెరుగుపడే పరిస్థితి కనిపించడం లేదు. మద్యం విక్రయాల ద్వారా ఎక్సైజ్ శాఖకు వచ్చే ఆదాయంలో 8 శాతం వృద్ధి రేటుతో ఇప్పటి వరకూ 9 వేల కోట్ల రూపాయలకు పైగా లభించింది. వాణిజ్య పన్నుల్లో కూడా పెరుగుదల నమోదైంది. అయితే రిజిస్ట్రేషన్ల శాఖలో రెవెన్యూ తగ్గుదల చోటు చేసుకుంది. ఆర్థిక శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం రెవెన్యూ రాబడుల రూపంలో గత నెలలో 17,556 కోట్ల రూపాయల మేర రాష్ట్ర ఖజానాకు రాగా, పన్నేతర రాబడి కింద 5,961 కోట్ల రూపాయలు సమకూరింది. అయితే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు ప్రతీ నెలా సగటున 1,300 కోట్ల రూపాయల చొప్పున రెవెన్యూ వస్తుందని నిర్దేశించుకోగా, రాష్ట్ర వ్యాప్తంగా సుప్రీంకోర్టు ఇచ్చిన స్టేతో ఓపెన్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో నెలకు 700 నుండి 800 కోట్ల రూపాయల ఆదాయం కూడా రావడం లేదు. దీనికి తగినట్లుగా తగ్గుతున్న పెట్రో ఉత్పత్తుల ధరలు వాణిజ్య పన్నుపై కొంత ప్రభావం చూపుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2,19,003 కోట్ల మూలధన, రెవెన్యూ వ్యయాల్లో ఇప్పటికే 40,572 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. దీనికి తగినట్లుగా ఇప్పటి వరకూ దాదాపు 30 లక్షల పెన్షన్లు ఉంటే 10 లక్షల పెన్షన్లు కొత్తగా ఈ నెల నుండి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో 40 లక్షల లక్షలకు ఒక్కొక్క దానికి రెండు వేల రూపాయల చొప్పున నెలకు సుమారు 800 కోట్ల రూపాయల నెలకు అవసరం ఉంటుంది. ఇంకో పక్క ఉద్యోగుల వేతనాలకు సుమారు 6,100 కోట్ల రూపాయలు, ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది ≫2

**ఓవర్ డ్రాఫ్ట్‌లపైనే ఆధారం**

**ఆశాజనకంగా లేని రాష్ట్ర ఆదాయం**

**దిగజారుతున్న ఆర్థిక పరిస్థితి**

**రూ. 2,550 కోట్లకు చేరిన ఓడి**

**అభివృద్ధి, సంక్షేమంపై ఆర్థిక శాఖ ఆందోళన**

## రేపు సిఎం బీహార్ పర్యటన

**అమర సైనికుల కుటుంబాలకు ఆర్థిక సాయం పంపిణి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** ఈనెల 31వ తేదీన ముఖ్యమంత్రి కెసిఆర్ బిహార్ పర్యటనకు వెళ్లనున్నారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో పాట్నాకు బయల్దేరి వెళ్లనున్నారు. గతంలో ప్రకటించిన మేరకు గాల్వాన్ ఘర్షణల్లో అమరులైన బీహార్‌కు చెందిన ఐదుగురు భారత సైనికుల కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆర్థిక సాయం అందజేయనున్నారు. సైనిక కుటుంబాలతో పాటు ఇటీవల సికింద్రాబాద్ టింబర్ డిపో అగ్ని ప్రమాదంలో చనిపోయిన 12 మంది బిహార్ వలస కార్మికుల కుటుంబాలకు కూడా కెసిఆర్ ఆర్థిక సాయాన్ని అందజేయనున్నారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌తో కలిసి కెసిఆర్ చెక్కులను అందజేయనున్నారు. అనంతరం నితీశ్‌కుమార్ ఇచ్చే లంచ్‌కు కెసిఆర్ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయాలపై ఇరువురు ముఖ్యమంత్రులు చర్చించనున్నారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయాలపై ఇరువురు ముఖ్యమంత్రులు చర్చించనున్నారు.


సోమవారం సాగర్ రహదారిపై ధర్నా చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

# వికటించిన కు.ని. ఆపరేషన్ ఇద్దరు మహిళల మృతి

**వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ధర్నా**


**ఇబ్రహీంపట్నం, అగస్టు 29, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రిలో కుటుంబ నియంత్రణ అపరేషన్ వికటించి ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.ఈ నెల 25న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రిలో 34మంది మహిళలకు కుటుంబ నియంత్రణ అపరేషన్ చెశారు.అందులో నలుగురు మహిళలకు ఆపరేషన్ వికటించింది.దీంతో ఆ మహిళలకు తీవ్రమైన వాంతులు,విరోచనాలతో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు.మాడ్గుల మండలం,నర్సాయిపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ మమత(28) ఆదివారం సాయంత్రం బిఎన్ రెడ్డిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పోందుతూ మృతి చెందింది.సోమవారం నిర్వహించిన ఆమే అంత్యక్రియలల్లో మమత కుమారులను చూసి గ్రామస్తులు బందువులు చలించిపోయారు.మరోకరు మంచాల మండలం,లింగంల్లి గ్రామానికి చెందిన సుష్మ(28) సోమవారం ఇబ్రహీంపట్నంలోని ఒ ప్రైవేటు అసుత్రిలో చికిత్స పోందుతూ మృతి చెందారు.మరో ఇద్దరు మహిళలు ఇబ్రహీంపట్నం మండలం సీతరాంపేట్‌కు చెందిన ఏ.లావణ్య(26),మాడ్గుల మండలం కొలుకులపల్లి గ్రామపంచాయితీ రాజీవ్‌తండాకు చెందిన మేరావత్ మౌనిక (23)లు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రులల్లో చికిత్స పోందుతున్నారు.వారి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.మరణాలకు ≫2

# కెసిఆర్ పాదయాత్ర చేస్తే నా యాత్ర బంద్ చేస్తా



**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు29:** తెలంగాణలో బిజెపి,టిఆర్‌ఎస్ నేతల మధ్య మాటల వార్ నడుస్తోంది. ఇక,బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్న క్రమంలో రెండు పార్టీల నేతల మధ్య దాడులు సైతం జరిగాయి. ఈ నేపథ్యంలో కెసిఆర్‌పై బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను 4వ ప్రజా సంగ్రామ యాత్రను సెప్టెంబర్ 12 నుంచి స్టార్ట్ చేస్తున్నానని, నువ్వు ఆ రోజు పాదయాత్ర స్టార్ట్ చెయ్, నేను బంద్ చేస్తా, నువ్వు తిరగవు, మేం తిరిగితే తట్టుకోలేకపోతున్నవ్ అని పేర్కొన్నారు. ఎలాంటి బందోబస్తు లేకుండా కెసిఆర్ పాదయాత్ర మొదలు పెడితే నేను ప్రజాసంగ్రామ యాత్ర ఆపేస్తానని సవాల్ చేశారు.రాష్ట్రానికి ఏం చేశారో చెప్పకుండా బిజెపిని తిడుతున్నారని, బిజెపి తిట్టడానికే కెసిఆర్ బహిరంగ సభలు పెడుతున్నారన్నారు. ఒక సిఎంగా ఉంటూ ప్రజల కోసం ఏం చేశావో చెప్పకుండా అధికారిక కార్యక్రమాలకు పోయి ప్రధానమంత్రిని తిడతావా? మేం అభివృద్ధి గురించి మాట్లాడితే సిఎం కుటుంబం మతం గురించి మాట్లాడుతున్నడు ఏమైనా అంటే మోడీకి మీటర్ పెట్టాలట, కెసిఆర్‌కే తెలంగాణ ప్రజలు మీటర్ పెట్టబోతున్నరు అని పేర్కొన్నారు. లిక్కర్ దందాలో ఎవరి భాగస్వామ్యం ఉందని, మానవ అక్రమ రవాణాలో ఎవరి పాత్ర ఉంది? లిక్కర్ స్కామ్‌తో తన కుటుంబానికి సంబంధం లేదని కెసిఆర్ ఎందుకు చెప్పడం లేదు? అని ప్రశ్నించారు. సిఎం ఫ్యామిలీ స్వయంగా వారి పరువు వారే తీసుకుంటున్నారన్నారు. సోషల్ మీడియాతో కెసిఆర్ కుటుంబంపై తీవ్ర వ్యతిరేకత వస్తోందని, పెద్దపల్లి జిల్లాకు ఏం చేశారో కెసిఆర్ చెప్పాలని, 8 ఏళ్లలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.61 కోట్లు

మరణాలు-64.88 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 7,591

మరణాలు - 45

**రాష్ట్రంలో కొత్తగా**

**192 కేసులు**

మృతులు జీరో

2లో



సోమవారం న్యూఢిల్లీలో ఎయిర్‌ఫోర్స్ అధికారులతో సమావేశమైన రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## వికటించిన కు.ని. ఆపరేషన్.. ఇద్దరు మహిళల మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని మృతుల కుటుంబ సభ్యులు ఆరోపింస్తున్నారు.కాగ మరణించిన సుష్మ మృతదేహంతో మృతుల కుటుంబ సభ్యులు సోమవారం సాగర్ హదారిపై బైటాయించి ధర్నాకు దిగారు.వారికి కాంగ్రెస్,బిజెపి,సిపిఎం,టిడిపి పార్టీల నాయకులు ధర్నాలో మద్దతు తెలిపారు.వెంటనే ఇబ్రహీంపట్నం డివిజన్ ఆర్డీఒ వెంకటాచారి ఘటనా స్థలానికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రభుత్వం నుండి రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటిస్తూ తక్షణమే రూ.నాలుగు లక్షల చెక్కును మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు.ధీంతో శాంతించిన అందోలన కారులు నిరసరనను విరమించారు.ఈ దర్నాలో పోలీసులు బిజెపి నేతల మద్య తోపులాట జరిగింది.సాగర్ రహదారిపై సుమారు మూడు కిలోమిటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది.

**ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తాం**

ఈ మరణాలపై ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని రాష్ట్ర డిప్యూటి కమీషనర్ ఆఫ్ హెల్త్,ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫిసర్ రవీంద్ర నాయక్ అన్నారు.సోమవారం ఆయనను విలేకరులు వివరణ కోరగా అనుభవం కలిగిన డాక్టర్లచే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించామన్నారు.34 మంది మహిళలకుఆపరేషన్ చేయగా వారిలో నలుగురికి వాంతులు,విరోచనాలు,తీవ్రమైన కడుపునోప్పితో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పోందుతూ ఇద్దరు మహిళలు మృతి చేందారని చేప్పారు.ఈ మరణాలపై ఒ కమిటీని నియమించి పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్థాము.విచారణలో వచ్చిన రిపోర్టు ప్రభుత్వానికి పంపిస్తాము.దినిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అయన అన్నారు.

**యాబై లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి..**

వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన కుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.యాబై లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా ప్రదాన కార్యదర్శి మాడ్గుల ఎంపిటిసి కొత్త పాండు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పర్యావేక్షణ లోపంతో వైద్య అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ మరణాలు సంభవించాయని ఇది వైద్యుల హత్యగా భావిస్తున్నామని అన్నారు.

**ఆపరేషన్ చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన ఆపరేషన్ చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరణిచిన మహిళల కులుంబాలను ప్రభుత్వం ఆదుకొని,మృతుల కుటుంబాలకు ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం, ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్ 3న రాష్ట్ర కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** సెప్టెంబర్ 3వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు,ప్రగతి భవన్‌లో రాష్ట్ర కేబి నెట్ సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించా రు. ఈ సందర్భంగా రాబోయే అసెంబ్లీ సమా వేశాల తేదీలు ఖరారు, నిర్వహణ, తదితర అంశాలపై కేబినెట్ చర్చించనున్నది.

## ఖజానా విలవిల

పెన్షనలకు 3,100 కోట్ల రూపాయలు, ఇప్పటి వరకూ చేసిన అప్పులకు సంబంధించి వడ్డీ చెల్లింపులకు 3,200 కోట్ల రూపాయలు, రుణాలు, అడ్వాన్సుల చెల్లింపుపై 1,800 కోట్ల రూపాయలు, ఉచిత విద్యుత్ తదితర రాయితీలకు 1,400 కోట్ల రూపాయల చొప్పున ప్రతీ నెలా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విధంగా ఆదాయం తగ్గి, ఖర్చులు పెరుగుతున్న పరిస్థితుల్లో కేంద్రం రుణాలపై ఆంక్షలు విధించడం పెద్ద సమస్యగా తయారైంది. అప్పులు పుడితే నిర్దేశిత వ్యయాలకు సొమ్ము సరిపోయేది. అయితే ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎలాంటి అప్పులు పుట్టక ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో గత్యంలేక స్వల్పకాలిక రుణాల కింద వేజ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ ద్వారా రుణాలు తీసుకువచ్చినా అవి సరిపోకపోవడంతో చివరకు ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ విధంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఓవర్ డ్రాఫ్ట్ కింద ఏప్రిల్‌లో 438 కోట్ల రూపాయలు, మేలో 912 కోట్ల రూపాయలు, జూన్ నెలలో ఏకంగా 1,200 కోట్ల రూపాయలను తీసుకొచ్చింది. మరోపక్క ఎన్నికల సీజను దగ్గర పడుతుండగా, నిధుల సమస్యతో వ్యవసాయ రుణాల మాఫీ, దళితబంధు, గొర్రెల పంపణీ తదితర పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆర్థిక శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 192

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 192 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,34,143పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమో దు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 14,320మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో3,73,40,560మందికికరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,28,108మంది కోలుకోగా(99.26%) సోమవారం 345మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 1924కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 80 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/08/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 982567
2nd Prize Rs.7000/- 91116
3rd Prize Rs.3500/-
08620 14786 16194 24720 49522
69316 79087 84227 92956 93525
4th Prize Rs.200/-
0034 2034 3796 5358 5529 5936 6366
6426 7260 7890
5th Prize Rs.100/-
1186 1757 3551 4471 5126 6265 6517
7055 7988 9634
6th Prize Rs.50/-
0006 1935 3680 5321 6687 8540 9571
0016 1971 3943 5596 6700 8543 9626
0019 2029 4065 5793 6844 8581 9673
0080 2067 4305 5860 6887 8796 9689
0299 2191 4446 5869 6896 8823 9745
0322 2722 4456 5910 7084 8908 9771
0602 2746 4482 5935 7452 8913 9800
0938 2774 4564 5952 7495 8914 9853
1085 2854 4651 5966 7899 8952 9873
1486 3008 4769 5981 7996 9015 9875
1491 3397 4818 6206 8076 9136
1789 3459 4844 6270 8090 9306
1806 3462 4893 6394 8212 9342
1823 3521 5104 6530 8379 9432
1836 3626 5267 6639 8425 9520

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 698341
2nd Prize Rs.7000/- 89247
3rd Prize Rs.3500/-
01449 24142 40079 43563 46738
54221 64489 83855 86631 91519
4th Prize Rs.200/-
1593 1973 4920 5095 6009 6409 6947
8581 8632 9365
5th Prize Rs.100/-
0176 0993 3196 6315 7375 7411 7837
8154 8196 9507
6th Prize Rs.50/-
0028 1356 2874 4947 6304 7751 8896
0173 1384 3072 5053 6399 7839 9043
0174 1721 3079 5087 6513 7869 9054
0232 1773 3181 5182 6609 8049 9146
0269 1819 3186 5298 6643 8168 9241
0276 1852 3227 5309 6735 8210 9314
0456 1868 3233 5353 6742 8309 9479
0469 1874 3346 5360 6751 8334 9741
0621 1878 3522 5594 6769 8439 9829
0733 2333 4037 5612 6909 8461 9923
1025 2374 4045 5720 6993 8492
1096 2643 4319 6085 7450 8500
1155 2745 4435 6113 7451 8717
1194 2823 4728 6114 7627 8739
1347 2859 4942 6182 7730 8749

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:29/08/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 752293
2nd Prize Rs.7000/- 69759
3rd Prize Rs.3500/-
02483 24286 25316 28691 37639
38505 44805 66225 87103 98276
4th Prize Rs.200/-
0008 3099 4700 5398 5734 5929 6634
7107 7211 8407
5th Prize Rs.100/-
0892 1216 1899 4296 4456 5055 5457
7404 8714 9879
6th Prize Rs.50/-
0009 1120 2663 4268 5625 7618 8720
0158 1180 2736 4518 5743 7695 8820
0235 1260 2954 4641 5764 7712 8949
0249 1263 3040 4840 5918 7751 8969
0366 1386 3077 4931 6192 7868 9482
0459 1455 3193 5047 6371 7973 9632
0465 1459 3332 5048 6465 8111 9707
0581 1489 3861 5100 6598 8246 9786
0597 1522 3876 5136 6659 8334 9790
0693 1960 3903 5198 6710 8412 9947
0797 2071 3949 5252 6848 8448
0814 2146 4014 5291 6872 8497
0944 2187 4023 5479 6992 8506
1007 2265 4080 5573 7010 8532
1036 2500 4176 5624 7518 8706

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 168159
2nd Prize Rs.7000/- 73592
3rd Prize Rs.3500/-
13550 36500 39789 55851 66480
68439 71795 72277 91006 98609
4th Prize Rs.200/-
0235 2166 3934 4358 4587 5870 6034
6801 8909 9886
5th Prize Rs.100/-
1244 1369 1908 3570 5374 5523 5537
5726 8497 8838
6th Prize Rs.50/-
0167 0910 2895 4909 6232 7793 8910
0350 0944 3297 4936 6437 7828 8968
0366 1218 3360 5002 6444 7830 9040
0407 1336 3428 5078 6487 7916 9657
0427 2051 3445 5175 6503 7932 9758
0473 2152 3450 5215 6596 7990 9766
0533 2337 3465 5252 6597 7999 9861
0554 2403 3589 5430 6598 8182 9952
0611 2413 3920 5463 6785 8312 9958
0692 2499 4089 5535 6787 8366 9969
0697 2589 4399 5745 6792 8515
0772 2661 4406 5752 6817 8603
0813 2773 4418 5826 7201 8627
0816 2794 4753 5907 7273 8745
0902 2877 4791 6169 7372 8786

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/08/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 261812
2nd Prize Rs.7000/- 25987
3rd Prize Rs.3500/-
06421 19671 22926 36687 39624
51033 52414 53474 72125 83860
4th Prize Rs.200/-
1177 1881 2568 2714 3332 5514 7231
8916 9631 9793
5th Prize Rs.100/-
0759 3618 4704 4734 4965 5286 5336
6298 6973 7080
6th Prize Rs.50/-
0041 1514 3489 5419 6130 7701 9283
0058 2048 3575 5553 6184 8113 9389
0121 2146 4051 5578 6263 8359 9429
0200 2272 4243 5607 6269 8499 9461
0235 2321 4319 5625 6286 8545 9470
0289 2386 4341 5629 6384 8649 9554
0307 2396 4526 5646 6394 8683 9652
0374 2544 4578 5683 6500 8763 9697
0377 2653 4639 5693 6533 8796 9752
0486 2747 4712 5701 6722 8962 9917
0504 2953 4774 5751 6826 9016
0660 3024 4791 5782 6931 9071
0722 3238 4848 5805 6972 9194
1326 3284 4925 6027 7524 9268
1424 3368 5221 6046 7530 9274

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 837750
2nd Prize Rs.7000/- 73744
3rd Prize Rs.3500/-
12279 13122 15882 23989 26500
34696 49552 50077 54967 61802
4th Prize Rs.200/-
0289 0847 1273 2979 4646 6581 7055
7319 8729 9482
5th Prize Rs.100/-
1392 2253 2693 3172 5144 5525 6261
6309 6830 9321
6th Prize Rs.50/-
0174 2346 3645 5580 6529 7991 9282
0247 2366 3678 5604 6836 8008 9346
0251 2387 3738 5764 6931 8037 9463
0254 2479 3832 5843 7131 8203 9492
0367 2554 3997 5848 7320 8244 9571
1069 2989 4053 6015 7359 8352 9684
1305 3173 4093 6114 7408 8441 9722
1630 3185 4155 6161 7410 8655 9801
1682 3211 4224 6181 7525 8858 9885
1693 3286 4338 6184 7650 8956 9969
2005 3297 4933 6257 7696 9006
2012 3391 4998 6262 7828 9137
2105 3416 5002 6310 7871 9194
2180 3538 5321 6319 7907 9202
2298 3597 5541 6321 7933 9231

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/08/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 112272
2nd Prize Rs.7000/- 47678
3rd Prize Rs.3500/-
18579 21833 45341 58375 76773
82062 83078 89430 91520 91742
4th Prize Rs.200/-
0572 2390 3658 3670 4194 5311 5530
5568 5984 7114
5th Prize Rs.100/-
0667 0805 0878 1200 1578 2628 5748
6028 6582 9108
6th Prize Rs.50/-
0140 1687 2973 4113 5792 6953 8960
0376 1881 3007 4116 5809 7009 8977
0392 1896 3047 4261 5895 7302 9014
0575 2101 3269 4473 5913 7425 9190
0653 2298 3288 4714 5940 7461 9489
0858 2299 3347 4736 5959 7726 9573
0905 2527 3350 4835 6030 7807 9638
0946 2609 3583 5047 6050 7814 9869
1063 2616 3649 5280 6288 7846 9963
1204 2706 3801 5373 6317 7853 9999
1230 2755 3833 5439 6424 8339
1379 2815 3855 5510 6441 8706
1435 2882 3914 5676 6578 8756
1481 2884 4016 5758 6625 8828
1686 2908 4078 5764 6890 8853

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 215755
2nd Prize Rs.7000/- 27496
3rd Prize Rs.3500/-
09322 15444 38953 42510 42565
44241 56594 75189 76743 81476
4th Prize Rs.200/-
0622 1575 2711 3000 3727 5745 7064
8181 9558 9774
5th Prize Rs.100/-
0043 0273 0401 1657 2786 3048 4200
4815 7416 8653
6th Prize Rs.50/-
0278 1792 3393 4896 5598 7011 8828
0335 1919 3400 4920 5790 7080 8885
0424 2042 3661 4979 5909 7470 9001
0722 2047 3820 5008 6089 7525 9481
0896 2070 3846 5055 6165 7526 9548
0897 2224 3959 5111 6179 7864 9771
0989 2446 3999 5140 6269 7897 9831
1173 2568 4014 5164 6344 7900 9897
1289 2629 4173 5173 6365 8252 9925
1360 2636 4276 5196 6391 8312 9946
1411 2688 4369 5199 6422 8417
1634 2746 4477 5308 6468 8522
1654 2792 4482 5385 6529 8732
1655 2969 4662 5454 6635 8783
1716 3180 4774 5561 6842 8802

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/08/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 726823
2nd Prize Rs.7000/- 23511
3rd Prize Rs.3500/-
01247 13820 19684 21329 47413
51873 67591 75830 80433 97906
4th Prize Rs.200/-
1150 1475 2727 3225 3656 4924 6044
7684 8890 9641
5th Prize Rs.100/-
0240 1697 2186 2446 2508 3175 5715
6538 9191 9741
6th Prize Rs.50/-
0007 1984 3077 5381 6445 7655 9056
0422 2048 3151 5524 6463 7833 9190
0486 2079 3326 5529 6469 8080 9282
0510 2109 3476 5562 6796 8183 9324
0550 2156 3758 5655 6812 8219 9412
0957 2225 4079 5673 7016 8229 9562
1185 2275 4154 5854 7044 8312 9645
1235 2517 4315 5894 7085 8323 9770
1241 2636 4348 5976 7118 8426 9862
1251 2647 4598 6003 7140 8608 9980
1371 2734 4630 6072 7240 8668
1452 2779 4700 6129 7287 8801
1687 2872 4903 6212 7336 8853
1779 2879 4986 6277 7386 8960
1807 2992 5034 6421 7437 9026

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 336668
2nd Prize Rs.7000/- 57983
3rd Prize Rs.3500/-
10596 12304 14892 17099 19385
23986 75963 78225 84075 87610
4th Prize Rs.200/-
0381 2498 2880 4890 6400 7010 8396
9227 9691 9873
5th Prize Rs.100/-
0711 1584 1785 3391 3880 5018 5245
7591 8260 9582
6th Prize Rs.50/-
0011 1433 3296 5022 6896 8212 9207
0169 1759 3409 5301 6943 8278 9212
0423 1845 3506 5310 6988 8302 9225
0475 2046 3513 5454 7006 8370 9291
0488 2137 3523 5583 7061 8415 9540
0502 2141 3530 5619 7131 8514 9689
0528 2269 3615 5892 7241 8594 9732
0550 2414 3617 6100 7399 8689 9818
0699 2492 3878 6252 7700 8703 9990
0891 2521 4301 6278 7923 8708 9993
0919 2695 4371 6462 7973 8740
0939 2791 4547 6532 7989 9074
1283 2899 4791 6644 8029 9108
1284 3110 4986 6669 8074 9127
1333 3253 5005 6890 8080 9136

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/08/22

DAY - SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 139330
2nd Prize Rs.7000/- 39575
3rd Prize Rs.3500/-
17285 17958 28611 41535 52413
63864 74745 85934 96381 96569
4th Prize Rs.200/-
0325 1646 4269 4681 7825 8131 8145
8487 9398 9548
5th Prize Rs.100/-
0965 1198 1815 2325 3933 4265 4990
5891 8937 8947
6th Prize Rs.50/-
0154 1709 2736 4369 5450 6638 8741
0165 1895 2779 4401 5601 6858 8999
0212 1953 2796 4444 5626 7286 9093
0224 1982 2842 4477 5924 7403 9134
0635 2157 3218 4579 5957 7612 9390
0636 2164 3232 4730 5998 7654 9704
0651 2169 3475 4731 6005 7671 9728
0984 2183 3501 4782 6006 7673 9786
1149 2276 3712 4977 6102 7697 9826
1399 2377 3733 5054 6113 7736 9913
1412 2432 3820 5092 6120 7773
1538 2442 3957 5182 6213 8146
1597 2465 3965 5373 6464 8370
1653 2611 4063 5414 6486 8398
1679 2698 4193 5419 6509 8607

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 984450
2nd Prize Rs.7000/- 16773
3rd Prize Rs.3500/-
16915 27240 38396 49546 51407
62795 63312 73620 84883 95501
4th Prize Rs.200/-
0527 1856 2628 2759 4422 4932 6478
8387 9144 9345
5th Prize Rs.100/-
1390 2706 2990 3284 5791 5896 7106
7767 9026 9067
6th Prize Rs.50/-
0044 1790 3038 4722 6390 7298 8714
0095 1892 3104 5010 6391 7364 9340
0162 1975 3621 5144 6547 7418 9370
0192 1998 3703 5156 6562 7647 9377
0305 2175 3816 5253 6598 7675 9439
0661 2201 3904 5665 6764 7722 9750
0818 2285 3912 5766 6784 7788 9798
0994 2535 4105 6056 6904 7973 9856
1013 2622 4194 6106 6946 8047 9905
1044 2631 4196 6151 6975 8057 9933
1144 2643 4238 6193 7043 8077
1151 2699 4344 6218 7044 8098
1286 2776 4556 6223 7091 8114
1553 2794 4572 6237 7224 8257
1692 2980 4680 6296 7291 8591

# నోట్ల గుట్టలు

కలిసి ఓ ముఠాను ఏర్పాటు చేశాడు. అమాయకులను బురిడీ కొట్టించి ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ పేరుతో మోసం చేసేందుకు మార్కెట్ బాక్స్.ఇన్ యాప్‌ను రూపొందించాడు. ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ చేపడుతామంటూ వాట్సప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా భారీగా ప్రచారం చేపట్టారు. సదరు యాప్ మల్టి కమోడిటీ ఎక్స్‌చేంజ్(ఎంసిఎక్స్)ను పోలీ ఉండగా, మార్కెట్ బాక్స్ ట్రేడింగ్ యాప్ సెబీ వద్ద సైతం రిజిస్టర్ కాలేదు. కాగా సదరు యాప్‌ను నమ్మిన దాదాపు 3వేల మంది ట్రేడర్లు ఇందులో రిజిస్టర్ చేసుకున్నారు. ఇందులో రిజిస్టర్ చేసుకున్న ఖాతాదారులు ట్రేడింగ్ కోసం చేసే ఇన్వెస్టిమెంట్లను జోద్‌పూర్‌లో ఉన్న పవన్‌కుమార్ ప్రజాపథ్ ఫిన్‌టెక్ కంపెనీ ఎంపిఎను మార్కెట్ బాక్స్ యాప్‌కు అనుసంధానం చేసి దాని ద్వారా సేకరించేవాడు. పలుమార్లు అభిషేక్ రాయ్‌కి చెందిన ఫిన్‌టెక్ కంపెనీ ఎంపిఎ ద్వారా సైతం పెట్టుబడులు సేకరించేవాడు. అమాయకులు మార్కెట్ బాక్స్ ద్వారా చేపట్టే ఇన్వెస్టిమెంట్లు మార్కెట్ బాక్స్ యాప్ ఐడి ద్వారా చేపడుతుండడంతో వారు ఎంత మొత్తం పెట్టుబడులు పెట్టారనే విషయం అభిషేక్ జైన్‌కు తెలిసేది. మార్కెట్ బాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన వారి డబ్బును నిందితులు పలు బ్యాంకు అకౌంట్లకు మళ్లించేవారు. ఇందుకోసం పవన్‌కుమార్ ప్రజాపథ్, అకాష్ రాయ్‌లు 10శాతం కమీషన్‌ను అభిషేక్ వద్ద తీసుకునే వారు. వారణాసితో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని వ్యాపారుల వద్ద నుంచి గత రెండు సంవత్సరాలుగా హవాలా మార్గంలో సదరు పెట్టుబడులను క్రిష్ణకుమార్ నగదుగా మార్చి అభిషేక్ జైన్‌కు అందజేసేవాడు. పెట్టుబడులు పెట్టిన వారిని నష్టాలు వచ్చాయంటూ నమ్మించడం, స్పందించకుండా పోవడం చేస్తుండేవారు. కాగా మార్కెట్ బాక్స్.ఇన్ యాప్‌లో రిజిస్టర్ అయిన నగరానికి చెందిన ఓ బాధితుడు 2021లో మొదట 9,999 రూపాయలను స్టాక్ ట్రేడింగ్ కోసం పెట్టుబడి పెట్టాడు. ఈ పెట్టుబడిలో మొత్తం కోల్పోయిన బాధితుడు కొన్ని రోజుల తరువాత తిరిగి 10 లక్షల రూపాయలను పెట్టుబడి పెట్టగా, 14.9లక్షల రూపాయలను అందుకున్నాడు. దీంతో మార్కెట్ బాక్స్ యాప్ మీద నమ్మకం పెంచుకున్న బాధితుడు తన పెట్టుబడులను కొనసాగించి ట్రేడింగ్ కోసం 62.6లక్షలను చెల్లించాడు. ఇందులో 34.7లక్షల రూపాయలను బాధితుడు తిరిగి తీసుకోగా, మిగిలిన 27.90లక్షలను నష్టపోయాడు. మిగిలిన డబ్బు కోసం బాధితుడు మార్కెట్ బాక్స్ ట్రేడింగ్ యాప్‌ను సంప్రదించగా సరైన స్పందన లేకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం పోలీసులు విచారణ చేపట్టగా మార్కెట్ బాక్స్.ఇన్ యాప్ మోసం వెలుగు చూసింది.

**రికార్డు స్థాయి సైబర్ క్రైం సొత్తు స్వాధీనం...**

విచారణలో భాగంగా యాప్‌లో ట్రేడింగ్ చేపడుతున్న ఎంపిఎలు ఉన్న జోద్‌పూర్‌కు చెందిన పవన్‌కుమార్ ప్రజాపథ్, అకాశ్‌రాయ్‌లను జోద్‌పూర్‌లో సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు పట్టుకున్నారు. వీరు ఇచ్చిన సమాచారంతో మొఘల్‌సరాయ్ వెళ్లి ప్రధాన నిందితుడు అభిషేక్ జైన్‌తో పాటు అతనికి సహకరిస్తున్న క్రిష్ణకుమార్‌లను సైతం పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి మొత్తం 9.81 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా సైబర్ క్రైం మోసాల్లో నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తులో దేశంలోనే ఇది అతిపెద్దదని సైబరాబాద్ కమీషనర్ తెలిపారు. నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వీరి వద్ద నుంచి నగదుతో పాటు 7సెల్‌ఫోన్లు, 2ల్యాప్‌టాప్‌లను స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా సైబర్ క్రైం ముఠాను పట్టుకున్న సిబ్బందిని కమీషనర్ అభినందించారు.



న్యూఢిల్లీలో సోమవారం నేషనల్ ఫార్మాసూటికల్ ప్రైసింగ్ అథారిటీ రజతోత్సవాలను జ్యోతివెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మాండవీయ

## 6 వేల కోట్లు ఎపికి ఇచ్చేయండి..

అయితే వీటిని చెల్లించే సమయంలో తమ రాష్ట్రానికి రావాల్సిన బకాయిల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ విద్యుత్ సంస్థలు కేంద్రానికి విజ్ఞప్తి చేశాయి. ఎపి విద్యుత్ సంస్థలు దీన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోవాలని భావిస్తే తెలంగాణ విద్యుత్ సంస్థలు పరిష్కారానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అయితే జూన్ 2017 వరకూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరా జరిగిందని ఎపి విద్యుత్ సంస్థలు అంటున్నాయి. విద్యుత్ కొనుగోలు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం 2021 డిసెంబర్ 31న ప్రిన్సిపల్‌గా 3,442 కోట్ల రూపాయలు, ఆలస్య చెల్లింపు సర్‌చార్జిగా 3,014 కోట్ల రూపాయలు బాకాయిలు ఉన్నాయని ఎపి సంస్థలు వాదిస్తున్నాయి. మరోపక్క తెలంగాణ విద్యుత్ సంస్థలు వివిధ సందర్భాల్లో తమ వాదనలు వినిపిస్తూ ఎపి జెన్‌కో చెల్లించాల్సిన బకాయిలను సరి చేసిన తర్వాత విద్యుత్ వినియోగం కింద ఎపి నుండి 12,532 కోట్ల రూపాయల మొత్తం బకాయిలు రావాల్సి ఉందని తెలంగాణ విద్యుత్ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణకు ఎపి జెన్‌కో ద్వారా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం, పిపిఎలను ఏకపక్షంగా రద్దు చేయడం వల్ల బయట మార్కెట్ నుండి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయాల్సి వచ్చిందని, ఫలితంగా భారీగా ఆర్థిక భారం పడిందని తెలంగాణ విద్యుత్ సంస్థలు వివిధ సందర్భాల్లో వాదిస్తున్నాయి. ఎపిలోని అనంతపురం, కర్నూలు జిల్లాల రుణాల చెల్లింపులు, థర్మల్ విద్యుత్‌కొనుగోలు వల్ల అయ్యే ఖర్చులు వంటి వాటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే వాస్తవంగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు 12,532 కోట్ల నికర మొత్తాన్ని చెల్లించాల్సి ఉందని అంటున్నాయి.మొత్తంగా చూసుకుంటే 15వేలకోట్ల రూపాయలను ఎపి విద్యుత్ సంస్థ లు బకాయిలు ఉండగా, అందులో తాము చెల్లించాల్సిన బకాయిలు 3,441 కోట్ల రూపాయలను తీసేసినా, ఇంకా 12 వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని తెలంగాణ విద్యుత్ సంస్థలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాకుండా ప్రసుత్తం ఈ బకాయిల విషయై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, ఈ లోగా కేంద్రం ఎలా ఆదేశాలు జారీ చేస్తుందని తెంగాణ విద్యుత్ సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.




సోమవారం వేములవాడలో ధర్నా చేస్తున్న నిర్వాసితులను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

## వేములవాడలో ఉద్రిక్తత

### మిడ్ మానేరు నిర్వాసితుల మహాధర్నా.. అడ్డుకున్న పోలీసులు... అరెస్టులు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నందికమాన్ వద్ద సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని సోమవారం వేములవాడలో మహాధర్నాకు ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ముంపు గ్రామాల నిర్వాసితులు మహాధర్నాకు తరలివెళ్లకుండా ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఏఎస్‌పి చంద్రయ్య ఆధ్వర్యంలో పోలీసు బలగాలు మోహరించాయి. వేములవాడకు వెళ్లకుండా అన్ని దారులలో పోలీసులు ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేశారు. వేములవాడకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. నంది కమాన్ వద్దకు చేరుకున్న నిర్వాసితులను వేములవాడకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఆం దోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులకు నిర్వాసితులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నిర్వాసితులను అరెస్టు చేసి కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**బిజెపి కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్టులు..**

మిడ్ మానేరు నిర్వాసితుల మహాధర్నాకు తరలివెళ్లకుండా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మహాధర్నాకు మద్దతుగా వస్తున్న పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరా ్వసితుల సమస్యలు పరిష్కరించకుండా అరెస్టు చేయడం దారుణమన్నారు. వెంటనే నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## వారం - వర్జ్యం

**30-8-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
తదియ మ.2-04; హస్త రా.11-32
వర్జ్యం ఉ.7-36 ల 9-14
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శ్రేయస్కరం.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**మిథునం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. సాహితీ చర్చలు వాయిదా.

**కర్కాటకం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** భూ వివాదాలు తీరుతాయి. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచన. దూర దృష్టితో ఆర్థిక ప్రణాళికలు రచిస్తారు.

**కుంభం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** ఆరోగ్య సలహాలు పాటించండి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఉద్యోగులకు డిఎ పెంపు

నుండి ఈ పెరిగిన డియర్ నెస్ అలవెన్స్ అమలు కానుంది. జూలై నెల డిఎ బకాయిలను ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ నెల అంటే అగస్టు నెల జీతంతోను కలిపి ఇవ్వనున్నారు.

## విద్యార్థి ఆత్మహత్య

తనువు చాలించాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్‌లో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ గోన సురేష్ కథనం ప్రకారం... ఎపిలోని కడప జిల్లా చిటివేల మండలం తిమ్మాయిగారిపల్లి గ్రామానికి చెందిన గుమ్మల రోహిత్(17) ఇంటర్మీడియట్ చదువడం కోసం నగరానికి వచ్చాడు. మాదాపూర్‌లోని అర్బన్ జూనియర్ కళాశాలలో ఆగస్టు 8న అడ్మిషన్ తీసుకున్న రోహిత్ కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలో గల లగ్జరీ పిజిమెన్స్ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. ఇదేహాస్టల్ గదిలో రోహిత్‌తో పాటు విద్యార్థులు భావేష్, హానీష్, వంశీలు సైతం కలిసి ఉంటున్నారు. కాగా ఆగస్టు 26న నగరంలోని యూసఫ్‌గూడలో నివాసం ఉండే బంధువు శ్రీకాంత్ ఇంటికి రోహిత్ వెళ్లాడు. అనంతరం 28న మధ్యాహ్నం 1గంటలకు శ్రీకాంత్ తన ద్విచక్రవాహనం మీద రోహిత్‌ను కొండాపూర్ హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయాడు. హాస్టల్ గదిలో రోహిత్ ఒక్కడే ఉండగా, సాయంత్రం 6 గంటల ప్రాంతంలో గదికి వచ్చిన మిగిలిన విద్యార్థులు తలుపులు తెరిచేందుకు ప్రయత్నించగా, లోపలి నుంచి రోహిత్ తలుపులు తీయలేదు. దీంతో విద్యార్థులు హాస్టల్ ఇంచార్జ్ దేవేందర్‌కు చెప్పగా, అతను రోహిత్ బంధువు శ్రీకాంత్‌కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. దీంతో శ్రీకాంత్ హాస్టల్‌కు చేరుకొని స్థానికులతో కలిసి డోర్‌ను పగులగొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్‌షీట్‌తో ఉరివేసుకొని రోహిత్ కనిపించాడు. వెంటనే రోహిత్‌ను కిందకు దించి స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఈమేరకు గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రోహిత్ గదిలో 'భాను క్షమించు, ఇకమీదట మిమ్మల్ని ఎవరూ ఇబ్బంది పెట్టరు. అమ్మా, నాన్న మీరు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్న' అంటూ రాసిన సూసైడ్ నోట్ లభించింది.

## మహేశ్ బ్యాంక్ ఛైర్మన్, డైరెక్టర్లకు జైలు శిక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు29:** మహేశ్ బ్యాంక్ ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లకు హైకోర్టు జైలు శిక్ష విధించింది.కోర్టు అనుమతి లేకున్నా బ్యాంక్ లావాదేవీలు జరిపారు. కేసు విచారణ నేపథ్యంలో ఎలాంటి లావాదేవీలునిర్వహించవద్దని గతంలో హైకోర్టు ఆదేశించింది.ఈ ఆదేశాలను ఉల్లంఘించినందుకు తాజాగా వీరికి కోర్టు 15 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మహేశ్ బ్యాంక్ ఛైర్మన్ రమేశ్ బంగ్‌తో పాటు పది మంది డైరెక్టర్లకు జైలు శిక్ష విధించింది.

## కానిస్టేబుల్ అర్హత పరీక్షలో గందరగోళం

### సోషల్ మీడియాలో వదంతులపై

### పోలీసు నియామక మండలి ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీ కోసం ఆదివారం జరిగిన అర్హత పరీక్షలో గందరగోళం నెలకొందని, అనేక ప్రశ్న లు తప్పుగా వచ్చాయని సోమవారం ఉదయం నుంచి సోషల్ మీడియాలో వార్తలు వస్తుండడంపై పోలీసు నియామక మండలి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదంతా తప్పు డు ప్రచారంగా మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సెడ్ డిలో 13 ప్ర శ్నలు గందరగోళంగా వున్నాయని పోలీసు నియామక మండలికి ఫిర్యాదు లు అందాయని ఆయన తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలించి రెండు రోజుల్లో అన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఈ విష యమై నిపుణుల కమి టీతో చర్చించి వారు ఇచ్చే నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటాయని, దీనిపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దని అభ్యర్థులను ఆయన కో రారు. త్వరలోనే ఈ పరీక్షకు సంబంధించిన కీని విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.

## విద్యార్హతల ప్రాతిపదికన వీఆర్ఎల క్రమబద్ధీకరణ

### ట్రెసా నివేదిక.. త్వరలో ప్రభుత్వ ఉత్తర్వులు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)ను విద్యార్హతల ప్రాతిపదికన రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వీఆర్ఎలు అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తామని గతంలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. అయినప్పటికీ హామీ అమలుకు నోచుకోకపోవడంతో వీఆర్ఏలు గత నెల రోజులుగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లో ప్రభుత్వ సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. క్షేత్ర స్థాయిలో భూ సంబంధిత దరఖాస్తుల విచారణ వంటి కీలక సేవలకు అంతరాయం కలగడంతో ఫైళ్లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీనికి తోడు వీఆర్ఏలు అందరినీ క్రమ బద్ధీకరించాలని కోరుతూ ట్రెసా రాష్ట్ర కార్యవర్గం ఓ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికను సైతం పరిగణనలోనికి తీసుకున్న ప్రభుత్వం పదో తరగతి, ఆపై విద్యార్హత కలిగిన వీఆర్ఏలను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయించినట్లు సమా చారం. క్రమబద్ధీకరణలో భాగంగా వీఆర్ఏలకు పే స్కేలు కూడా చెల్లించను న్నారు. కాగా, ఎలాంటి విద్యార్హత లేని వీఆర్ఏలలో కొందరిని డ్రైవర్లు, అటెం డర్లు వంటి సమాన పోస్టులలో నియమించే అవకాశం ఉంది. మరికొందరికి వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా విద్యార్హతలు కలిగిన వారు ఉంటే వారి అర్హతను బట్టి రెవెన్యూ లేదా ఇతర శాఖలలో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు సమాచారం.

## ఇంటర్ సర్టిఫికెట్లు ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి: టిజెఎస్‌వి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఇంటర్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను కార్పొరేట్ కళాశాలలు ఉన్నత విద్యకు దూరం చేస్తున్నాయని టీజేఎస్ విద్యార్థి విభాగం ఆరోపించింది. ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ జరుగుతున్నప్పటికీ ఫీజుల కోసం వేధింపులకు గురి చేస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. సోమవారం విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రటరీ జయమణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబు మహాజన్, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి అరుణ్ కుమార్, కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ ఫీజుల కోసం విద్యార్థుల సర్టిఫికెట్లు ఆపొద్దని విద్యా శాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వాటిని పెడ చెవిన పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.


**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ, రక్షణ మంత్రిత్వ శాఖ)
CIN :- L24292TG1970GOI001353
కార్పొరేట్ కార్యాలయము: గచ్చిబౌలి, హైదరాబాద్-500032
రిజిస్టర్డ్ కార్యాలయము: కంచన్‌బాగ్, హైదరాబాద్-500058
టెలి: 040-23456145, ఫ్యాక్స్: 040-23456110
ఇ-మెయిల్: investors@bdl-india.in, వెబ్‌సైట్: www.bdl-india.in

**ప్రకటన**

ఇందుమూలముగా ప్రకటించబడునది ఏమనగా భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క 52వ వార్షిక సాధారణ సమావేశము ("AGM") **26వ సెప్టెంబరు, 2022, సోమవారం రోజు మ.03.00 (IST)** న వీడియో కాన్ఫరెన్సు ("VC")/ఇతర ఆడియో-విజువల్ మాధ్యమం (OAVM) ద్వారా నిర్వహింపబడును.

కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) తన సాధారణ సర్క్యులర్ నెంబ.14/2020, తేది ఏప్రిల్ 8, 17/2020, తేది ఏప్రిల్ 13, 2020, సాధారణ సర్క్యులర్ నెం.20/2020, తేది మే 5, సర్క్యులర్ నెం.02/2021 తేది 13 జనవరి 2021 మరియు తాజాగా 02/2022, తేది మే 5, 2022 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) తన సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/ CMD2/CIR/P/2022/62, తేది మే 13, 2022 ప్రకారం కంపెనీలు తమ వార్షిక సాధారణ సమావేశము (AGM) వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) లేదా ఇతర దృశ్యశ్రవణ మాధ్యమాల (OAVM) ద్వారా నిర్వహించుటకు అనుమతించినది మరియు తదనుగుణంగా పైన తెలుపబడిన సర్క్యులర్‌లు మరియు సంబంధిత కంపెనీల చట్టం 2013 (సవరింపబడిన విధంగా) ("చట్టం") మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వయిర్‌మెంట్స్) రెగ్యులేషన్లు, 2015 (సవరింపబడిన విధంగా) (ద లిస్టింగ్ రెగ్యులేషన్) నిర్దేశితాల ప్రకారం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క 52వ వార్షిక సాధారణ సమావేశము వీడియో కాన్ఫరెన్సింగ్ ("VC")/ఇతర ఆడియో-విజువల్ మాధ్యమం (OAVM) ద్వారా నిర్వహింపబడుతుంది. ఇందుకు సంబంధించి, సభ్యులకు తదుపరి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా:

ఎ) తమ పేర్లు భౌతిక రూపంలో షేర్లు గల సభ్యులు లేదా ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేయబడని సభ్యులు, తమ ఓట్లను ఇ-ఓటింగ్ పద్ధతి ద్వారా దిగువ పేర్కొన్న పత్రాలను RTAకి rta@alankit.com మరియు / లేదా investors@bdl-india.in వద్ద తమ ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకొనిన మీదట ఇ-ఓటింగ్ పద్ధతి ద్వారా వేయవచ్చును.
1) పేరు, ఫోలియో నెంబరు/DP ఐడి మరియు క్లయింట్ ఐడి మరియు తమ వద్దనున్న షేర్ల సంఖ్య మరియు పూర్తి తపాలా చిరునామా సంతకంతో కూడిన అభ్యర్థనా పత్రపు స్కాన్డ్ కాపీ.
2) స్వయంగా ధృవీకరించిన PAN కార్డు స్కాన్డ్ కాపీ మరియు
3) స్వయంగా ధృవీకరించబడిన పత్రాల స్కాన్డ్ కాపీలు (అనగా ఆధార్ కార్డ్/ఇటీవల ఎలక్ట్రిసిటీ బిల్లు/ఇటీవలి టెలిఫోన్ బిల్లు/డ్రైవింగ్ లైసెన్సు/పాస్‌పోర్టు/ఓటర్ ఐడి కార్డు) లను సభ్యులు వారి షేర్ హోల్డింగ్ నమోదితంగా వారి తపాలా చిరునామాకి మద్దతుగా జత చేయవలెను.

బి) షేర్లను కలిగియున్న సభ్యులు డివిడెండ్ మొత్తాన్ని స్వీకరించుటకు వారి మ్యాన్‌డేట్స్ నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేందుకు ఏదేని RBI ఆమోదిత ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా చెల్లింపునకు వీలుగా RTA వారికి లిఖితపూర్వకంగా పంపవచ్చును. rta@alankit.co మరియు/ లేదా investors@bdl-india.in కి దిగువ పత్రాలను జత చేస్తూ అభ్యర్థించవలెను.
1) ఫోలియో నెం. మరియు స్వయంగా సంతకం చేసిన PAN కార్డు
2) డివిడెండ్ స్వీకరించాల్సిన బ్యాంకు మరియు బ్రాంచి పేరు మరియు ఖాతా తరహా.
3) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ అమలు తర్వాత బ్యాంకు ద్వారా కేటాయించబడిన బ్యాంకు ఖాతా నెం. మరియు 11 అంకెలతో కూడిన IFSC కోడ్, మరియు
4) సభ్యుడు లేదా మొదటి హోల్డర్ పేరిట గల స్వయంగా సంతకం చేయబడిన బ్యాంకు పాస్‌బుక్ స్కాన్డ్ కాపీ మరియు సభ్యుడు పేరు గల క్యాన్సిల్ చేయబడిన చెక్కు ఏదిఏమైనా, ఒకవేళ కంపెనీ డివిడెండ్ ఎన్‌టైటిల్‌మెంట్లను RBI ఆమోదిత ఎలక్ట్రానిక్ మాధ్యమం(ల) ద్వారా నేరుగా బదిలీ చేయలేని పక్షంలో, తపాలా సేవలు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత కంపెనీ డివిడెండ్ వారంటు/బ్యాంకరు చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా, మెంబర్లకు పంపగలదు.

సి) డిమ్యాట్ మాధ్యమం రూపంలో షేర్లను కలిగియున్న సభ్యులు తమ ఇ-మెయిల్ చిరునామాలు మరియు బ్యాంకు వివరాలను తమ డిపాజిటరీ పార్టిసిపెంట్లకు నేరుగా అప్‌డేట్ చేయవలెను.

డి) ఏప్రిల్ 1, 2020 నుండి అమలులో గల ఆదాయపు పన్ను చట్టం, 1961 ("ద" IT యాక్ట్) యందలి ఫైనాన్స్ చట్టం, 2020లో ప్రవేశపెట్టబడిన మార్పుల దృష్ట్యా ఒక కంపెనీ ద్వారా చెల్లింపు లేదా పంపిణీ చేయబడిన డివిడెండ్ పై షేర్ హోల్డర్లకు పన్ను విధించబడుతుంది. తదనుగుణంగా, తెలుపబడిన నిర్దేశితాల ప్రకారం, కంపెనీ డివిడెండ్ పై అవసరమైన పన్నును తీసివేసిన మీదట చెల్లించవలెను (TDS). కంపెనీ ద్వారా ఉంచుకొనబడిన పన్ను రేట్లు ప్రతి షేర్ హోల్డర్ యొక్క నివాస పరిస్థితి మరియు వారి ద్వారా సమర్పించబడిన పత్రాలు మరియు కంపెనీ అంగీకరించిన మేరకు తేడా ఉంటుంది. ఈ విషయంలో సభ్యులు ఆదాయపు పన్ను చట్టం మరియు ప్రకటనను చూడవలసిందిగా కోరబడుచున్నారు. సాధారణంగా TDS అవసరాల సమ్మతికి వీలుగా, సభ్యులు ఐటీ చట్టం ప్రకారం తమ డిపాజిటరీ పార్టిసిపెంట్లు లేదా భౌతిక రూపంలో షేర్లను కంపెనీ/RTA తో కలిగి ఉన్నట్లయితే నివాస స్థితి, PAN మరియు కేటగిరీలను అప్‌డేట్ చేయవలసిందిగా కోరబడుచున్నారు.

ఇ) మార్చి 31, 2022తో ముగిసే ఆర్థిక సంవత్సరం కొరకు ఇట్టి ప్రకటన మరియు వార్షిక నివేదిక కంపెనీ జాబితాలో ఉన్న అనగా వెబ్‌సైటు www.nseindia.com మరియు www.bseindia.com స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైటు https://bdl-india.in లభ్యంగా గలదు.

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ తరఫున
సం/-
ఎస్. నాగరాజ
కంపెనీ సెక్రటరీ

ప్రదేశము: హైదరాబాద్
తేది: 30.08.2022


# సైబర్ నేరాల్లో రాష్ట్రం మొదటి స్థానం

### మనుషుల అక్రమ రవాణా, భూకబ్జా కేసులూ అధికమే

### ఎన్‌సిఆర్‌బి నివేదికలో తెలంగాణకు షాక్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) 2022కు సంబంధించిన వార్షిక నివేదికలో తెలంగాణ రాష్ట్రానికి పలు అంశాలలో షాక్ తగిలే విషయాలు వెలుగు చూశాయి. సైబర్ నేరాలు, ఆహార కల్తీ, మనుషుల అక్రమ రవాణా, భూముల కబ్జాలకు సంబంధించిన కేసుల్లో రాష్ట్రం దేశంలోనే మొ దటి స్థానంలో వుందని ఎన్‌సిఆర్‌బి తన నివేదికలో పేర్కొంది. సైబర్ నేరాలు రాష్ట్రంలో రెండేళ్లలో నాలుగు రెట్లు పెరిగాయని ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం 2019లో సైబర్ నేరాల సంఖ్య 2691గా వుండగా 2021లో ఇది 10,303కి పెరిగింది. దేశంలో నమోదవుతున్న సైబర్ నేరాల్లో ఐదో వంతు కేసు లు తెలంగాణలోనే నమోదవుతున్నాయని ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. దీంతో పాటు ఎటిఎం, ఓటిపి మోసాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫ్రాడ్, నకిలీ ప్రొఫైళ్ల వంటి నేరాలు సైతం రాష్ట్రంలో ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆహార కల్తీ, భూకబ్జా కేసులు కూడా రాష్ట్రంలోనే ఎక్కువగా వున్నట్లు ఆ నివేదిక తెలిపింది. ఆహార కల్తీ కేసులు దేశం మొత్తం మీద 8320గా వుం డగా రాష్ట్రంలో వీటి సంఖ్య 1326గానూ ఎపిలో 6575గాను వుంది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసుల్లో తెలంగాణ దేశంలో రె ండవ స్థానంలో వుంది. 2021లో రాష్ట్రంలో ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులు 20,579గా వుండగా రాజస్తాన్‌లో ఈ కేసులో 23,757గా వుండి మొదటి స్థాన ంలో నిలిచింది. చీటింగ్ కేసుల్లోనూ రాజస్తాన్ మొదటి స్థానంలో వుండగా తెలంగాణ రెండవ స్థానంలో నిలిచింది. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు కూడా పెరిగి పో తుండడం ఆందోళన కలిగించే అంశంగా ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. 2020తో పోలిస్తే 2021లో 10.08 శాతం కేసులు పెరిగాయని ఆ నివేదిక తెలిపింది. వృద్ధులపై దాడుల్లో తెలంగాణ మూడవ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో మహారాష్ట్ర మొదటి స్థానంలోనూ, మధ్యప్రదేశ్ రెండవ స్థానంలోనూ వుంది. ఇక దీంతో పాటు మతం , జాతి, ప్రాంతీయతకు సంబంధించి దేశం మొత్తం మీద నమోదైన కేసులు హైదరాబాద్‌లోనే ఎక్కువగా వున్నాయని ఎన్‌సిఆర్‌బి పేర్కొంది. వరుసగా మూడవ ఏడాది ఇలాంటి కేసులు హైదరాబాద్‌లో నమోదవ డం గమనార్హం. దేశ వ్యాప్తంగా 19 నగరాలలో హైదరాబాద్ ఈ విషయంలో మొదటి స్థానంలో వుంది. ఐపిసి 153ఎ కిం ద నమోదవుతున్న కేసులు సైతం ఇక్కడ ఎక్కువగానే వున్నాయి. ఇక తెలంగాణకు ఊరట కలిగించే అంశం కూడా ఎన్‌సిఆర్‌బి వెల్లడించడం గమనార్హం. ఇతర నగరాల తో పోలిస్తే అల్లర్ల కేసులు హై దరాబాద్‌లో తక్కువగా వున్నట్లు ఎన్‌సిఆర్‌బి తన నివేదికలో వెల్లడించింది. 2021లో తెలంగాణ వ్యాప్తంగా 562 అల్లర్ల కేసులు నమో దవగా ఇందులో భూ వివాదాలు, రాజకీయ అంశాలు, ఆర్థిక వివాదాల వల్ల చెలరేగిన గొడవలే ఎక్కువగా వున్నాయి.

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

- 594 కిలోలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎఎస్పీ రోహిత్‌రాజ్



పట్టుబడిన గంజాయితోపాటు నిందితుడిని మీడియాకు చూపిస్తున్న ఎఎస్పీ రోహిత్‌రాజ్, పోలీసులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణదారులపై ఉక్కుపాదం మోపుతామని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. సోమవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రోహిత్‌రాజ్ మాట్లాడుతూ .. నిరంతరం నిఘా గస్తీ చేపట్టడం వలన గంజాయి అక్రమ రవాణాను అరికడతామని అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని చెక్‌పోస్టు వద్ద పోలీసులు భద్రాచలంటౌన్ పోలీసు స్టేషన్ ఎస్సై మధుప్రసాద్ తన సిబ్బంది కానిస్టేబుల్ రామారావు, లక్ష్మణ్‌లతో కలిసి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా భద్రాచలం వైపు నుండి సారపాక వైపుకు వెళ్తున్న టయోటా ఇన్నోవా ఏపీ 39సీఏ0149, మారుతీ సుజుకీ స్విఫ్ట్ ఏపీ35ఎఫ్ 0378 గల రెండు కార్లను ఆపి తనిఖీ చేసే నేపథ్యంలో షిఫ్ట్ కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారు దిగి పారిపోయారు. ఇన్నోవా కారులో ఉన్న వ్యక్తి అదుపులోకి తీసుకున్నారు. ఇట్టి వ్యక్తి సమక్షంలో రెండు కారులను తనిఖీ చేయగా రెండు కార్లలో రూ.1,18,80,000ల విలువ గల ప్రభుత్వ నిషేధిత గంజాయి 297 ప్యాకెట్లలో ఒక్కొక్క ప్యాకెట్‌లో 2 కేజీల చొప్పున 594 కేజీల గంజాయి లభించగా కారులో ఉన్న వ్యక్తిని విచారించగా బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మురుకు చెందిన ములగాడ అన్వేష్ అని వయస్సు 30 సంవత్సరాలుగా తేలిందని పేర్కొన్నారు. అదేవిధంగా పారిపోయిన వ్యక్తులు గడిగట్ల కుమార్, పల్లింటి ప్రవీణ్‌గా తేలిందని తెలియజేశారు. వీరు ముగ్గురు కలిసి మోతుగూడెం దగ్గరలోని సుకుమామిడి వద్ద రాము, మహేందర్ అనే వారి నుండి గంజాయిని తీసుకుని చెన్నైకి చెందిన జయకుమార్‌కు అప్పగించేందుకు తీసుకెళ్తున్నట్టుగా నేరమంగీకరించగా పంచనామా ద్వారా గంజాయిని రెండు కారులను స్వాధీన పరుచుకుని ములగడ అనేష్‌ని అదుపులోకి తీసుకోగా ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎఎస్పీ పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్‌రావుకు ఉస్మానియా వర్సిటీ డాక్టరేట్



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సీనియర్ జర్నలిస్టు వై.నాగేశ్వర్ రావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. తెలుగు శాఖ నుంచి 'ఆధునిక తెలుగు సాహిత్యం- లౌకిక వాదం'పై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించింది. ఆచార్య డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి వై.నాగేశ్వర్ రావు సమర్పించారు. తన సిద్ధాంత గ్రంథంలో పొందుపరిచిన సాహిత్య విశ్లేషణ ద్వారా ఆధునిక తెలుగు సాహిత్యం ప్రజలను చైతన్యం చేసిందని, కుల, మత బేధాలు లేకుండా కలిసికట్టుగా ఉండే సమాజాన్ని కోరుకుందని పేర్కొన్నారు. వై.నాగేశ్వర్‌రావు రంగారెడ్డి జిల్లా కొహెడ గ్రామ వాస్తవ్యులు, అండాలు, నర్సింహ దంపతులకు 1964లో జన్మించారు. 33 ఏళ్లుగా పాత్రికేయవృత్తిలో ఉన్న ఆయన తెలంగాణ ఉద్యమానికి ప్రత్యక్ష, పరోక్ష మద్దతిస్తూ.. ఎన్నో విలువైన కథనాలను అందించారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఆయనను అభినందిస్తూ.. 2018లో రాష్ట్రస్థాయి విశిష్ట పురస్కారాన్ని అందజేసి లక్షా116 నగదును ప్రకటించి సన్మానించింది. ఆయన 1989 నుంచి జర్నలిజంలో ఉంటూ.. ఉదయం దినపత్రికలోను పనిచేశారు. వార్త దినపత్రిక ప్రారంభం నుంచి కొనసాగుతూ ప్రస్తుతం స్టేట్‌బ్యూరో చీఫ్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల విజన్ అధ్య యనం నిమిత్తం చైనా, మలేసియా వంటి దేశాల్లో ఉమ్మడి ఎపి ప్రభుత్వ హయాంలో మంత్రుల బృందంతో కలిసి పర్యటించారు. అలాగే రాష్ట్ర విభజన తర్వాత కూడా ఎపి నూతన రాజధాని నిర్మాణం అధ్యయం గురించి తెలంగాణ నుంచి ఏకైక జర్నలిస్టుగా వైఎస్ఆర్‌కు సింగపూర్‌లో మళ్లీ పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ సి.కాశీం, డాక్టర్ సూర్యధనుంజయ్, డాక్టర్ వి.నిత్యానందరావు, డాక్టర్ కమలాకర్‌శర్మ తదితరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## నేడు సెకండియర్ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 1 నుంచి ప్రారంభమై 10 వరకు జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(మంగళవారం) విడుదల చేయనున్నారు. అయితే ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో మంగళవారం కేవలం సెకండియర్ విద్యార్థుల ఫలితాలను మాత్రమే విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఎంసెట్-2022 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభ మైన నేపథ్యంలో సెకండియర్ ముగిసిన విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండటం కోసం ముందుగా సెకండియర్ ఫలితాలను విడుదల చేయనున్నారు. సెకండియర్ ఫలితా లను ఉదయం 9.30 గంటలకు ఇంటర్ బోర్డు కార్యాలయంలో విడుదల చేయనున్నట్టు కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం రాష్ట్రంలోని 15 కేంద్రాల్లో జరిగింది.

## సోలార్ విద్యుత్‌లో తెలంగాణది 4వ స్థానం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ 4వ స్థానంలో ఉంది. రెడ్కో ద్వారా 4511 మెగావాట్ల సోలార్, 128 మెగావాట్ల విండ్ విద్యుత్‌ను ఉత్పత్తి జరుగుతోంది. వీటి వివరాలను తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రం



ఏర్పడిన తర్వాత సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పట్ల ప్రత్యేక దృష్టి సారించింది. సోలార్, విండ్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచడంతోపాటు, విద్యుత్ ఆదా చేసే పరికరాలు, ఎల్ఇడి బల్బులను స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు రెడ్కో సంస్థ ప్రోత్సహిస్తోంది. పునరుత్పాదక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 4511.77 మెగావాట్ల సౌరశక్తిని సాధించింది. ఎలక్ట్రిక్ వెహికల్, ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్ పాలసీతో పాటు, అన్ని పునరుత్పాదక శక్తి ఇంధన సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తోంది. ఇందువల్ల 1005 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా అయింది. దీని విలువ 3.30 లక్షల టన్నుల చమురు శక్తికి సమానం. పంచాయితీల్లో వీధిలైట్ల స్థానంలో ఎల్ఈడీ లైట్లను అమర్చే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అలాగే నూతన పాలసీ కింద తొలి దశలో రెండు లక్షల విద్యుత్ ద్విచక్ర వాహనాలు, మొదటి 5 వేల యూని యట్ల నాలుగు చక్రాల వాహనాలకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ నుండి పూర్తి మినహాయింపు ఇస్తోంది. అలాగే దివిటిపల్లిలో ప్రత్యేకమైన ఎనర్జీ పార్క్ ఏర్పాటు, రావిర్యాల, మహేశ్వరంలో ఇప్పటికే ఉన్న ఎలక్ట్రికల్ మోటార్ కంపెనీల ద్వారా 30 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో దాదాపు 1.2 లక్షల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఎకో ఫ్రెండ్లీ ఎనర్జీ పాలసీ ద్వారా కార్బన్ ఉద్గారాల తగ్గింపు 661 కోట్ల కిలోల వరకూ ఉంటుందని అంచనా. ప్రస్తుతం రాష్ట్రంలో 32 వేల ఎలక్ట్రికల్ వాహనాలు ఉండగా, 156 ఇవి చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. మరో 100 చార్జింగ్ స్టేషన్ల పనులు పురగతిలో ఉన్నాయి. రెడ్కో ద్వారా రాష్ట్రంలో 1,000 చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపింది.


తెలంగాణ ప్రభుత్వం
నాగారం మునిసిపాలిటీ కార్యాలయము, మేడ్చల్-మల్కాజ్‌గిరి
ఇ-ప్రొక్యూర్‌మెంటు ప్రకటన
1. నిట్ నం. E1/ /2022-23, తేదీ:30.08.2022. (2) పనుల సంఖ్య: 05 నెం.లు. (సివిల్ పనులు). (3) అంచనా విలువ: రూ.17.50 లక్షలు. (4) బిడ్ దాఖలుకు ప్రారంభ తేదీ: 30.08.2022న ఉ.11.00గం.లు. (5) బిడ్‌ల దాఖలుకు చివరి తేదీ: 01.09.2022న ఉ.11.00గం.లు. (6) బిడ్‌లు తెరచుట: 01.09.2022న ఉ.11.30గం.లు. (7) మరిన్ని వివరములకు 6302503323, 9701358580లను సంప్రదించగలరు మరియు http://tender.eprocurement.gov.in ను చూడగలరు.
సం/-.కమిషనరు, నాగారం మునిసిపాలిటీ.
DIPR.No.6190-PP/CL/Advt/1/2022-23 తేదీ:29.08.2022

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
7వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ప్రకటన
(ప్రభుత్వ మెమో నెం. 8805/Plg.I(1)/2022 తేది: 02.07.2022)
HMDA చట్టం 2008 (చట్టం నెం.8 ఆఫ్ 2008) విభాగము 15 ఉప విభాగము (1) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించేందుకుగాను, G.O.Ms.No.287, MA & UD తేది: 03.04.2008 ప్రకారముగా జారీ చేయబడిన HADA మాస్టర్ ప్లాన్ యందు ఊహింపబడిన భూములకు దిగువ డ్రాఫ్ట్ వేరియేషన్ ప్రకటన జారీ చేయబడుచున్నది. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ గ్రామంలోని సర్వే నెం. 471/1 యందు గల ఎ.09-21.6 గుం.ల విస్తీర్ణం గల G.O.Ms.No.287, MA & UD తేది: 03.04.2008 ప్రకారం HADA మాస్టర్ ప్లాన్ యందు సాధారణ అభివృద్ధి ప్రమోషన్ జోన్‌గా ప్రకటించబడిన భూములు ఇక మీదట మల్టీపుల్ యూజ్ జోన్‌గా ప్రతిపాదించుటకు నిర్ణయించబడినవి. పై భూముల వివరములు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో లభించును. తెలుపబడిన ప్రతిపాదనలపై ఏదేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/సలహాలు పరిశీలింపబడతాయి. వారు తమ అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా వారికి M.C. HMDA లేదా ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, MA & UD శాఖ తెలంగాణ సెక్రెటేరియట్, DTCP భవనం, తెలంగాణ, హైదరాబాద్ వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పదిహేను (15) రోజులలోపుగా తెలుపుకోనవలెను.
DIPR No.6195-PP/CL/Advt/1/2021-22 తేది: 29.08.2022 సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరఫున, HMDA.

తెలంగాణ ప్రభుత్వం
కొంపల్లి మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ప్రకటన.
Lr.No.89/E1/KMC/2022 ఆసక్తి వ్యక్తీకరణ (EOI) తేదీ:29.08.2022
కొంపల్లి పురపాలక సంఘం-ఇంజనీరింగ్ విభాగం-కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్య పనుల నిమిత్తము ట్రాక్టర్, ట్రాలీ మరియు వాటర్ ట్యాంకర్. పట్టణ ప్రగతి మరియు 14th ఫైనాన్స్ నిధుల నుండి కొనుగోలు చేయుటకు ఏజెన్సీ నుండి కొటేషన్స్ Expression of Interest (EOI) ద్వారా పిలుచుట గురించి. క్ర.సం., వివరణ: ధర (Rate): 1) ట్రాక్టర్. 2) ట్రాలీ. 3) వాటర్ ట్యాంకర్. ఆసక్తిగల ఏజెన్సీలు తమ దరఖాస్తులను "కమిషనర్ కొంపల్లి మునిసిపాలిటీ" పేరున రూ.1,000/- తీసిన వాపను రాని డిడిని తగు విధంగా జత చేసి వారి దరఖాస్తులను కార్యాలయానికి దాఖలు చేయవలెను. గమనిక: పైన చూపిన వాహనముల కొరకు కొటేషన్స్ తేదీ: 06.09.2022 సా.4.30గం.వరకు కొంపల్లి మునిసిపల్ కార్యాలయం నందు ఇవ్వగలరు. సమాచారం కొరకు 949138849/7997994234ని సంప్రదించగలరు.
సం/-.కమిషనర్, కొంపల్లి మునిసిపాలిటీ.
DIPR.No.6177-PP/CL/Advt/1/2022-23 తేదీ:29.08.2022

The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE
Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description / Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| E0422O0185- Procurement of SOKIA, LEICA and BOSCH make Digital Level Instruments against open enquiry, to use at all areas of SCCL - 09.09.2022- 17:00 Hrs. |
| E0422O0189- Procurement of LEICA or SOKIA make DGPS-1 Base and 3 Rovers against open enquiry, to use at all areas of SCCL – 09.09.2022-17:00 Hrs. |
| E0322O0121- Procurement of 500/600 mA High Frequency X-RAY Machine with Retrofit DR for use at SCCL Hospitals – 12.09.2022-17:00 Hrs. General Manager (Material Procurement) |

| NIT/Enquiry No.- Description / Subject / Estimated Contract Value - Last date and time for Submission of bid(s) |
|---|
| CRP/CVL/RG-I/TN-35/2022-23, Dt.24.08.2022– Construction of site office for GDK coal mine (No. 2, 2A & 5) at RG-I Area, Godavarikhani Peddapalli Dist., Telangana State - Rs.1,25,25,653/- 09.09.2022- 4:30 P.M. |
| CRP/CVL/RG-II/TN-36/2022-23, Dt.24.08.2022– Construction of retaining wall (1 No), sub-station (1 No) and providing foundation beds for erection of feeder breakers (2 nos) including connecting gantries near RG OCP-III CHP RG-II Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State - Rs.2,93,23,694/- 09.09.2022- 4:30 P.M. |
| CW/KGM/e-24/2022-23, Dt.23.08.2022– M & R works for section No.7K i.e., all residential quarters including MC type quarters at Burma Camp area, Kothagudem Corpoarte for the year 2022-23, Bhadradri Kothagudem Distric., Telangana State- Rs.45,19,765/- 08.09.2022- 4:00 P.M |
| CW/KGM/e-25/2022-23, Dt.23.08.2022– Replacement of damaged 50mm and lower dia., G.I water supply pipe lines with 63mm etc., and lower dia., PPR pipes at Ganeshpuram area (Phase-I), Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State- Rs.49,42,650/- 08.09.2022- 4:00 P.M |
| CW/KGM/e-26/2022-23, Dt.26.08.2022– M & R works for section No.5K at Babu Camp area, Kothagudem Corporate for the year 2022-23, Bhadradri Kothagudem District., Telangana State- Rs.39,13,690/- 12.09.2022- 4:00 P.M General Manager (Civil) |
| CWI/RD/e-24/2022-23, Dt.27.08.2022 – Dismantling of damaged roof slabs and relaying of pre-painted sheets, arresting roof leakages, plastering, flooring and miscellaneous works etc to houses of S.C Colony (Phase-I) near Kistaram OC Sathupalli Kothagudem **(Under CSR)**-Rs.30,01,692/- 02.09.2022- 4:30 P.M |
| CWI/RD/e-25/2022-23, Dt.27.08.2022 – Dismantling of damaged roof slabs and relaying of pre-painted sheets, arresting roof leakages, plastering, flooring and miscellaneous works etc to houses of Vengalrao nagar (Phase-I) near JVR OC-II, Sathupalli, Kothagudem Area**(Under CSR)**-Rs.30,04,024/- 02.09.2022- 4:30 P.M |
| CWI/RD/e-26/2022-23, Dt.27.08.2022 – Dismantling of damaged roof slabs and relaying of pre-painted sheets, arresting roof leakages, plastering, flooring and miscellaneous works etc to houses of NTR nagar (Phase-I) near JVR OC-II, Sathupalli Kothagudem Area **(Under CSR)** ("Invited under earmarked work-SC Community are eligible to participate")-Rs.30,07,508/- 02.09.2022- 4:30 P.M |
| CWI/RD/e-27/2022-23, Dt.27.08.2022 – Dismantling of damaged roof slabs and relaying of pre-painted sheets, arresting roof leakages, plastering, flooring and miscellaneous works etc to houses of B.C Colony (Phase-I) near Kistaram OC, Sathupalli, Kothagudem **(Under CSR)**-Rs.30,13,113/- 02.09.2022- 4:30 P.M A.G.M (Civil) KGM Area |

PR/2022-23/MP/CVL/37
Sd/- Chief Liaison Officer & P.R.O.The Singareni Collieries Co.Ltd.
Singareni Bhavan, Red Hills, Hyderabad-500 004, T.S., India.
DIPR.No. 6182-PP/CL/Advt/1/2022-23. Dt: 29.08.2022


# వినాయకచవితికి రైళ్లలో రద్దీ!

- వారం రోజులుగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్న దమ రైల్వే
- ప్రయాణికుల డిమాండ్‌తో ఏసి కోచ్‌ల సంఖ్య పెంపుదల

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త :** సాధారణంగా సంక్రాంతి పండుగకో, వేసవి సేలవులకో అయితే రైళ్ల రద్దీ కనిపించడం సర్వసాధారణమే. కానీ వినాయక చవితి లాంటి పండుగలకూ రైళ్లు రద్దీగా ఉంటున్నాయి. రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్యరైల్వే పలు ప్రత్యేక ట్రైన్లను వివిధ రూట్లలో నడిపిస్తోంది. ఈ వారంలోనే పలు రైళ్లకు ఏసీ బోగీలను కూడా పెంచేసింది. సాధారణంగా ఒక్కో రైలులో రెండు లేదా మూడేసి టూ టైర్, త్రి టైర్ ఎసి బోగీలు ఉంటాయి. ఇవి క్షణాల్లోనే బుక్ అవుతుండడంతో పాటు ప్రయాణికుల డిమాండ్ మేరకు ఏసీ బోగీల సంఖ్యను దమ రైల్వే శాఖ పెంచేసింది. ప్రత్యేక రైళ్ల వివరాలను ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలిసేలా రైల్వే నెట్‌లో అప్‌లోడ్ చేసేస్తోంది. ప్రత్యేక రైళ్లలోనూ బోగీల సంఖ్యను కూడా పెంచబోతోంది. పెరుగుతున్న రైలు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగానే తక్కువ ఛార్జీలతో ఏసి బోగీలను కూడా జోడిస్తోంది. కాగా ఐదారు నెలల్లోనే 'పేదల రథం' పేరుతో ఆధునిక రైళ్లు మరి కొన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు దక్షిణ మధ్య రైల్వే చర్యలు తీసుకుంటోంది. ఆదివారాలు, వినాయక చవితి తదితర పండుగల నేపథ్యంలో వారం రోజులుగా రైళ్లు రద్దీగా కనిపిస్తున్నాయి. ఊళ్లకు వెళ్లేందుకూ ఆర్‌టిసి బస్సులతో పోల్చి చూస్తే రైలు ఛార్జీలు స్వల్పం కావడమే కాదు సౌకర్యాలు కూడా అధికం కావడం వల్ల ప్రయాణికులు ఈ ప్రత్యేక రైలు ప్రయాణాలకే ఎక్కువగా మొగ్గు చూపిస్తున్నారు. ఈ కారణంగానే రిజర్వేషన్లు చేసుకునే వారి సంఖ్య గత కొన్ని వారాలుగా గణనీయంగా పెరుగుతోంది. కొన్ని సందర్భాల్లో రైలు టిక్కెట్లు దొరకక జనం ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉంటున్నాయి.

ఈ క్రమంలోనే కొత్త ట్రైన్‌లు, ఆధునిక బోగీలను దమ రైల్వే సమకూరుస్తోంది. ఆదునిక వసతులతో తయారవుతున్న ఒక్కో బోగిలో కనీసం 80 మంది వరకు ప్రయాణించేలా బోగీలలో ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ఈ బోగీలు పడుకుని కూడా రైలు ప్రయాణాలు చేసేలా చాలా కంఫర్ట్‌గానూ ఉండనున్నాయి. కాగా దొంగతనాలు జరగకుండా సిసి టివి కెమెరాలను కూడా పలు బోగీలలో అమర్చనున్నారు. ఈ రైళ్లు గంటకు 110 నుండి 130 కిలో మీటర్లవేగంతో పరుగులు పెడతాయని దక్షిణ మధ్య రైల్వే వర్గాలు చెబుతున్నాయి.



**వినాయకచవితికి ప్రత్యేక రైళ్లు**

కాగా దక్షిణ మధ్యరైల్వే పలు ప్రాంతాలకు స్పెషల్ ట్రైన్లను ప్రకటించింది. నాందేడ్ - యశ్వంతపూర్‌కూ స్పెషల్ ట్రైన్ ( ట్రైన్‌నెంబర్ 07093)ను ఈ నెల 30న వెళ్లనుంది. ఈ ట్రైన్ మధ్యాహ్నం 13.35కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.30 గంటలకు గమ్యస్థానాలకు చేరుకోనుంది. తిరుగు ప్రయాణానికి గాను ఈ నెల 31న యశ్వంత్‌పూర్ - నాందేడ్ ( ట్రైన్ నెం 07094 ) స్పెషల్ ట్రైన్ 17.20 గంటలకు బయలుదేరి మరుసటి రోజు 15.30 గంటలకు గమ్యానికి చేరుకోనుంది. గత వారం రోజుల నుండి పలు ప్రత్యేక రైళ్లను దమ రైల్వే నడిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 29న నాగర్సోల్ - కాచీగూడ మధ్యన నడిచిన ప్రత్యేక రైలుకు ప్రయాణికుల నుండి భారీ స్పందన లభించింది. ఈ రైలు రాత్రి 22 గంటలకు బయలుదేరి మరునాటి ఉదయం 9.45 గంటలకు చేరుకునేలా సమయవేళల్లో మార్పు చేయడం బాగుందంటున్నారు. తిరుపతికి వెళ్లే ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే తిరుపతికి ఓ రైలు నంబర్ 07796ను కాచిగూడ - తిరుపతి మధ్య ప్రకటించింది. ఈ స్పెషల్ ట్రైన్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, కడప, రాజంపేటల మీదుగా రేణిగుంట స్టేషన్‌కు చేరుకుంటోంది.

వార్త

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు, అతని స్వభావంలో ఉంటుంది.

-మహాత్మాగాంధీ

# అక్రమార్కులకు గుణపాఠం!


పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్య రహిత దేశంగా తీర్చిదిద్దాలని ఒకపక్క పాలకులు స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపడుతూ శక్తివంచన లేకుండా కృషి చేస్తుంటే మరొకపక్క కొందరు అధికారులు, దళారుల అవినీతి, ఆశ్రితపక్షపాతంతో దేశ ప్రతిష్ఠకే మచ్చతెస్తున్నారేమోనని పిస్తున్నది. దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో నోయిడాలో అక్రమంగా నిర్మించిన అత్యంత ఎత్తైన జంటభవనాలను ఆదివారం మధ్యాహ్నం విజయవంతంగా కూల్చివేశారు. ఈ భవనాల కూల్చివేత దేశమంతా ఆసక్తిని పెంచింది. కేవలం పన్నెండు సెకండ్ల వ్యవధిలో అత్యంత భారీ భవనాలు రెండూ ధూళివ్యర్థాలుగా మారిపోయాయి. 'వాటర్‌ఫాల్ ఇంప్రోజన్' అనే ప్రత్యేక విధానంలో ప్రతిష్టమైన భద్రత మధ్య ఈ భవనాలను ప్రపంచవ్యాప్తంగా ప్రసారమాధ్యమాల్లో కోట్లాది మంది వీక్షిస్తుండగా నేలమట్టం చేశారు. భారతదేశానికి సంబంధించినంతవరకు అతిపెద్ద కూల్చివేతగా పేర్కొనవచ్చు. ఢిల్లీ శివారులోనే నోయిడాసెక్టార్ 93ఎలో నోయిడా అథారిటీ సూపర్‌టెక్ అనే రియాల్టీ సంస్థకు 2004లో 48వేల260 చదరపు మీటర్ల స్థలాన్ని కేటాయించింది. అందులో ఎంరాల్డ్‌కోర్ట్ అనే హౌసింగ్ సొసైటీ నిర్మాణానికి సూపర్‌టెక్ సంస్థ సమర్పించిన భవన నిర్మాణ ప్రణాళికకు 2005లో అనుమతి లభించింది. ఆ అనుమతి ప్రకారం అక్కడ జిపిఎస్9 పద్ధతిలో పద్నాలుగు టవర్లు నిర్మించాల్సి ఉంది. కానీ ఆ తర్వాత కేటాయించిన భూమి విస్తీర్ణాన్ని పెంచడం, అదనంగా టవర్లకు అనుమతి ఇవ్వడం చకచక జరిగిపోయింది. ఈ క్రమంలో నోయిడా ట్విన్‌టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండింటిని ముందుగా ఒకటో టవర్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో నిర్మించేందుకు సంస్థ సిద్ధమైంది. అయితే అంతకుముందే ఆ ఖాళీ ప్రదేశంలో తోటలు పెంచు తామని గ్రీన్ ఏరియాగా ఉంచుతామని ప్రకటించి అనుమతులు పొందడంతో సొసైటీవాసులు ట్విన్‌టవర్ల నిర్మాణానికి అభ్యంతరం చెప్పడంతో వివాదం మొద లైంది. అన్ని స్థాయిల్లోనూ అధికారులకు ఫిర్యాదు చేసి ఫలితం లేకపోవడంతో ఈ ఉల్లంఘనపై 2012 అలహాబాద్ కోర్టును సొసైటీ వాసులు ఆశ్రయించారు. రికార్డు పరిశీలించిన అలహాబాద్ కోర్టు 2014లో కూల్చి వేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టుకు వెళ్లినా అలహాబాద్ కోర్టు తీర్పునే సమర్థించి మూడు నెలల్లోగా కూల్చి వేయాలని సుప్రీంకోర్టు 2021 ఆగస్టు 31న తీర్పు చెప్పింది. మొత్తానికి కోర్టు వివాదాలన్నీ దాటుకొని మొన్న ఆదివారం కూల్చివేత ప్రక్రియ నిర్విఘ్నంగా ముగిసింది. ఈ న్యాయపోరాటం వెనుక సొసైటీవాసులు అందరి సహాయసహకారాలున్నా నలుగురు వృద్ధులు ముందుండి నడిచారు. వ్యవస్థ ఎంత లోపభూయిష్టంగా ఉందో ఈ భవనాల నిర్మాణం చెప్పకనే చెబుతున్నది. ఆ భవన నిర్మాణం ఒక్క రోజులో, ఎవరికి తెలియకుండా రహస్యంగా జరగలేదు. అంతపెద్ద నిర్మాణాలు దేశరాజధాని సమీపంలో జరుగుతుంటే అటు పాలకపెద్దలు, ఇటు వేలాది రూపాయలు జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్న ఉదయించకతప్పదు. నలుగురు పౌరులు న్యాయస్థానానికి వెళ్తేతప్ప సమస్యకు పరిష్కారం లభించలేదంటే మన ప్రజాస్వా మ్యం ఎలా వర్ధిల్లుతున్నదో చెప్పకనే చెబుతున్నది. అక్కడే కాదు నగరాల్లో పరిస్థితి రానురాను దారుణంగా తయారవుతున్నది. భారతదేశంలో పట్టణీకరణ ఊహించని విధంగా పెరిగిపోతున్నది. నగరాలు పట్టపగ్గాలు లేకుండా విస్తరిస్తున్నాయి. 2001లో పట్టణ ప్రాంతంలో జనాభా28కోట్ల అరవైలక్షలకుపైగా ఉంటే ఇప్పుడది నలభైఐదు కోట్లకు పైగా విస్తరించింది. పల్లెల నుంచి పెద్దస్థాయిలో వలస వస్తూ పట్టణాలు, నగర ప్రాంతాలపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఫలితంగా గృహనిర్మాణం, పారిశ్రామికీకరణ, భవనాల నిర్మాణం విషయంలో ఒక పద్ధతి, ప్రణాళిక లేకుండాపోతున్నది. వాతావరణం విషకలుషితమైపోతున్నది. అక్రమ నిర్మాణాలకు దేశవ్యాప్తంగా ఉన్న నగరాలను పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వర్షాకాలంలో ఈ నగరం, ఆ నగరం అనికాదు. దాదాపు అన్ని నగరాల్లోనూ నీరువెళ్లే దారిలేక కాలనీలకుకాలనీలే మునిగిపోతున్నాయి. ప్రధాన రహదారులతోసహా అనేక రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వర్షపునీరు వేలాది ఇళ్లల్లోకి చొచ్చుకువస్తున్నాయి. వరద నీరు రోడ్లపైకి రావడంతో ఎక్కడి వాహనాలు అక్కడ ఆగిపోవడం, గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్నది. స్థానికసంస్థలకు ఆదర్శంగా ఉండాల్సిన ఎన్నోనగరాల పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతున్నది. రోడ్ల వెడల్పు చేయాలనే ప్రతిపాదనలతో ఇళ్లను కూలగొడుతున్నారు. భారీచెట్లను సైతం కూల్చివేస్తున్నారు. మరొకపక్క నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించినా పట్టించుకోవడం లేదు. ఆయా కార్పొరేషన్ల నుండి పొందిన ప్లాన్లకు విరుద్ధంగా మార్పులు, చేర్పులు చేసి నిర్మాణాలు చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇక చెరువులను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి అమ్ముకోవడం ఇక్కడ, అక్కడ కాదు. దేశమంతా అన్ని నగరాల్లోనూ జరుగుతున్నది. చివరకు కాల్వలను కూడా వదిలిపెట్టడం లేదు. డ్రైనేజీ పైపుల సైజు పెంచకుండా ఇష్టానుసారంగా వందల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇవ్వడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతున్నది. ఇప్పుడు న్యాయస్థానం జోక్యంతో నోయిడాలో కూల్చివేసిన సంఘటన అక్రమ నిర్మాణదారులందరికీ ఒక గుణపాఠం కావాలి.

పదుగురు తలవంచే చోట మనమూ తలవంచటం వినయ లక్షణం.



బెర్నార్డ్ షా

తన కోసం శ్రమించువాడు సామాన్యుడు.ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు.



బైరన్

## ప్రజావాక్కు

### ఎక్కడి జెండాలు అక్కడే

డెబ్బైఏడేళ్ల స్వాతంత్య్ర అమృతోత్సవాల్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15వరకు హర్‌ఘర్ తిరంగా పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిఇంటిపై మూడు రోజులపాటు వాడవాడల త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ఉత్సవాలు ముగిసిన తర్వాత జాతీయ పతాకాన్ని సరైన పద్ధతిలో భద్రపరిచే విషయంలో మాత్రం ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జెండా నిబంధనలో సడలింపు ఇవ్వడంతో ఇళ్లు, దుకాణాలు ఇలా ఎక్కడంటే అక్కడ త్రివర్ణ పతాకం ఏర్పాటుచేశారు. కొన్నిచోట్ల ఇప్పుడని ఎండకుఎండుతూ, వానకు తడుస్తూ ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. జాతీయ జెండా ఎగరవేయడంలో ఉదాసీనత పనికిరాదు. పురపాలక, గ్రామపంచాయతీ అధికారులు జెండాలు భద్రపరిచే విధానంపై ప్రచారం కల్పించాలి. బాగున్న జాతీయ జెండాలను తిరిగి సేకరించే ప్రయత్నం చేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి,కలువాయి, నెల్లూరుజిల్లా

### అమ్మఒడిని వదలకూడదు

మాతృభాషలోనే చదివి మేధావులైన అత్యధికులు ఇప్పుడు ఆంగ్లంపై మోజు పెంచుకొని, మాతృభాషలో బోధనే మేలన్న శాస్త్రీయ పరిశోధనల సత్యాన్ని కూడా అంగీకరించకుండా తమ పిల్లలు ఆంగ్ల మాధ్యమంలోనే చదవటం, ఆంగ్లం మాట్లాడడం గొప్పగాభావిస్తూ, కన్నతల్లి లాంటి మాతృభాషకి వారి పిల్లల్ని దూరం చేస్తున్నారు.మాతృభాషలో చదువుతూ, ఆంగ్లం నేర్చుకోవడం కష్టమేమీకాదు. ప్రాపంచిక పరిస్థితుల దృష్ట్యా ఎవరూ ఆంగ్లాన్ని వ్యతిరేకించడం లేదు. దానికోసం అమ్మఒడిని వదిలేయడం భావ్యంకాదు. అమ్మఒడిని అలాగే కొనసాగించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఎల్జీ పాలిమర్స్ సంస్థపై చర్యలేవి?

ముఖ్యమంత్రి 2027 కల్లా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేస్తామని విశాఖలో చెప్పారు. అయితే విశాఖలోని ఎల్జీపాలిమర్స్ సంస్థ గ్యాస్ లీకేజీ కారణంగా 11 మందిప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోమని జాతీయ హరిత ట్రిబ్యునల్ రెండు సంవత్సరాల క్రితం నివేదిక ఇచ్చినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. చట్టవిరుద్ధంగా పరిశ్రమలు ఉత్పత్తి చేస్తుంటే ఎటువంటి చర్యలు తీసుకోకుంటే నిషేధం ఎలా సాధ్యం? విచారణ ఎందుకు, ఆ విచారణ కమిటీల నివేదికలు ఎందుకు? సమయం వృధా, డబ్బు వృధా అవుతాయి తప్ప ఒరిగేదేమీ ఉండదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పట్టిసీమ నీరు విడుదల చేయాలి

కృష్ణాడెల్టాకు ముందుగా సాగునీరు వదిలిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టిసీమ నీటిని విడుదల చేయడంలో మౌనం వహించడంసరికాదు. కృష్ణా డెల్టా ఆయకట్టులో లేని గన్నవరం, మైలవరం, దెందులూరు నియోజకవర్గాల్లోని కొన్ని గ్రామాల భూములకు పట్టిసీమ నీరే దిక్కు. ఇప్పుడు వర్షాలు కూడా ఆశాజనకంగా లేవు. వర్షాలు లేక వరిపొలాలు బెట్టకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా పట్టిసీమ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలి. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు చొరవ చూపి, నీరు విడుదల చేయించి రైతులను ఆదుకోవాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు

సభలు, సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజలదృష్టి తమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. వీరిరువురు కలిసి కె.సి.ఆర్‌పై నిప్పులు చెరుగుతున్నారు. టి.ఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ ఇంకా మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు. కె.సి.ఆర్‌ను గద్దెదించాలనే ఏకైక లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎత్తుగడలు వేస్తున్నారు. కెసిఆర్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పదవులు, అధికారం కోసం దిగజారిపోతున్నారు. రానున్న ఎన్నికలలో ఈ పార్టీల వారికి ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పకమానరు.

-మిథునం, హైదరాబాద్

### పదోన్నతుల కోసం ఆరాటం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా పరిషత్ యాజమాన్యం కింద పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్‌లు పదోన్నతులు లేక బాధపడుతున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఎలాంటి పదోన్నతులు లేకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. చాలా మంది రికార్డు అసిస్టెంట్‌లు అదే పోస్టులో పదవీవిరమణ కూడా పొందుతున్నారు. తమ ఉద్యోగంలో ఎలాంటిఎదుగుదల లేని కారణంగా వారు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. వారి ఉద్యోగ జీవితం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా మారిపోయింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ యాజమాన్యం కింద కొత్త మండలాలతో పాటు నూతనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కూడా ఏర్పడినాయి. వీటికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసి, పదోన్నతి కల్పించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చైనా దురాగతాలు.. భారత్‌కు తలనొప్పులు

**భారత్‌పై నేరుగా చైనా దండయాత్ర చేయకపోయినా ఆర్థిక మూలాలను నాశనం చేసే దిశగా దశాబ్దం పాటు తన నాసిరకం ఉత్పత్తులను భారత్‌లోకి ఇబ్బడిముబ్బడిగా చొప్పించింది. స్నేహధర్మాన్ని పక్కదారి పట్టించింది. కనుక చైనా ఉత్పత్తులను భారత ప్రజలు విడనాడాలని ఆర్థిక నిపుణులసూచన. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలపై కూడా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. దేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, ప్రచారం ప్రజలలో అవగాహన మిశ్రమ ఫలితాలను వెల్లడిస్తున్నప్పటికీ విదేశీ మోజు నుంచి భారత ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారు. పర్యావరణ అవగాహనపై ప్రపంచ సంస్థలు చేస్తున్నకృషి కొంతమెరుగైన విజయాలను నమోదు చేస్తున్నది. చైనా వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా లేవనే సరికొత్త వాస్తవాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈ అంశం ప్రధానంగా మారిందని చెప్పుకోవచ్చు.**

వెంకట ఫణికుమార్

చైనాది రక్తదాహం, అవకాశవాదంతో కోరలు చాచి కాటువేసే నైజం. కుడి ఎడమల దేశాలతో అనునిత్యం కయ్యానికి కాలుదువ్వడం, తన దేశంలో కరవు తాండవిస్తున్నా ఆత్మవంచనతో ఇతర దేశాలకు బెదిరింపులు, దేశ అంతర్ విషయాలలో జోక్యం, కుట్రలు చేయడం, ఉగ్రవాద దేశాలతో చేతులు కలపడం, ఆ దేశాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడం గొప్పగా భావిస్తుంది. ఇతర దేశాల్లోకి తమ సైనికుల చొరబాట్లు దినచర్య. ఉగ్రవాద దేశాలకు నిధులు సరఫరా, ప్రశాంతంగా ఉన్న దేశాలలో కలకలం సృష్టించేందుకు ప్రయత్నం చేయడం ఇది డ్రాగన్ దేశం చైనా నిత్యకృత్యం. అగ్రరాజ్యంగా చెప్పుకునే అమెరికాకూ డ్రాగన్‌తో చిక్కులు తప్పనిస్థితి. అమెరికాను శత్రుదేశంగా భావించే చైనా ప్రతిక్షణం అమెరికాపై సవాల్ విసురుతూ ఉంటుంది. మీకు ధీటుగా సైనిక సంపద, సాంకేతికత మాదే అంటూ జబ్బలు చరుచుకోవడం చైనాకు సరదా. ఇతర దేశాల ఆర్థిక మూలాలను సమూలంగా నాశనం చేయడం చైనాకు పెట్టింది పేరు. తనకు నష్టం వచ్చినా పర్లేదు కానీ ఎదుటి దేశాన్ని దెబ్బతీయాలనే కుటిలబుద్ధి కలిగి ఉంటుంది. సస్యశ్యామలంగా విరాజిల్లే భారత్‌పై కర్రపెత్తనం సాధించాలనే నియంతృత్వ ధోరణితో దుష్టచైనా కుట్ర పన్నుతున్నది. ఇది కేవలం ఆరోపణ మాత్రమే కాదు కఠినసత్యం. అందుకు వందల కొద్దీ సాక్ష్యాలు భారత్ వద్ద ఉన్నాయి. స్నేహానికి ప్రాధాన్యతనిచ్చే భారత్‌లో తన ఉత్పత్తుల ఎగుమతి ఆగిపోయాక కూడాచైనా కళ్లుతెరవలేదు. ఆర్థికంగా పలచబడిపోతున్నా అహంకారం మాత్రం మరింత పెంచుకుంది. ప్రపంచంలో అతిపెద్ద దేశాలలో ఒకటైన భారత్ మినహా మరే దేశం డ్రాగన్‌ను విశ్వసించదు. స్నేహానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చే భారత్‌తో సరిహద్దులలో కవ్వింపులు, యుద్ధ విమానాలతో విన్యాసాలు నిత్యం తన కేలండర్‌లో అజెండాగా మారిపోయాయి. కలహదాహంతో బుసలు కొట్టే డ్రాగన్ కోరలు చాలా వాడిగా ఉంటాయి. భారత భూభాగంలోకి చొరబడి సరిహద్దులలోని భారత్‌లోని గ్రామాలలో తనజెండా పాతేందుకు విఫలయత్నం చేస్తుంది. కోల్‌కతాలో 2013అంచనాల ప్రకారం సుమారు రెండువేల మంది చైనా నుంచి అక్రమంగా వలస వచ్చి స్థిరనివాసం ఏర్పరుచుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అక్రమంగా వలసవచ్చిన చైనీయులు ఎక్కడ నివసిస్తున్నారనే సమాచారం ప్రభుత్వం వద్ద లేదు. వీళ్ల తాత్కాలిక ఆశ్రయం కోసం భారత్‌లోకి ప్రవేశించి ఆపై తిరిగి తమ దేశానికి వెళ్లకుండా మనదేశంలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లు తెలుస్తున్నది. 2015 నాటికి ఈ అక్రమ వలసలు సుమారు ఐదు నుంచి ఏడువేలకు చేరాయి. ఆపై లక్షా89వేలకు చేరినట్లు తెలుస్తున్నది. ఈ అక్రమ చొరబాట్లలో ఎవరెవరు ఉన్నారనే నిఘా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద లేదు. కొందరిని ఇటీవల దేశరాజధాని ఢిల్లీలో నిఘా వర్గాలు అదుపులోకి తీసుకున్నప్పటికీ చైనా మాత్రం స్పందించలేదు. ముఖ్యంగా చైనా నుంచి భారత్‌కు అక్రమంగా ప్రవేశించేవారిలో సాంకేతిక నిపుణులు ఉంటారని ఓ అంచనా. ఈ నిపుణులు భారత్ నిఘా వ్యవస్థ, సాంకేతిక పరికరాలు, రక్షణ వ్యవస్థపై అధ్యయనం చేస్తారని భోగట్టా. దేశంలోని అనేక



ప్రాంతాలలో పర్యటించి భౌగోళిక అంశాలను చిత్రీకరించి తమ దేశానికి అందించడం, ప్రజలలో తమఉత్పత్తులపై మక్కువ పెంచి చైనా దేశానికి ఆర్థికంగా బలంగా తయారు చేయడం తరహా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. చైనా భారతదేశ రక్షణను సవాల్ చేయడమేకాకుండా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. భారతదేశ ఏడాది బడ్జెట్‌కు ఇంచుమించు సరిసమానంగా వాణిజ్య పన్నులు ఎగ్గొట్టిందని ఇటీవల ఈడి గుర్తించింది. వాణిజ్య పన్నుల శాఖ ఇటీవల ఓ చైనావ్యాపార సంస్థకు 10వేలకోట్లమేర జరిమానా విధించింది. వాణిజ్యపన్ను ఎగనామం పెట్టినందుకు అంత డబ్బును జరిమానా విధించిందంటే కనీసం లక్ష కోట్లయినా పన్ను ఎగ్గొట్టినట్లు తేటతెల్లం అవుతోంది. చైనీయులు అనేక దొడ్డి దారి మార్గాలను ఎంచుకుంటున్నారు. చైనా నుంచి నేరుగా నేపాల్ చేరుకుని అక్కడ కొన్నాళ్లు నివాసం ఉండిపోయి, ఆ తర్వాత అక్కడ ఆ దేశపు గుర్తింపు కార్డు సంపాదించి ఆ గుర్తింపు కార్డుఆధారంగా మనదేశంలోకి చొచ్చుకునివస్తున్నారు. చైనా ముఖ్యపట్టణాల నుంచి ఖట్మండుకు నేరుగా విమానసర్వీసులు గతంలో ఉండేవికావు. కానీ నేడు ఖట్మండుకు చైనా నేరుగా చేరుకునేందుకువీలుగా విమానాలను ప్రారంభించింది. నిద్రలోనూ సంగ్రామ స్వప్నాలు ఊహించుకునే డ్రాగన్ భారత్ సరిహద్దుల వెంబడి అఫ్ఘాన్ తరహా బంకర్లను ఏర్పాటు చేసుకున్నట్లు నిఘావర్గాలు పసిగట్టాయి. ప్రపంచంలోనే అత్యంత సురక్షిత బంకర్లు ఏర్పాటుచేసుకున్న దేశం అఫ్ఘానిస్థాన్. అత్యున్నత సాంకేతికత సమకూర్చుకున్న దేశాలు సైతం గుర్తించలేనంత పటిష్టంగా చైనాబంకర్లను ఏర్పాటుచేసింది. ఒకవేళ గుర్తించినా అణుబాంబుల నుంచి కూడా రక్షణకలిగేలా ఈ బంకర్లు ఉపకరిస్తాయి. భారత్ చైనాసరిహద్దులలో డ్రాగన్ అత్యంత శక్తివంతమైన జెఎఫ్ 17విమానాలను మొహరించి ఉంచింది. ఆ విమానాలు గగనతలంలోకి దూసుకువెళ్లేందుకు అవసరమైన రన్‌వేను నిర్మించుకుంది. ఇంధన డిపోలను కూడా ఏర్పాటుచేసుకుంది. భారతదేశాన్ని వెలుపల నుంచి ఉగ్రవాదం సవాళ్లను విసురుతుంటే దానికి అనుగుణంగా చైనా ఆర్థికంగా దెబ్బకొట్టేందుకు సైబర్‌నేరాలకు పురుడు పోస్తున్నది. విద్యుత్ కేంద్రాలు, బ్యాంకులు,అత్యవసర పరిస్థితిలో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రకృతి వైపరీత్యాల పరిష్కారా సంస్థపై కూడా చైనా తన సైబర్ పంజాను విసిరింది. డేటాను దొంగిలించి భారత్‌ను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. భారత్‌పై నేరుగా చైనా దండయాత్ర చేయకపోయినా ఆర్థిక మూలాలను నాశనం చేసే దిశగా దశాబ్దం పాటు తన నాసిరకం ఉత్పత్తులను భారత్‌లోకి ఇబ్బడిముబ్బడిగా చొప్పించింది. స్నేహధర్మాన్ని పక్కదారిపట్టించింది. కనుక చైనా ఉత్పత్తులను భారత ప్రజలు విడనాడాలని ఆర్థిక నిపుణులసూచన. అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలపై కూడా ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారు. దేశంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు,ప్రచారం ప్రజలలో అవగాహన మిశ్రమ ఫలితాలను వెల్లడిస్తున్నప్పటికీ విదేశీ మోజు నుంచి భారత ప్రజలు విముక్తి కావాలని కోరుకుంటున్నారు. పర్యావరణ అవగాహనపై ప్రపంచ సంస్థలు చేస్తున్నకృషి కొంతమెరుగైన విజయాలను నమోదు చేస్తున్నది. చైనా వస్తువులు పర్యావరణానికి అనుకూలంగా లేవనే సరికొత్త వాస్తవాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపో తున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈఅంశం ప్రధానంగా మారిందని చెప్పుకోవచ్చు. ●

# ప్రాంతీయ బెంచ్‌ల ఏర్పాటుతోనే ప్రజల చెంతకు న్యాయం

కైలసాని శివప్రసాద్

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ తన పదవీ విరమణ చివరిరోజు కోర్టు ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఈ నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రజల చెంతకు న్యాయం చేర్చేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగానే కోర్టు ప్రొసీడింగ్స్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసినట్లు దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తేటతెల్లం చేసింది. ప్రజలకు న్యాయం చేరువ చేసేందుకు సుప్రీంకోర్టు ముఖ్యంగా జస్టిస్ యన్.వి రమణ చేపట్టిన ఇటువంటి సంస్కరణలను కచ్చితంగా ఆహ్వానించవలసిన బాధ్యత దేశప్రజలందరిపై ఉంది.అదే సమయంలో న్యాయవ్యవస్థలో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌ల ఏర్పాటుచేసి మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చి బాధితుల అందరికి న్యాయంజరిగే చివరివరకు అవకాశంకల్పించవలసిన బాధ్యత సుప్రీంకోర్టు వారితోపాటూకేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. భారతదేశంలో 1937వ సంవత్సరం అక్టోబర్ నెల ఒకటవ తేదీన ఫెడరల్ కోర్టు ఆఫ్ ఇండియా స్థాపన జరిగింది. దేశ స్వాతంత్య్ర సాధన అనంతరం జనవరి 28వ తేదీ 1950వ సంవత్సరంలో ఆర్టికల్ 124 ప్రకారం సుప్రీంకోర్టును ఢిల్లీలో దేశప్రజల సౌకర్యార్థం నెలకొల్పడం జరిగింది.అప్పట్లో 1950లో ఎనిమిది మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు ప్రారంభింపబడింది. ప్రస్తుతం 34మంది సుప్రీంకోర్టులో న్యాయమూర్తులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అదే విధంగా సుమారు 2500 మంది సుప్రీంకోర్టులో న్యాయవాదులున్నారు.అయినా సుప్రీంకోర్టులో ప్రస్తుతం 70వేలకేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పెండింగ్ కేసులలో దశాబ్దాల తరబడి పెండింగ్ ఉన్నకేసులు కూడా వేలసంఖ్యలో ఉండటం ఆశ్చర్యకరం. న్యాయమూర్తులకు, న్యాయవాదులకు ఇప్పటివరకు సుప్రీంకోర్టులోసరైన భవనసదుపాయాలు లేకపోవడంగమనార్హం. ఆవిర్భావం నుంచి నేటివరకు సుప్రీంకోర్టుపరిధి విస్తరించకపోవడం, సుప్రీంకోర్టులో నామమాత్ర సంస్కరణలు కూడా చేపట్టకపోవడమే దీనికి ప్రధాన కారణంగా భావించవచ్చు. సుప్రీంకోర్టు ప్రారంభించిన 1950లో దేశజనాభాకేవలం 36కోట్లు మాత్రమే. నేడు భారతదేశ జనాభా 130కోట్లకుపైగా ఉన్నారు. దీనిప్రకారం సుప్రీంకోర్టు ప్రారంభం నుంచి నేటికి భారతదేశ జనాభా 100 కోట్లు పెరిగారు. అమాంతం పెరిగిన దేశజనాభా దృష్ట్యా ప్రజలందరికీ న్యాయం జరగాలంటే కచ్చితంగా సుప్రీంకోర్టు పరిధి విస్తరింపచేయవలసిన అవశ్యకత అధికంగా ఉంది. ఈపరిణామాన్ని ముందే ఊహించిన భారతదేశ రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ ఆర్టికల్ 130లో ఢిల్లీ దాటి సుప్రీంకోర్టును కాలానుగుణంగా విస్తరింపవచ్చని క్లుప్తంగా పేర్కొన్నారు. ఉత్తర ప్రాంతంలో ఉన్న ఢిల్లీలో,దక్షిణ ప్రాంతంలో ఉన్న హైదరాబాద్ లేదా చెన్నైలో, తూర్పుప్రాంతాన ఉన్న కలకత్తా, పశ్చిమ ప్రాంతాన ఉన్న ముంబయిలలో సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటుచేయవలసిన అవశ్యకత ఉన్నదని 18వ లా కమిషన్ ఇటీవల తన 229రిపోర్టుల్లో క్లుప్తంగా కేంద్ర ప్రభుత్వానికి తెలియచేసింది. ఇదే విషయంపై పార్లమెంటులో కూడా కొందరు సభ్యులు2021లో ప్రైవేట్ బిల్లుప్రవేశపెట్టడం జరిగింది. సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌ల ఏర్పాటుకు పార్లమెంటులో సాధారణ మెజారిటీ ఉంటే సరిపోతుంది. లేదా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రపోజ్ చేసిన దానిని రాష్ట్రపతి ఆమోదించినా కూడా సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటు చేయవచ్చు. హైకోర్టులలో న్యాయం జరగలేదని భావిస్తూ సుప్రీంకోర్టు గడప తొక్కలేక దేశంలోని 29రాష్ట్రాలలో ప్రతి సంవత్సరం వేలాది కేసులు నీరుగారిపోతున్నాయి.వ్యయ, ప్రయాసలకు భయపడి పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా హైకోర్టులలో తమకు న్యాయం జరగనున్నా సుప్రీంకోర్టులకు రాలేక తమలో తాము కుమిలిపోతుండడం బాధాకరం. భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించి 75సంవత్సరాలైన సందర్భంగా ఇటీవల భారత దేశం అంతా ప్రపంచదృష్టిని ఆకర్షించేవిధంగా వజ్రోత్సవవేడుకలు ఎంతో ఘనంగా జరుపుకుంది.ఇదినిజంగా శుభపరిణామం. అదే సమయంలో దేశంలోఇంకా అనేకమంది ప్రజలువ్యయ,ప్రయాసలకు భయపడి న్యాయంకొరకు సుప్రీంకోర్టుకు రాలేకుండా ఉండడం దురదృష్టకరం. కొన్ని కేసులలో ముగ్గురు లేదా అయిదు మంది న్యాయమూర్తుల బృందం తీర్పు ఇవ్వవలసి రావచ్చు. ఈపరిణామం అన్నికేసులలో ఉండదు.కొన్ని ప్రత్యేక కేసులలోనే ఈ పరిణామం ఏర్పడుతుంది. అభివృద్ధి చెందిన సాంకేతికతను అందిపుచ్చుకుని ఇటువంటి కేసులను సులభంగా జయించవచ్చు. ప్రజలపై భారాన్ని తగ్గించవలసిన బాధ్యత పాల కులదే కనుక యుద్ధప్రాతిపదికన చొరవ తీసుకుని సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌లు ఏర్పాటు చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వందే ●

# ఉత్పత్తి రంగంలో మహిళకు భాగం లేదా?



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో స్త్రీ అణచివేత నానాటికీ పెరుగుతుంది.స్త్రీ విముక్తిచెందినట్లు కనిపించినా అంతర్గత అణచివేత కొనసాగుతూనే ఉంది. విముక్తి అయిన స్త్రీలో కూడా పితృస్వామిక భావజాలం ఎక్కువగా ఉంది. పురుషులతో పోటీపడే అలవాట్లు చేసుకోవడమే స్త్రీవాదంగా ప్రచారం చేసుకుంటున్నారు.నిజానికి స్త్రీవాదమంటే మాతృస్వామ్య సాంస్కృతిక పునాదుల నుండిఏర్పడింది. పురుషాధిపత్యాన్ని నేర్చుకోవడం ద్వారా స్త్రీలు తమ విలువలను కోల్పోతున్నారు. మానవీయ విలువలు పురుషుల్లో కంటే స్త్రీలలో ఎక్కువగా ఉంటాయి. కారణం ఆమె తల్లి. ఆ తల్లి తనమే ప్రపంచ పరిణామానికి మూలం. అయితే మనుస్మృతి 'పితా రక్షిత కౌమారే భర్తా రక్షతి..యవ్వనే రక్షంతి స్థావిరే పుత్రా నస్త్రీ, స్వాతంత్య్రమర్హతే' బ్యాలమున తండ్రి స్త్రీలను రక్షిస్తాడు. యవ్వనంలో భర్త స్త్రీని రక్షిస్తాడు. ముసలితనంలో పుత్రులు స్త్రీని రక్షిస్తారు. కావున స్త్రీ ఎప్పటికీ స్వాతంత్య్రంగా మనలేరు అనేది ఈ శ్లోకం అర్థం. ఈ దుర్మార్గమైన నిబంధన కొన్ని వేల సంవత్సరాలు స్త్రీ స్వాతంత్య్రానికి సంకెళ్లు వేసింది. అమానుషమైన ఈ నిబంధన స్త్రీ వ్యక్తిత్వానికి, నిజాయితీకి ఘోరి కట్టింది. స్త్రీలోని జవసత్వాలపై దెబ్బతేసి ఆబలగా రూపొందించింది. ఆ భావాల నుండి స్త్రీలు ఇప్పటిదాకా బయటపడకపోవడం వల్ల స్త్రీ వ్యక్తిత్వ నిరూపణ ఇప్పటికీ ఒక యుద్ధంగా సాగుతుంది. చరిత్రను మనం ఒకసారి పరిశీలిస్తే స్త్రీలే మొట్టమొదట వ్యవసాయాన్ని కనిపెట్టారు. స్త్రీలే మొదటి తత్వశాస్త్రాన్ని కనిపెట్టారు. స్త్రీలే మొదటి పరికరాల్ని కనిపెట్టారు. స్త్రీలే మొదట దేవతల్ని కనిపెట్టారు. గంగ, మొల్ల, ఈడి, తొల్చి, బుడబుక్కల వంటి అనేక తెగలు ఇప్పటికీ స్త్రీని దేవతగా కొనియాడుతున్నారు. ఆ సంస్కృతిని తీసుకుని బతుకమ్మ వంటి పండుగలు సృష్టించారు. గానీ పురుషునికి ఆధీనమైన భావజాలంలో నడుస్తున్నారు. పెళ్లిని కనిపెట్టిన తర్వాత విద్య,సంస్కృతి, కళలు, స్వేచ్ఛ పురుషాధీనమైపోయాయి. ఇప్పుడు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ భావజాలంలో వస్తున్న మార్కెటింగ్ కళల్ని స్త్రీలు ఆహ్వానిస్తున్నారు. దాంతో మళ్లీ స్త్రీ పురుషుని భోగ వస్తువుగా మారిపోతుంది. పురుషుణ్ణి ఆనంద పెట్టే దిశగా ఆమె ప్రవర్తనని, వ్యక్తిత్వాన్ని మార్చివేస్తూ ప్రపంచ సామ్రాజ్యవాదం, భారతీయ హిందూవాదం అడుగులేస్తూ ఉంది. భారతదేశ ప్రధానమైన ఉత్పత్తిరంగం నుంచి స్త్రీని తప్పించే ప్రయత్నంలో భాగంగా స్త్రీ విద్య మీద హిందూమతం పెద్దఎత్తున దాడి చేసింది. ఇప్పటికీ భారతదేశం నుండి ఎగుమతి అవుతున్న టెక్స్‌టైల్ పరిశ్రమ స్త్రీల ఉత్పత్తి క్రమం నుంచే రూపొంది ఉంది. తేయాకు పరిశ్రమ నుంచి భారతదేశం ఎక్కువ లాభాలు పొందుతుంది. అది స్త్రీల శ్రమ నుండే పెరుగుతుంది. భారతదేశంలో ఫార్మసీ రంగం 22.5 బిలియన్ డాలర్ల ఔషధాలను ఎగుమతి చేస్తుంది. ఈ మొత్తం కూడా స్త్రీల శ్రమ నుండే భారతదేశం ఇప్పటికీ విదేశీ కరెన్సీని సాధిస్తుంది. అయితే భారతదేశంలో



అత్యున్నతమైన ఉత్పాదక రంగాల నుండి స్త్రీలని తొలగించే పెద్ద ప్రయత్నం జరుగుతుంది. ముఖ్యంగా టి.వి, సెల్‌ఫోన్ వంటి వినోద విలాస పరికరాలను వారికి అందించి ఇంకా 32శాతం మందికి అక్షరాలు రాకుండా చేసి వారిని మౌఖిక జీవులుగా, అక్షర జ్ఞాన శూన్యులుగా చేసి వారిపై జరుగుతున్న అణచివేతను వారే తెలుసుకోలేని స్థితిలో ఉండేటట్లుగా నెట్టివేస్తున్నారు. దీంతో మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పితృస్వామ్య ఆధిపత్యాన్ని పెంచడంకోసం స్త్రీని పురుషుడు గృహహింసకు గురిచేసే ఆయుధంగా మద్యాన్ని తీసుకొచ్చారు. ఈ మార్గం వలన పురుషుణ్ణి స్త్రీ పీడనశక్తిగా, స్త్రీ దోపిడీశక్తిగా ప్రభుత్వాలు మారుస్తున్నాయి. తాగిన వాళ్లు ఎక్కువ మంది తమ భార్యలను కొడుతూ, నిందిస్తూ పితృస్వామిక ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. కేవలం మద్యం మీద సంపాదించి ఉద్యోగులకు జీతాలు ఇచ్చేస్థితికి ఈ రెండు రాష్ట్రాలు వచ్చాయంటే అంతకంటే అభాగ్యమైన స్థితి మరొకటిలేదు. విద్యావంతులైన పురుషులు కూడా ఫ్రిజ్‌లో మందు నిల్వలు పెట్టి మరీ తాగడం వల్ల కుటుంబ విలువలు కూడా నాశనమైపోతున్నాయి. మరోపక్క శిశుమరణాల రేటు భారతదేశంలో విపరీతంగా పెరిగింది. దీనికి కారణం 1981వ సంవత్సరంలో 36.11 కోట్లు జనాభాగా ప్రకటించారు. 2001నాటికి 102.87 కోట్లుగా పెరిగింది. 2011కి 121కోట్లకు చేరింది. ఇప్పుడు 140 కోట్లకి విస్తరించింది. జనాభాకు తగినంతగా ఆహారోత్పత్తి లేదు. స్త్రీలను ఆహారోత్పత్తిలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ భాగస్వామిని చేయలేకపోవడం ఒక ముఖ్యమైన కారణం.మనదేశ జనాభా మొత్తం అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానంగా ఉంది.జనాభా పెరిగే కొద్దీ వైద్యం తగ్గింది.పౌష్టిక ఆహారలభ్యత తగ్గింది.దీనికితోడు మూఢవిశ్వాసాలు విపరీతంగా పెరిగాయి.వ్యవసాయరంగంలో స్త్రీల పాత్రను మరింత తగ్గిస్తూ వస్తున్నారు.విచక్షణారహితమైన యాంత్రీకరణ పెరుగుతూ వస్తుంది.అటు భారతదేశ పేదరిక నిర్మూలనకోసం ఏర్పాటు చేసిన స్కీమ్‌లన్నీ కూడా ఆకాశంలో తెల్లమబ్బుల్లా ఉన్నాయి. ఉదాహరణకు జవహార్ రోజ్‌గార్,ఇందిరా ఆవాస్ యోజన వంటి పథకాలు కాగితాల్లో ఉండిపోతున్నాయి. స్త్రీల నిరక్షరాస్యతను ఒక పథకం ప్రకారం పెంచుతున్నారు. ఇకపోతే మనదేశంలో 20 కోట్ల మంది ధనికులున్నారు. వారిపిల్లలకు వారి ఆడపిల్లలకు కూడా కొందరు మద్యం, సిగరెట్లు, మత్తుమందులు నేర్పుతున్నారు. పబ్బులు, క్లబ్‌లు, రెస్టారెంట్‌లు,రిసార్ట్‌లను విపరీతంగా పెంచుతున్నారు. ఆహారోత్పత్తిలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ స్త్రీలసంఖ్య గణనీయంగా తగ్గించి వారిని కొనుగోలు ప్రదేశాల్లోకి నెడుతున్నారు. బిగ్‌మాల్స్ ద్వారా ఆకర్షించి కుటుంబాల్లో వస్తువ్యామోహ వ్యసనాన్ని నేర్పుతున్నారు. దీంతో స్త్రీ అంటే సీరియల్స్ చూసేది, వస్తువులు కొనుక్కునేది, దేవాలయాల వెంట పిచ్చిగా తిరిగేదిగా మారిపోయి 15 శాతం పురుషుల్ని వేధించేదిగా మారిపోతుంది. ముఖ్యంగా స్త్రీలలో అధ్యయన శక్తి తగ్గింది.విలాసాల పట్ల మోజు పెరిగింది. ఉత్పత్తి శక్తితగ్గింది. స్త్రీలలో కూడా వేధించే శక్తిని పెంచారు. తమకు వస్తున్న ఆదాయానికి భిన్నంగా కోరికల పుట్టలై, మెదడుకు చెదలు పట్టి తమకు కావల్సింది సాధించుకునే మొండి పట్టుదలకు నెట్టేసింది. దీంతో భారతదేశంలో ఆరుకోట్ల మంది స్త్రీలు వస్తు ఉత్పత్తిలో భాగంగాలేరు. ఇంకా జనాభా పెరుగుతున్న కొద్దీ ఆహార భద్రతా వ్యవస్థ కూడా తగ్గిపోతూ వస్తుంది. ముఖ్యంగా పర్యావరణ రక్షణ విషయంలో, చెట్లు పెంచే విషయంలో, నీటిని పరిశుభ్రంగా ఉంచేవిషయంలో పిల్లలకు ఇంటి దగ్గర పాఠాలు చెప్పే విషయంలో స్త్రీల శాతంతగ్గిస్తూ వచ్చారు.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌లో వీరికి ప్రవేశం కల్పించకుండా చేశారు. వారికివచ్చిన వ్యవసాయోత్పత్తి నైపుణ్యంలో కూడా వారికి దెబ్బవేసారు. వాళ్లు రిక్తహస్తులవుతున్నారు. ●

# వరదనీటిలో సగానికి పైగా మునిగిన పాకిస్థాన్

## ముంచెత్తుతున్న వరదలు, 1061 మంది మృతి, లక్షలాదిగా దెబ్బతిన్న ఇళ్లు, రోడ్డురవాణా మొత్తం బంద్




**ఇస్లామాబాద్, ఆగస్టు 29:** ఓపక్కనుంచి ఐరోపాదేశాల్లోను, మరోపక్క చైనాలోను తీవ్రమైన కరవు తలెత్తి నదులు కూడా ఎండిపోతున్న సందర్భాలుంటే చైనాకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాత్రం వరదలు ముంచెత్తుతున్నాయి. సగానికిపైగా పాక్ భూభాగం వరదను ఎదుర్కొంటున్నది. జులైనుంచి దేశంలో అసాధారణ రుతుపవన ప్రభావం కారణంగా ఈపరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా సింధ్, బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తున్‌క్వాల్లో ఈ ప్రభావం ఎక్కువ ఉంది. ఇప్పటివరకూ దేశంలోని 150 జిల్లాల్లో 110 చోట్ల నదులు పొంగిప్రవహించి వరదలు సంభవించాయని పాక్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ లెక్కలు చెపుతున్నాయి. దేశ జనాభాలో దాదాపు 15శాతానికి సమానమైన 3.3 కోట్ల మంది ప్రజలు ఈ వరదల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యారు. 2010లో పాకిస్థాన్ చవిచూసిన సూపర్‌ఫ్లడ్‌కంటే ఇది తీవ్రమైంది. నాటి వరదల్లో 20 మిలియన్లమంది ప్రభావితమయ్యారు. దేశం సగం నీటిలో ఉందని పాక్ పత్రికలు ఘోషిస్తున్నాయి. వరదల్లో ఈసారి ఇప్పటివరకూ 1061 మంది చనిపోగా 4.52 లక్షల గృహాలు దెబ్బతిన్నాయి. మొత్తం 2.18 లక్షల ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో మెరుపు వరదల కారనంగా వేల సంఖ్యలో ఇళ్లుకూలిపోయాయి. దాదాపు 8 లక్షల పశువులుచనిపోగా 20 లక్షల హెక్టార్లలోపంటలు దెబ్బతిన్నాయి. పాకిస్థాన్‌లో సగం ఉండే బలూచిస్థాన్‌లో కనీసం 75శాతం భూభాగం వరదలకు ప్రభావితం అయింది. ఆస్తి నష్టానికి అంతేలేదు. 4100 కిలోమీటర్ల రోడ్లు, 149 వంతెనలు టెలికాం, విద్యుత్‌నిర్మాణాలన్నీ దెబ్బతిన్నాయి. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా 15 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లి ఉంటుందని అధికార వర్గాల అంచనా. భారత్ తరహాలోనే పాకిస్థాన్‌కు కూడా నైరుతి రుతుపవనాలు వర్షాలను తీసుకువస్తాయి. ఇక్కడ వర్షాకాలం భారత్‌తో పోలిస్తే కొంచెం తక్కువ ఉంటుంది. జులైలో మొదలై సెప్టెంబరువరకూ ఉంటుంది. ఈ మూడునెలల్లో 140 మిల్లీమీటర్ల వర్షం కురుస్తుంది. అత్యధిక వర్షపాతం జులై, ఆగస్టుల్లోనే ఉంటుంది. కానీఈ సారి అక్కడ జూన్‌నుంచే వర్షాలు మొదలయ్యాయి. ఆగస్టు నాటికి అనూహ్యంగా దేశంలో అత్యధికభాగం నీటమునిగింది. ఒక్క ఆగస్టులోనే సాధారణ వర్షపాతంకంటే రెండింతలు కురిసింది. సాధారణంగా ఆగస్టులో 50.4 మిల్లీమీటర్లు కురుస్తుంది. కానీ ఈ సారి 176 మిల్లీమీటర్లుగా నమోదయింది. సింధ్‌ప్రావిన్స్‌లో అయితే సాధారణ వర్షపాతానికి 8రెట్లు అధికంగా వానలు కురిసాయి. ఈప్రావిన్స్‌లోని అత్యధికంగా పండించే వరి, పత్తి, పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పాక్‌లోని ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలో ప్రముఖ పర్యాటకప్రాంతమైన మనూర్ వ్యాలీలో మెరుపు వరదలు అక్కడ పది వంతెనలను కూల్చేశాయి. ఫలితంగా హారం ఔషధాల సరఫరా కష్టంగామారింది. బెలూచిస్తాన్‌లో ఐదురెట్లు అధికంగా వర్షం పడింది. దాదాపు ఎనిమిది వారాలపాటు ఏకధాటిగా కురిసిన వర్షాలను దేశం ఎప్పుడూ చూడలేదని వాతావరణ మార్పులశాఖ మంత్రి షెర్రీ రెహనఆమన్ అన్నారు. ఇప్పటికే పాక్ దేశవ్యాప్తంగా 354.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.సాధారణ వర్షపాతమైన 113 కంటే మూడురెట్లు అధికం. భవిష్యత్తులో మరిన్ని వర్షాలు కురిసే ప్రమాదం ఉందని పాక్ వాతావరణశాఖ అంచనా వేసింది. మరోపక్క బ్రిటన్, ఐరోపాదేశాల్లో ఎన్నడూ ఎండిపోని నదులు ఇపుడు నెర్రెలిచ్చి కనిపిస్తున్నాయి. చైనాలో కూడా యాంగ్జీనది డెడ్‌స్టోరేజి స్థాయికి చేరింది. ఇక ఐరోపాలో ఉష్ణోగ్రత కొన్ని వారాలనుంచి 40 డిగ్రీ సెంటీగ్రేడ్‌తో కొనసాగుతోంది. ఈ ఏడాది స్పెయిన్, తూర్పు ఆస్ట్రేలియా, పాకిస్థాన్ వంటిచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో ఆరురోజుల్లోనే 80శాతం వార్షికసగటు వర్షపాతం నమోదయింది.

## ఆప్ నుంచి ఒక్క ఎమ్మెల్యేని కూడా కొనలేరు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి - ఆప్ మధ్య రాజకీయ ప్రకంపనలు మరింత వేడెక్కాయి. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సొంత ప్రభుత్వంపైనే విశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు మొదలైన తర్వాత సిఎం మాట్లాడారు. తర్వాత విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అంతకుముందు బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగడంతో సభలో కొంత ఉద్రిక్త నెలకొంది. దీంతో ఆ ఎమ్మెల్యేలను బలవంతంగా సభ నుంచి బయటకు పంపించారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగిస్తూ బిజెపిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి పార్టీ 'ఆపరేషన్ కమలం' ఢిల్లీలో విఫలమైందని నిరూపించేందుకే తాను ఈ విశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చానని అన్నారు.ఆప్ ఎమ్మెల్యేలు నిజాయతీపరులని, పార్టీ నమ్మకంగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మణిపూర్, బీహార్, అస్సాం, మహారాష్ట్రలో ప్రభుత్వాలను వారు కూల్చేశారు. కొన్ని చోట్ల అయితే ఒక్కో ఎమ్మెల్యేను రూ.50కోట్లు చొప్పున కొనేశారు. ఢిల్లీలోనూ అలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఆప్‌ను వీడి బిజెపిలో చేరితే రూ.20 కోట్లు ఇస్తామంటూ 12 మంది ఎమ్మెల్యేలను ఆఫర్ చేశారు. కానీ బిజెపి ఆపరేషన్ కమల్ విఫలమైంది. మా ఎమ్మెల్యేలు నిజాయతీపరులు. మా పార్టీ నుంచి ఒక్క ఎమ్మెల్యేను కూడా వారు కొనుగోలు చేయలేరని రుజువు చేసేందుకే ఈ తీర్మానం తీసుకొచ్చామని కేజ్రీవాల్ అన్నారు. అయితే అంతకుముందు అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమావేశాలు ప్రారంభం కాగానే బిజెపి ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ఆప్ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానం, తరగతి గదుల నిర్మాణాల్లో జరిగిన అవకతవకలపై చర్చ చేపట్టాని డిమాండ్ చేశారు. అయితే ఇందుకు డిప్యూటీ స్పీకర్ అంగీకరించకపోవడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకొచ్చి ఆందోళన చేపట్టారు.

## కాంగ్రెస్‌లో చేరమని ఒకప్పుడు సలహా ఇచ్చారు బావిలో దూకడం ఎంతో మేలని చెప్పా: నితిన్‌గడ్కరీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కేంద్ర రహదారుల శాఖ మంత్రి, భారతీయ జనతాపార్టీ సీనియర్ నేత నితిన్ గడ్కరీ తన మనసులో ఏదీ ఉంచుకోరు. ఏదైనా ఉన్నా సూటిగా చెప్పేస్తుంటారు. అవకాశం దొరికినప్పుడల్లా తన అనుభవాలను ఇతరులతోనూ, మీడియాలోనూ పంచుకుంటుంటారు. తాజాగా నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక పాత విషయాన్ని పంచుకున్నారు. తన స్నేహితుడు ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరాలంటూ సలహా ఇచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం కంటే బావిలో దూకడం మంచిదని చెప్పానని, ఆ పార్టీ సిద్ధాంతాలు తనకు నచ్చవని నితిన్ వెల్లడించారు. తనకు సలహా ఇచ్చిన స్నేమితుడి పేరు శ్రీకాంత్ జిచ్కార్ అని చెప్పారు. ఎవరినీ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని వదిలేయ కూడదని, అటువంటి పరిస్థితి రూపు మనకు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. మనం ఒకరి చేతిని పట్టుకున్నామంటూ దానిని ఎప్పటికీ వదలకూడదు అనేదే అర్థమని వివరించారు. బిజెపికి చెందిన పార్లమెంటరీ బోర్డు నుంచి గడ్కరీని తొలగించిన తర్వాత ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. ఇప్పటి వరకు బోర్డులో ఏడుగురు సభ్యులు ఉండగా, ఆ సంఖ్య 11కు పెరిగింది. రానున్న కాలంలో నరేంద్రమోడీ తర్వాత ప్రధానమంత్రి పదవికి నితిన్ గడ్కరీయే అర్హుడని, రేపటి ఎన్నికల్లో మెజారిటీ రాకపోతే విపక్షాలతోపాటు స్వపక్షంలోనే కొంతమంది మోడీకి మద్దతు పలికే అవకాశం ఉండదని, గడ్కరీవైపు మొగ్గుచూపుతారని, అందుకే ముంద ుగానే ఆయన్ను బోర్డు నుంచి సాగనంపారంటూ వార్తలు వచ్చాయి.

## కుటుంబం మొత్తాన్ని నరికి చంపిన పూజారి..



**డెహ్రాడూన్, ఆగస్టు 29:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఘోర ఘటన చోటు చేసుకుంది. కుటుంబం మొత్తాన్ని ఓ ఉన్మాది అతి కిరాతకంగా హత్యచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బండాకు చెందిన మహేష్ కుమార్ తివారీ అనే వ్యక్తి పూజా రీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత ఏడేళ్లుగా డెహ్రాడూన్‌లోని రాణి పోఖారీలో నివసిస్తున్నాడు. ఏం జరిగిందో తెలియదు కానీ సోమవారం ఉదయం సొంత కుటుంబాన్ని నరికి చంపాడు. 47 యేళ్ల పూజారీ కుటుంబంలోని అయిదు గురిని కత్తితో పొడిచి హత్య చేశాడు. మృతుల్లో నిందితుడి తల్లి,భార్య, ముగ్గు రు కుమార్తెలు ఉన్నారు. హత్య అనంతరం మృతదేహాల వద్ద క్షుద్రపూజలు నిర్వహించాడు. ఈ సంఘటన సోమవారం ఉదయం 7.30గంటలకు జరి గింది. అయితే ఇంట్లో నుంచి కుటుంబసభ్యుల అరుపులు విన్న ఇరుగుపొరుగు వారు పోలీసులకు తెలియచేశారు. సమాచారం అందుకున్న డెహ్రాడూన్ పోలీసు అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుక్నుట్లు డెహ్రాడూన్ పోలీసు సూపరింటెండెర్ (రూరల్) కమలేష్ ఉపాధ్యాయ్ తెలిపారు. నిందితుడు ఇంత దారుణానికి ఎందురు తెగబడ్డాడనేది ఇంకా తెలియలేదని, దీనిపై విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## కత్తి,డాలుతో ఎంపి మంత్రి వీరవిన్యాసం



**భోపాల్, ఆగస్టు 29:** మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి జగదీష్ దేవ్‌డా తనలో ఉన్న యోధుడిని బయటకు తీసారు. కత్తిడాలుతో ఆయన చేసిన విన్యాసాలుచూసి ప్రజలు ముక్కునవేలేసుకున్నారు. 65 ఏళ్ల మంత్రి తన స్వగ్రామం మల్హార్ ఘర్‌లో రామ్‌దేవ్ జాతా జరుగుతున్న తరుణంలో ఈ విన్యాసాలుచేసి అందరినీ ఆశ్చర్యపరించారు. పెద్ద ఎత్తునశబ్దాలతో డ్రమ్ములు వాయిస్తుండగా జనం గుం పులుగా చేసారు. కాషాయం రంగు టీషర్టులు ధరిస్తే మంత్రి మాత్రం పూర్తి వైట్ అండ్‌వైట్‌తోనే వచ్చారు. కొద్దిపాటి స్థలంలోనే కలియతిరుగుతూ తన కత్తి డాలుతో వీరంగం వేసారు. సుమారు అర్థగంటపాటు సాగిన ఈ ప్రదర్శన అనం తరం స్థానికులు మంత్రిని ఆకాశానికెత్తేసారు.

## కర్ణాటక పాఠ్యపుస్తకాల్లో విడ్డూరం వీర సావర్కార్ జైలు గది నుంచి ఓ పక్షిపై ఎగిరిపోయారట!



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** భరతమాత దాస్యశృంఖలాలను తెంచివేసేందుకు తెల్లదొరలను ఎదిరించి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల్లో వినాయక్ దామోదర్ సావర్కర్ ఒకరు. అత్యంత కఠిన పరిస్థితులు ఉండే అండమాన్ జైల్లో వీర సావర్కర్ యేళ్ల తరబడి మగ్గిపోయారు. తన త్యాగనిరతి, స్వాతంత్ర్యకాంక్షతో దేశ వాసులకు ఆయన ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు. కాగా, కర్ణాటకలోని పాఠ్యపుస్తకాల్లో వీర సావర్కర్ గురించి పేర్కొన్న విషయాలు తీవ్ర విమర్శలకు దారి తీశాయి. 8వ తరగతి పాఠ్యపుస్తకంలో సావర్కర్ గొప్పదనాన్ని వివరించాలన్న ప్రయత్నం అభాసుపాలైంది. సావర్కర్ జైలు గది నుంచి ఓ బుల్‌బుల్ పిట్టపై కూర్చుని ఎగిరిపోయారని ఆ టెక్స్ట్‌బుక్‌లో పేర్కొన్నారు. సావర్కర్‌ను ఉంచిన జైలు గదిలో కనీసం చిన్న రంధ్రం కూడా లేదు. అయితే ఆ గది వద్దకు బుల్ బుల్ పిట్టలు వచ్చేవి. ఆ పక్షులపై కూర్చుని సావర్కర్ ప్రతిరోజు మాతృభూమి సందర్శనకు వెళ్లేవారు అని అందులో వివరించారు. దాంతో, కర్ణాటక ప్రభుత్వంపై సోషల్ మీడియాలో విమ ర్శలు మొదలయ్యాయి. కర్ణాటక ప్రభుత్వ పాఠ్యపుస్తకం ప్రకారం 1911 నుంచి 1921 వరకు సావర్కర్ దినచర్య ఇదే అంటూ ఓ నెటిజన్ సెటైర్ వేశాడు. దీనిపై కర్నాటక టెక్స్ట్ బుక్ సొసైటీ ఎండి మాదే గౌడ స్పం దిస్తూ, టెక్స్ట్ బుక్‌లోని కంటెంట్ విషయం తనకు తెలియదని అన్నారు. సంబంధిత వర్గాలను సంప్రదించి దీనిపై స్పందిస్తానని తెలిపారు.

## ఇంట్లో నమాజ్ కోసం గుమి కూడారంటూ 26 మందిపై కేసు



**లక్నో, ఆగస్టు 29:** యోగీ ఆదిత్య నాథ్ సారథ్యంలోని యుపి ప్రభుత్వం ముస్లింలను టార్గెచేస్తోందంటూ కొంతకాలంగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయినా రెండోసారి అధికారంలోకి రాగలిగింది. అయితే రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కూడా ముస్లింలపై పోలీసు కేసుల సంఖ్య పెరుగుతోంది. చిన్నా చితకా కారణాలతో ముస్లింలపై యుపి పోలీసులు నమోదుచేస్తున్న కేసులు కలకలం రేపుతున్నాయి. తాజాగా మొరాదాబాద్‌లోని ఓ ఇంట్లో నమాజ్ కోసం గుమికూడారంటూ 26 మంది ముస్లింపై యోగి ప్రభుత్వం పెట్టిన కేసు చర్చనీయాంశమవుతోంది. స్థానిక అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఒక ఇంట్లో నమాజ్ చేయడానికి సామూహికంగా గుమి కూడినందుకు మొరాదాబాద్ పోలీసులు 26 మందిపై కేసు నమోదు చేశారు. మొరాదాబాద్ ఎస్పీ సందీప్ కుమార్ మీనా మాట్లా డుతూ కొద్దిమంది ప్రజలు నమాజ్‌కోసం ఇంట్లో గుమిగూడారన్నారు. ముందస్తు అనుమతిలేకుండా ఇద్దరు గ్రామస్తుల ఇంట్లో వీరంతా గుమికూడినట్లు ఎస్పీ తెలిపారు. పోలీసుల నుంచి అనుమతి తీసుకోక పోవడంతో వీరిపై కేసు నమోదు చేశామన్నారు. గతంలో ఇక్కడ గుమికూడి నమాజ్ నిర్వహించడంపై స్థానికంగా ఉండే ఒకరు ఫిర్యాదు చేశారని, అందుకే పోలీసుల నుంచి అనుమతి తీసుకోకుండా నమాజ్ చేయడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ సందీప్ మీనా వెల్లడించారు. స్థానికుడైన చంద్రపాల్ సింగ్ ఫిర్యాదుపై 16 మంది గుర్తించిన, 10 మంది గుర్తు తెలియని వ్యక్తులపై ఐపిసి 505-2 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. మొరాదాబాద్‌లోని దుల్హేపూర్ గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఇంటి లోపల ప్రార్థనలు చేస్తున్నట్లుగా తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీని తర్వాత కొంతమంది బిజెపి కార్యకర్తలు నిరసన చేపట్టారు. దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. దీంతో మొరాదాబాద్ పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇంట్లో నమాజ్ చేసుకోవడం కూడా తప్పేనా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

## దమ్ముంటే నన్ను అరెస్టుచేయండి : బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సవాల్



**కోల్‌కత్తా, ఆగస్టు 29:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిమమతా బెనర్జీ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, బిజెపినేతలపై ఆగ్రహావేశాలతో ధ్వజమెత్తారు. ధైర్యం దమ్ము ఉంటే బిజెపి తనను అరెస్టుచేయాలని తనపైనా తన బంధువులు, కుటుంబీకులపైనా ఆస్తులు కూడబెట్టారని అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే నిరూపించాలని ఆమె సవాల్ చేసారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు బిజెపికి అక్రమంగా లభించిన సొమ్ముపై దర్యాప్తు చేయాలని, ఈ సొమ్ముతోనే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోయాలని కుట్రలుచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. కాషాయం శిబిరాన్ని వ్యతిరేకించిన వారిపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులకు పూనుకుంటున్నదని టిఎంసి సుప్రీమో ఆరోపించారు. తనపైనా, తన పార్టీ నాయకులపైనా విషప్రచారంచేస్తోందని టిఎంసి సుప్రీమో ఆరోపించారు. ఇడి సిబిఐ సంస్థలతో తమ పార్టీకి చెందిన నాయకులపై కేసులునమోదుచేసి వారిని జైళ్లకు పంపడమే పనిగా పెట్టుకుందని మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. ఈతరహా రాజకీయాలు గతంలో తానెప్పుడూ చూడలేదని, ఇలాంటి అబద్దాలకోరుల నాలుకలను చీరేయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ విద్యార్థి విభాగం ర్యాలీలో మాట్లాడిన బెనర్జీ సీనియర్ టిఎంసి నేతలు అభిషేక్ బెనర్జీ, ఫిర్హాద్ హాకీమ్, చివరకు తనపై కూడా అసత్య ప్రచారం, విషప్రచారంచేస్తున్నారని ఆమె హెచ్చరించారు. తన పార్టీనేతల్లోనే కొందరు కూడా చెప్పారని, తనపై కూడాకేసునమోదుచేసారని, మమతా బెనర్జీ, ఆమె కుటుంబసభ్యులు గడచిన ఐదేళ్లలో భారీ ఎత్తున ఆస్తులు పెంచుకున్నారన్న అభియోగాలు నమోదుచేసినట్లు తెలిసిందని, నా బంధువులందరూ సంపన్న కుటుంబాలవారేనని, మేమంతా పండగలను సమిష్టిగా నిర్వహించుకుంటామని, తన తల్లి ఒక్కరే తనకు బాధ్యత ఉందని ఆమె అన్నారు.మమతా బెనర్జీ ఆస్తులపై దర్యాప్తుజరిపించి ఆమెపై కేసునమోదుచేయాలని కూడా ప్రజాప్రయోజన వ్యాజ్యం కోల్‌కత్తా హైకోర్టులో నమోదుచేసారు. హైకోర్టులో కేసులు ఎందుకు, ఏకంగా అంతర్జాతీయ కోర్టులో వేస్తే బిజెపి ఈ కేసులను పర్యవేక్షిస్తుందని ఎద్దేవాచేసారు. పుస్తక రచనలతోనే తనకు రాబడులు వస్తున్నాయన్నారు. గడచిన 12 ఏళ్లలో మాజీ పార్లమెంటేరియన్‌గా తాను తనకు వచ్చే లక్షరూపాయలపింఛన్‌ను కూడా వదులుకున్నానని చెప్పారు. ముఖ్యమంత్రిగా తన నెలసరి ఆదాయాన్ని కూడా వదిలేసానని, తాను తాగే టీకోసం కూడా తానే సొంతంగా సొమ్ములు ఇస్తానని, అత్యంత అరుదుగా మాత్రమే ప్రభుత్వ వాహనాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. నా సొంత ఇంటిలోనే నివసిస్తున్నానని, ఆ ఇంటిని తన తండ్రి తనకు ఇచ్చారని వెల్లడించారు. ఒకవేళ నన్ను అరెస్టుచేస్తేవారు చేసిన తపప్పులు ఏమిటో వారు తెలుసుకుంటారని అన్నారు.

## ఆర్టెమిస్ వన్ ప్రయోగం వాయిదా



**వాషింగ్టన్, ఆగస్టు 29:** యాభై ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చంద్రుడిపై అమెరికా చేపట్టిన ఆర్టెమిస్‌వన్ ప్రయోగానికి అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఈ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్ మొదలైనప్పటికీ చివరి గంటలో ఈ ప్రయోగాన్ని నాసా నిలిపివేసింది. ఇంజిన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ఈప్రయోగాన్ని నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌తో సహా ప్రపంచ వ్యాప్తంగా లక్షలమంది ఈ భారీ ప్రయోగాన్ని తిలకించేందుకు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసినా నిరాశే ఎదురైంది. అయితే ఆర్టెమిస్‌వన్‌ప్రయోగాన్ని తిరిగి ఎప్పుడు చేపడతారన్న అంశం నాసా ప్రకటించనప్పటికీ సెప్టెంబరు రెండు లేదా ఐదు తేదీల్లో ఉంటుందని చెపుతున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఆర్టెమిస్ ప్రయోగం సోమవారం జరగలేదు. ఇంజిన్‌లో తలెత్తిన సమస్యకు సంబంధించిన సమాచారంపై శాస్త్రవేత్తల బృందాలు పనిచేస్తున్నాయి. తదుపరి ప్రయోగసమయానికి ఎప్పుడు ప్రయోగించేదీ తెలియచేస్తామని నాసా ట్విట్‌చేసింది. ఆర్టెమిస్‌ప్రయోగంలో భాగంగా రాకెట్ పదిలక్షల గ్యాలన్ల హైడ్రోజన్, ఆక్సిజన్ నింపాల్సి ఉంది. ఈ క్రమంలో నాలుగు ఇంజన్లు ఉన్న ఈ రాకెట్‌లో ఒకదానినుంచి ఇం ధనం లీక్ అవుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అందుకు సంబం ధించిన సమాచారాన్ని విశ్లేషించేందుకు శాస్త్రవేత్తల బృందా నిమగ్నం అయింది. లాంచ్‌ప్యాడ్‌పై రాకెట్ ఉన్న చోట పిడుగులు పడటం వల్లే సమస్య తలెత్తినట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. వాటిని సరిచేసేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రయోగాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు నాసా వెల్లడించింది. ఇదిలా ఉంటే చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులోభాగమే ఆర్టెమిస్‌వన్. అమెరికా అంత రిక్షసంస్థ నాసా చేపట్టిన ఈ యాత్రలో శక్తివంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. గతంలోలాకాకుండా చంద్రుడిపై శాశ్వత ఆవాసానికి పునా దులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగం చేపట్టింది. అయితే ప్రస్తుతం మాత్రంఅందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవ రహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లిరానుంది. 2024లో ఆర్టెమిస్:2, 2025లో ఆర్టెమిస్:3 ప్రయోగాలను కూడా చేస్తామని నాసా ప్రకటించింది.

## ప్రపంచదేశాల్లో 60.61కోట్లకుపెరిగిన వైరస్ కేసులు

### 64.88 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఆగస్టు 29:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 77,759మందికి కరోనాసోకి 832.4 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 60.61 కోట్లమందికి కరోనాసోకి 64.88 లక్షలమంది చనిపోయారు. మరో 43,331 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.80 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనాకేసులు 22.11 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.77 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతుంటే ఐసియుల్లో ఉన్న 9303 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.39 కోట్ల కుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.21 లక్షలమంది చని పోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 48.81 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.65 లక్షలమంది చనిపోయారు. మరో 12,833 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.42 కోట్లకుపైగా ఉంటే మరో 71.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,42 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాబాధితులు 1.26 కోట్లకుపైగా ఉంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,301 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.21 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే 19,252 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2,29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

## హైకోర్టు తీర్పుపై కర్ణాటక ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



**బెంగళూరు, ఆగస్టు 29:** కర్ణాటకలో హిజాబ్ వివాదం ఆ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ఎంత కలకలం రేపిందో చూశాం. కర్ణాటకలో బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం హిజాబ్ నిషేధంపై పట్టుదలకు పోయి జారీచేసిన ఆదేశాలు, అనంతరం వాటిని సమర్థిస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పు వ్యవహారం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు సోమవారం నోటీసులు జారీచేసింది. హిజాబ్‌పై కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్ని, అనంతరం హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 23 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో కొన్ని ముస్లిం విద్యార్థినులకు హిజాబ్ ధరించి విద్యాసంస్థలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని, మరికొన్ని మార్చి 15న కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు కూడా ఉన్నాయి. వీటిపై సత్వర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టును పిటిషనర్లు కోరారు. అయితే సోమవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టడంతో తమకు రెండువారాల గడువివ్వాలని పిటిషనర్లు కోరారు. దేశవ్యా ప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పిటిషనర్లు, లాయర్లు హాజరయ్యే అవకాశం ఉండడంతో వాయిదా కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటక ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పిటిషనర్ల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే చివరికి పిటిషనర్ల వాదనను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఈ కేసు తదుపరి విచారణను సెప్టెంబరు 5కు వాయిదా వేసింది. అదే సమయంలో కర్ణాటక ప్రభుత్వం కూడా తన వాదన వినిపించాలని సూచిస్తూ నోటీసులు జారీచేసింది. దీంతో కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ 5 కల్లా అఫిడవిట్ దాఖలు చేయడంతో పాటు వాదనలు వినిపించాల్సి ఉంది.

## అందుకే కాంగ్రెస్‌ను వీడా: ఆజాద్



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** తాను కాంగ్రెస్‌ను వీడాలని పార్టీ పెద్దలు కోరుకున్నారని గులాంనబీ ఆజాద్ వ్యాఖ్యానించారు. తమ అవసరం లేదని కాంగ్రెస్ అను కుం దని, అందుకే పార్టీని బలవంతంగా వీడాల్సి వచ్చిందని ఆరోపించారు. కాం గ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత తొలిసారి ఆయన నివాసం వద్ద సోమవారం మీడియాతో మాట్లాడారు. పార్టీలో సంస్థాగత మార్పులు కోరుతూ జీ-23 గ్రూప్‌లో చేరినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి తనతో సమస్య ఏర్పడిందని అన్నారు. తాను మోడీ ఏజెంట్ కాదని గులాం నబీ ఆజాద్ స్పష్టం చేశారు. లోక్‌సభలో మోడీని కౌగిలించుకున్నది రాహులా? నేనా అని ప్రశ్నించారు. మోడీ తన గురించి రాజ్యసభలో చెప్పలేదని, కశ్మీర్‌లో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పారని ప్రస్తావించారు. కాగా అయిదు దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో కొనసాగిన అగ్రనేత గులాం నబీ ఆజాద్ చివరికి ఆ పార్టీపైనే విమర్శలు గుప్పిస్తూ రెబల్‌గా మారారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌దిగ్గజ నేతల్లో ఒకరిగా పేరొందిన ఆజాద్, శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. రాజీనామా అనంతరం రాహుల్ గాంధీకి పార్టీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పరిస్థితులు మరింత దిగజారాయని తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పతనానికి రాహుల్‌గాంధే కారణమంటూ 5 పేజీల లేఖను సమర్పించాడు. రాహుల్ గాంధీ తీరు వల్లే పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. అయితే పార్టీ నుంచి బయటకు వచ్చాక ఏ పార్టీలో చేరనని, సొంతంగా పార్టీ పెట్టే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.

## మధురరైల్వేస్టేషన్‌లో పసికందు అపహరణ

### సిసిటివి కెమెరాల్లో రికార్డయిన దృశ్యం
### పసిపిల్లల అపహరణ ముఠాను అరెస్టు చేసిన పోలీసులు

**మధుర,(యుపి), ఆగస్టు 29:** రాష్ట్రంలోని మధు రైల్వేస్టేషన్‌లో తల్లితండ్రుల పక్కన నిద్రిస్తున్న ఏడునెలల పసికిందును గుట్టుచప్పుడు కాకుండా తీసుకుపోతున్న సంఘటన రైల్వేస్టేషన్ సిసి కెమెరాల్లో రికార్డయింది. ఆ తర్వాత ఆ పసికందును వంద కిలోమీటర్ల దూరంలోని బిజెపి కార్పొరేటర్ ఇంట్లో గుర్తించారు. ఫిరోజాబాద్‌ఖలోని కార్పొరేటర్ ఇంట్లో ఈ పసికందు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఇలా పసికందులను దొంగిలిస్తున్న ముఠా రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. బిజెపికి చెందిన వినితా అగర్వాల్, ఆమెభర్త ఈ పసికందును 1.8 లక్షలకు ఇద్దరు డాక్టర్ల నుంచి కొనుగోలుచేసారు. ఈ డాక్టర్లు ఇద్దరూ కూడా అతి పెద్ద ముఠాలోని సభ్యులే.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7,591, మృతులు 45

### దేశంలో మొత్తం బాధితులు 4,44,15,723

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7,591కేసులు నమోదయ్యాయి.45మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,15,723కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,38, 02,993మంది కోలుకోగా 84,931మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,27,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.62 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,96,484కి చేరగా, 79,36,576మంది వరకు కోలుకున్నారు.1,48,229మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 67,52,218కి చేరింది. అందులో 66,72,859మంది కోలుకున్నారు.70,808మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,49,411కి చేరింది.అందులో 40, 01,318మంది కోలుకున్నారు.40,234మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,67,160కి చేరింది.అందులో 35,23,858 మంది కోలుకున్నారు. 38,034మంది మరణించారు.

## 15 రోజులపాటు భారత్ జోడో యాత్ర

వివరాలను వెల్లడించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి కన్యాకుమారిని నుంచి భారత్ జోడో యాత్రను చేపడుతున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. అందులో భాగంగానే ఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర పై చర్చించేందుకు సోమవారం ఢిల్లీలో కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరాం రమేష్, కెసి వేణుగోపాల్, దిగ్విజయ్‌సింగ్ సమక్షంలో యాత్ర జరిగే 12 రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు. తెలంగాణలో సైతం సుమారు 15 రోజులు పాటు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర సాగుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**మిడ్‌మానేరు నిర్వాసితులకు సిఎం ఇచ్చిన హామీ నెరవేర్చలేదు**

ముఖ్యమంత్రి కెసిఆర్ మిడ్ మానేరు నిర్వాసితులకు కెసిఆర్ ఇచ్చిన హామీ ఇంకా నెరవేర్చలేదని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. పరిహారం కోసం వేములవాడలో ధర్నా చేస్తున్న మిడ్‌మానేరు నిర్వాసితులపై పోలీసుల దౌర్జన్యం దుర్మార్గం అన్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నిర్వాసితుల అరెస్టులను ఖండిస్తున్నామన్నారు.

## పేద ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం 'నారాయణ' ఎన్ఎస్ఎటి స్కాలర్‌షిప్ షెడ్యూల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 29:** భారత దేశ అతిపెద్ద టాలెంట్ హంట్ ఎగ్జామ్ అయిన ఎన్ఎస్ఏటి(నారాయణ స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్) 18వ ఎడిషన్ పోస్టర్‌ను నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కె.పునీత్ ఆవిష్కరించారు. 1వ తరగతి నుంచి 12వ తరగతి మధ్య చదువుతూ ఆర్థికంగా వెనకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నారాయణ కోచింగ్ సెంటర్ ఈ స్కాలర్‌షిప్ ఎగ్జామ్‌ను దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఎన్ఎస్ఏటీ పరీక్షను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ఎన్ఎస్ఏటీ వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా లేదా దేశంలోని ఏదైనా నారాయణ కోచింగ్ సెంటర్‌ను సంప్రదించడం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ పరీక్షను అక్టోబర్ 26 నుంచి 30వ తేదీ వరకు,నవంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆఫ్‌లైన్‌లో పరీక్ష రాయదలుచుకున్న విద్యార్థులకు నవంబర్ 12,20వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఆయా రాష్ట్రాల నుంచి 9వ తరగతి చదువుతూ ఎన్ఎస్ఏటీ కోసం నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఒలింపియాడ్ పరీక్షలకు సంబంధించిన శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి చదువుతూ ఎన్ఎస్ఏటీ కోసం నమోదు చేసుకున్న ప్రతి విద్యార్థికి ఎన్‌టిఎస్‌ఈ ఉచిత సపోర్ట్ కోర్సులు సంబంధించిన శిక్షణ ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. నారాయణ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ,శరణి నారాయణ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థలైన ఐఐటీ-జెఈఈ,నీట్ వంటి పోటీ పరీక్షలకు అత్యంత ప్రతిభా వంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం ద్వారా వారిని భవిష్యత్తులో వైద్యులుగా, ఇంజనీర్లుగా చూడాలన్నదే నారాయణ సంస్థ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులెవరూ ఆర్థిక సమస్యల కారణంగా తన కలలతో రాజీపడకూడదని,అలాంటి విద్యార్థులను ముందుకు తీసుకురావడానికి నారాయణ ఎడ్యుకేషన్ (గ్రూప్ అన్ని విధాలా సహాయాన్ని అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థకు సంబంధించిన ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కెఎ పాల్ తదితరులు

## అక్టోబర్ 2న జింఖానాగ్రౌండ్స్‌లో 'ప్రపంచ శాంతిసభ'

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వతేదీన సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో 'ప్రపంచ శాంతి సభ'ను నిర్వహిస్తున్నట్లు గ్లోబల్ పీస్ ప్రెసిడెంట్ కె.ఏ పాల్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి నెలకొల్పాలన్న ముఖ్య లక్ష్యంతో ఈసభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్యఅతిథులుగా ప్రధానిమోదీ, సిఎం కెసిఆర్ లతోపాటు వివిధ దేశాల ప్రెసిడెంట్లను, వివిధ మతాల పెద్దలను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

## ఇంటర్ విద్య కమిషనర్ అధికార దుర్వినియోగంపై ఫిర్యాదు చేశాం

ఇంటర్ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఇంటర్ విద్య కమిషనర్ తనకు లేని అధికారాన్ని ఉపయోగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ విమర్శించింది. ఇంటర్ కమిషనరేట్‌లో ఓఎస్‌డీ పోస్టును నిబంధనలకు విరుద్ధంగా సృష్టించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి రామ్మచ్చ గౌడ్ తెలిపారు. సర్వీస్ నిబంధనల ప్రకారం మంజూరు కాని పోస్టులకు ఫుల్ అడిషనల్ ఛార్జ్(ఎఫ్ఏసీ) కాకుండా ఇన్‌ఛార్జ్ మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇన్‌ఛార్జికి ప్రతినెలా వేతనంతో పాటు ప్రత్యేకంగా రెమ్యూనరేషన్ తీసుకునే అర్హత లేనప్పటికీ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్(ఎస్ఐవిఇ) నుంచి ప్రతి నెలా రూ. 30వేలు రెమ్యునరేషన్ రూపంలో చెల్లిస్తున్నారని ఫిర్యాదు చేశారు.

## జెఎ పోస్టుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ (జెఎ) పోస్టులకు సంబంధించిన రాత పరీక్ష కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎన్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో సెప్టెంబర్ 4వ తేదీన జరిగే ఈ రాత పరీక్షకు సంబంధించి రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 187 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 177 జెఎ పోస్టుల భర్తీ కోసం 1.02 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. అయితే వీటిలో అర్హతలు ఉన్న 98.880 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేసినట్లు చెప్పారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను సింగరేణి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.

## కూతురుపై తండ్రి అత్యాచారం

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రి.. కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా పాముర్రుకు చెందిన మహిళ కొన్నిరోజుల క్రితం నగరానికి వలస వచ్చింది. పంజాగుట్ట పరిధిలో ఉంటూ స్థానికంగా ఇళ్లలో పనులుచేస్తూ జీవనం సాగి స్తున్నది. ఆమె భర్త, కుమార్తె (18) స్వస్థలంలోనే ఉంటున్నారు. ఇటీవల కుమార్తెకు కడుపు నొప్పి రావడంతో.. నగరానికి తీసుకువచ్చి ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించగా గర్భవతి అని వైద్యులు తేల్చారు. దీంతో కుమార్తెను తీసుకుని ఆమె తల్లి పంజాగుట్ట పిఎస్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఎవరులేని సమయంలో తన తండ్రి ఈ అఘా యిత్యానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసుల విచారణలో తెలిపింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఇక్కడి పోలీసులు అనంతరం కేసును పాముర్రు స్టేషన్‌కు బదిలీ చేశారు.

# మూన్నాళ్ల ముచ్చటగా డిసిపిల పోస్టింగులు

**ఇలా నియామకం.. అలా బదలీ!**

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పోలీసు విభాగంలో డిసిపిల పోస్టింగులు మున్నాళ్ల ముచ్చటగా మారింది. ఇప్పటి వరకు ఎస్ఐ, సిఐల పోస్టింగులు వున్న పళం గా రద్దయిన ఉదంతాలు లేదా వారు విధుల్లో చేరిన వారం పది రోజుల్లోనే బదిలీ అయిన ఘటనలు జరగడం తెలిసిందే. ఇప్పుడు ఎస్పి స్థాయి అధికారుల పోస్టింగు లు సైతం ఈ జాబితాలో చేరాయి. ఇతర ప్రాంతాలలో ఇవి తరచూ జరుగుతున్నా సర్కారు కొలువుతీరిన హైదరాబాద్‌లోనే ఇటీవల జరిగిన వరుస పోస్టింగులు బదిలీ లు అధికారులను సైతం షాక్‌కు గురిచేయడం గమనార్హం. ఇందులో మొదటగా చెప్పుకోవాల్సి ంది తూర్పు మండల డిసిపిగా నియమితులైన గుమ్మి చక్రవర్తి గురించి. గ్రూ ప్ వన్ అధికారి అయిన ఆయన సమర్థుడైన అధికారిగా పేరొంది దక్షిణ, తూర్పు మండలాల టాస్క్‌ఫోర్స్ విభాగాలకు డిసిపిగా పనిచేస్తున్న తరుణంలో నెలన్నర రోజుల క్రితం వున్నట్లుండి తూర్పు మండల డిసిపిగా ఇంఛార్జి బాధ్యతలు అప్పగించారు. అంతకు ముందు అక్కడ వున్న మరో గ్రూప్ వన్ అధికారి సతీష్‌ను వున్న పళంగా సి టీ టెక్నికల్ విభాగానికి బదిలీ చేశారు. ఇక దక్షిణ, తూర్పు మండలాల టాస్క్‌ఫోర్స్‌కు నూతన బాస్‌గా తొలిసారిగా సునితా రెడ్డి అనే మహిళా అధికారిని నియమించా రు. అంతకు ముందు ఆమె సిటి పోలీసు శిక్షణా విభాగంలో వున్నారు. కాగా ఇది జరిగిన నెలన్నర రోజులు కూడా గడవక ముందే తూర్పు మండల డిసిపిగా ఐపిఎస్ అధికారి సునీల్‌దత్‌ను సర్కారు నియమించింది. ఆయన ఇటీవలే బాధ్యతలు చేబట్టారు. దీంతో ఇప్పటి వరకు అక్కడ వున్న గుమ్మి చక్రవర్తిని తిరిగి దక్షిణ, తూర్పు మం డలాల టాస్క్‌ఫోర్స్‌కు బాస్‌గా నియమించి అక్కడ వున్న మహిళా అధికారి సునితా రెడ్డిని వున్న పళంగా తిరిగి పోలీసు శిక్షణా విభాగానికి బదిలీ చేశారు. కేవలం స్వ ల్ప వ్యవధిలోనే డిసిపి స్థాయి అధికారులను ఇలా బదిలీ చేసి అలా ఎకాఎకిన తొలగించడంపై పోలీసు శాఖలో భిన్నంగా చర్చించుకుంటున్నారు. ఇక ఈ నియామకాల న్నీ ఇంఛార్జిగానే వుండడం మరో విశేషం. ఇక వీరితో పాటు దక్షిణ మండల డిసిపిగా వున్న సాయి చైతన్య, మధ్య మండల డిసిపిగా వున్న రాజేష్ చంద్రలు సైతం ఇం ఛార్జిలుగానే వుండడం గమనార్హం. సిటీ పోలీసు విభాగంలో తరచూ డిసిపిలను మారుస్తుండడంతో నగర పరిధిలో ఏ జోన్‌కు ఎవరు ఎప్పుడు డిసిపిగా నియమితులవు తున్నారు...? ఎప్పుడు బదిలీ అవుతున్నారు...? కొత్తవారు ఎవరు వస్తున్నారనే విషయం కంట్రోల్ రూం అధికారులకు సైతం తెలియ కుండా వుంది. డిసిపిలు అంటే ఎస్పి స్థాయి అధికారులనేది తెలిసిందే. జిల్లాలకు వీరు బాస్‌లుగా వుండడం విదితమే. రాష్ట్ర వ్యాప్తంగా చాలా జిల్లాలకు బాస్‌లుగా వున్న ఎస్పి స్థాయి అధికారులు ఇ ంఛార్జిలుగా పాలన సాగిస్తున్నారు. వీరితో పాటు డిఐజిలు, ఐజిలు, అదనపు డిజిల నియామకాలు సైతం ఇదే తంతుగా సాగుతోంది.

## మిడ్‌మానేరు బాధితుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మిడ్‌మానేరు బాధితులకు సంబం ధించి డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మిడ్‌మానేరు ముంపు బాధితులకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న జెఎసి నేతలు, బిజెపి నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. మహిళలు అని చూడకుండా అరెస్టులు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ముంపు గ్రామాల బాధితులపై పోలీసులు లాఠీచార్జి చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. మిడ్‌మానేరు ప్రాజెక్టు కోసం భూములను, ఆస్తులను త్యాగం చేసిన బాధితులని చూడకుండా అరెస్టులు చేయడం ఏమిటన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గర పడ్డాయన్నారు. మిడ్‌మానేరు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తే ఆందోళన చేయాల్సి న అవసరం ఉండేది కాదన్నారు. మిడ్‌మానేరు బాధితుల డిమాండ్లు న్యాయబద్ధమైనవే, వారికి బిజెపి పూర్తిగా అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటి కైనా మిడ్‌మానేరు బాధితుల డిమాండ్లను తక్షణమే తీర్చాలలన్నారు. తక్షణమే అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.

# మోడీ ప్రభుత్వ తప్పుడు ఆర్థిక విధానాల వల్లే ధరల పెరుగుదల

**రెండు కోట్ల ఉద్యోగాల పేరిట మోసం చేశారు: ఒడిశా ఎంపి సప్తగిరి శంకర్ ఉలక**



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** దేశంలో ధరల పెరుగుదలకు మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాలే కారణం అంటూ ఒడిశా ఎంపి సప్తగిరి శంకర్ ఉలక ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్లు మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, అధికారి ప్రతినిధి బెల్లయ్యనాయక్, మెంబర్‌షిప్ చీఫ్ కో ఆర్డినేటర్ హర్కర వేణుగోపాల్, టిపిసిసి ఫిషర్ కమిటీ చైర్మన్ మెట్టుసాయికుమార్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా సప్తగిరి శంకర్ మాట్లాడుతూ యువతకు యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడి, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రికార్డు ధరల పెరుగుదల, అత్యధిక నిరుద్యోగిత అనేక పీడకలని అందించారన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాలలో మోడి ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధరలను పెంచిందన్నారు. దేశంలో అడ్డగోలుగా రికార్డు స్థాయిలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఉందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ధరల పెరుగుదలను నియంత్రించడంలో ప్రధాని మోడి విఫలం కావడమే కాదు, ఆయన తప్పుడు విధానాలు, మోసపూరిత విదానాలు ప్రజల కష్టాలను మరింత పెంచాయన్నారు. ఆహార ధాన్యాలు, పెరుగు, లస్సీ, మజ్జిగ వంటి నిత్యావసర వస్తువులు జిఎస్‌టి రహితంగా ఉన్నాయన్నారు. 2019లో ఓటర్లకు ప్రగల్భాలు పలికిన మోడి 2022లో ఆ వస్తువులపై జిఎస్‌టిని విధించారన్నారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి అంతర్జాతీయ ధరలు 2021-22 కంటే 2013-14లో చాలా తక్కువగా ఉన్నాయన్నారు. అయితే వినియోగదారులు యుపిఏ ప్రభుత్వ హయాంలో కంటే ఈ రోజు ఒక లీటర్ ఇంధనం, ఎల్‌పిజి సిలిండర్ కోసం చాలా ఎక్కువ చెల్లిస్తున్నామన్నారు. మోడి ప్రభుత్వ విధాన ఎంపికల ఫలితంగా దేశంలో నిరుద్యోగుల పరిస్థితి తీవ్రంగా క్షీణించిందన్నారు.

ప్రభుత్వ యువజన వ్యతిరేక విధానల వల్ల కేంద్ర ప్రభుత్వంలో 10 లక్షల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. ఇది మొత్తం మంజూరైన పోస్టులలో 24శాతం అన్నారు. అగ్నిపథ్‌తో యువతతో పాటు దేశ భద్రతకు ముప్పువాటిల్లనుందన్నారు. జూన్ 2021 నుంచి ఏడు దేశ వ్యాప్తం నిరసనలు, సామూహిక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సెప్టెంబరు 4న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో మెహంగై పర్ హల్లా బోల్ ర్యాలీని నిర్వహిస్తామన్నారు. ప్రజా వ్యతిరేక, యువకుల వ్యతిరేక మార్గం నుంచి ప్రభుత్వం తన పంథానుమార్చుకునేలా ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలలో మాతో చేరాలంటూ ప్రజలందరిని కోరారు.

నెట్, సెట్ ఉన్న ఇన్‌సర్వీస్ డిగ్రీ లెక్చరర్లకు

# పిహెచ్‌డి అడ్మిషన్లకు అవకాశమివ్వాలి

● **ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు టిజిసిటిఎ వినతి**

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లుగా పనిచేస్తూ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్), స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్(స్లెట్) అర్హత కలిగి ఉన్న అధ్యాపకులకు పీహెచ్‌డీ అడ్మిషన్లను నేరుగా పొందేలా అవకాశం కల్పిం చాలని తెలంగాణ ప్రభుత్వ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్(టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో నెట్, స్లెట్ ఉన్న వారు కూడా ప్రవేశ పరీక్షను రాయాల్సి ఉంటుందని పేర్కొనడంతో తమకు ప్రవేశ పరీక్ష నుంచి ప్రత్యేక మినహాయింపు ఇచ్చి.. పీహెచ్‌డీ అడ్మిషన్లకు అవకాశం కల్పించాలని కోరుతూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంగి రమేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ బ్రిజేష్ తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి వినతిపత్రం సమర్పించారు. ఇన్ సర్వీస్‌లో ఉండి నెట్, స్లెట్ అర్హత కలిగి ఉన్న డీగ్రీ లెక్చరర్లకు గతంలో ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇచ్చే వారని గుర్తు చేశారు. నెట్, స్లెట్ ఉన్న వారు యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బోధించ డానికి అర్హులుగా ఉన్నారని.. అలాగే పీహెచ్‌డీ అడ్మిషన్లను కూడా ఇచ్చేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన పీహెచ్‌డీ నోటిఫికేషన్‌లో దీనిని తొలగించారని వారు ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. డిగ్రీ లెక్చరర్లకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్(సీఏఎస్) ద్వారా పదోన్నతులు పొందడానికి .. అలాగే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాళ్లగా పదోన్నతులకు కూడా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) పీహెచ్‌డీని తప్పనిసరి చేసిందని రమేష్, బ్రిజేష్ గుర్తు చేశారు. కాక తీయ యూనివర్సిటీ ఇన్‌సర్వీస్ వారికి పీహెచ్‌డీ అడ్మిషన్లను స్పెషల్ కేటగిరీలో ఇచ్చారని వారు ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో తమకు సూపర్ న్యూమరీ కోటా కింద ఓయూలో పీహెచ్‌డీ అడ్మిషన్లకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మిర్చి ధర రూ. 65 వేలు!

ఎనుమాముల మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ధర పలికిన ఎర్ర బంగారం.. విదేశాలకు ఎగుమతి

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** వరంగల్ జిల్లాలో మిర్చి ధర అంచనాలను మించిపోతుంది. సోమవారం రోజున కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టిన రైతు పండించిన పంటకు ఏకంగా 65వేల ధర పలకడంతో రైతు యార రవి, దుగ్గొండి మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆనందం వ్యక్తం చేశాడు. గత ఏడాది వైరస్ సోకడంతో మిర్చి సాగు గణనీయంగా తగ్గింది. గతంలో 50వేల వరకు చేరింది. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టుకున్నారు. ఈ రోజు తాను పండించిన మార్కెట్‌లో తీసుకు రాగా రికార్డు స్థాయిలో ధర పలికింది. ఈ ఏడాది కూడా చాలా మంది రైతులు మిర్చి సాగు చేస్తున్నారు. పంట దిగుబడి ఎలా ఉంది. ధర ఏవిధంగా ఉంటుం దో వేచిచూడాలి. చాలామంది రైతులు గత ఏడాది పెట్టుబడికి భయపడ కుండా అప్పు చేసి పంటలను సాగు చేశారు. కొన్ని ప్రాంతాల్లో పంట పూర్తిగా వైరస్ సోకి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి పెట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో మిర్చి రైతులు అప్పుల ఊబిలో ఇరుక్కు పోయారు. కొంత మంది రైతులు తాము పండించిన పంటను కోల్డ్ స్టోరేజిలో దాచుకోగా అనూహ్యంగా రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతు న్నాయి.



**విదేశాలకు ఎర్ర బంగారం జోరు**

కోల్డ్ స్టోరేజిలో దాచుకున్న ఓ రైతు మిర్చి 65వేలు పలకగా సుమారు పది క్వింటాలు కొనుగోలు చేయగా అట్టి మిర్చిని ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగు మతి చేయనున్నారు. ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో మిర్చిలకు ఎక్కువ ధర ఉండ టం వల్ల ఎనుమాముల మార్కెట్‌లో సుమారు రోజున 65వేల రూపాయలు ఒక క్వింటాకు కొనుగోలు చేయనున్నారని రైతులు తెలిపారు. కాగా వ్యవసాయ అధికారులు, ఆసాములు మిర్చి సాగుపై రైతులు దృష్టి సారించి అధిక లాభాలను పొందేలా చొరవ తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

**ఈ యేడాది ఎలా ఉంటుందో?**

గత ఏడాది అకాల వర్షాలు, రాళ్ల వర్షాలతో మర్చి రైతులకు పెనుముప్పు కలిగింది. దీంతో మిర్చి వేయాలంటేనే దడుసుకున్న రైతులకు ఈ ఏడాది పరిస్థితి బిక్కు బిక్కు మని సాగులో తలమునుకలయ్యారు. రికార్డు స్థాయిలో ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలా మంది రైతులు మిర్చి సిగుకు మొగ్గ చూపుతున్నారు. అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టడం నిరంతరం పర్యవేక్షణ అధిక మోతాదులో క్రిమి సంహారక మందులు చల్లాల్సి రావడంతో రైతులు భయంగానే పంట సాగుకు సమయత్తం అవుతున్నారు. దేవుడు కరుణిస్తే వైరస్ భారిన పడకుండా మిర్చి సాగు అధిక దిగుబడులు రావాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఐకియాలో జాత్యంహాకార వివక్ష తగదు

● **ట్విట్టర్ వేదికగా ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్**

● **జార్ఖండ్‌లోని దమ్కాలో 12 యేళ్ల ఘటనపైనా మంత్రి స్పందన**



**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక, ఐటి శాఖల మంత్రి పలు అం శాలపై ట్విట్టర్ వేదికగా స్పందించారు. నగరంలో ఐకియా స్టోర్‌లో జాత్యంహాకార వివక్ష జరిగిందన్న వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఈ చర్య భయంకరమైందని, ఆమోద యోగ్యం కాదన్నారు. దయచేసి క్షమాపణను కోరాలంటూ మంత్రి సూచించారు. తమ స్టోర్‌కి వచ్చిన కస్టమర్లతో ఎలా ఉండాలి, వారితో ఎలా ప్రవర్తించాలన్న విషయం లో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఐకియా స్టోర్ పద్ధతిని మార్చుకుంటే మంచిదంటూ ట్వీట్ చేశారు. అయితే ఐకియా స్టోర్‌లో జాత్యహాంకార వివక్ష ఎదుర్కొంటున్నట్లుగా ఓ వ్యక్తి ట్వీట్ చేయడం తీవ్ర కలకలం రేపుతుంది.

నితన్ సేతిన ప్రొఫైల్ పేరుతో ఉన్న ఓ ట్విట్టర్ యూజర్ తమపై జరిగిన జాతి వివక్షను వివరించారు. తన భార్య కొనుగోలు చేసిన వస్తువులను సిబ్బంది తనిఖీ చేశారన్నారు. అంతకుముందు, ఆ తరువాత కొను గోలు చేసిన కస్టమర్లను మాత్రం తనిఖీ చేయలేదన్నారు. దీనికి కారణం కేవలం జాతి వివక్ష అన్నారు. సూపర్‌వైజర్ సిబ్బంది కూడా తమకు మద్దతు తెలిపారు. ఇంటర్నేష నల్ స్టోర్ తన బుద్ది చూపించుకుందన్నారు. దీనికితోడు రేసిజం అనే హాష్‌టాగ్‌ను జోడించారు. ఐకియా స్టోర్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాగా మరో ట్విట్టర్లలో మంత్రి కెటిఆర్ స్పందించారు. జార్ఖండ్‌లోని దమ్కాలో ఓ 12 సంవత్సరాల క్రితం పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనపై మాట్లాడుతూ బాలికను హత్య చేసిన అత్యంతక్రూరమైన క్రిమినల్ షారూఖ్‌కు ఈ సమాజంలో స్థానం లేద న్నారు. ఆ నేరగాడిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు. ఐపిసి, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, జువైనల్ చట్టాలను మార్చాల్సి న అవసరం ఉందన్నారు. ఇలాంటి నింది తులకు కఠినమైన శిక్షలు విధించాలన్నారు. నిందితులు బయటకు రాకుండా చూడాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బలమైన చట్టాలు అవసరం లేదన్నారు.

# సంగారెడ్డి కలెక్టరేట్‌లో రైతు ఆత్మహత్యాయత్నం

**తన భూమిని డబుల్ బెడ్‌లకు లాక్కున్నారు**

**అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఒక రైతు ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జిల్లాలో సంచలనం కలిగిం చింది. ప్రభుత్వం తనకు కేటాయించిన భూమిని డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణం కొరకు అంటూ లాకొవ్వడంతో చేసేదిలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు రైతు పేర్కొనడం గమనార్హం. రైతు సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జిల్లాలో సంచలనం కలిగించింది. సోమవారం ఎప్పటిలాగే కలెక్టర్ కార్యాలయంలో ప్రజవాణిని నిర్వహించారు.

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం బొర్పట్ల గ్రామానికి చెందిన జక్క మల్లేషం ప్రజావాణికి హాజరై అధికారులముందే తమవెంట తెచ్చుకున్న కిరోసిన్‌ను తనఒంటిపై పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, అక్కడే ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఇతర సిబ్బంది అప్రమత్తమై వెంటనే జక్క మల్లేశంపై నీళ్ళుపోసి దుర్ఘటన జరగకుండా అడ్డుకున్నారు. అనంతరం తన సమస్యను అధికారులకు వివరిస్తూ తన తండ్రి పుండరీకం కు ప్రభుత్వం బోర్పట్ల గ్రామపరిధిలోని 379/293 సర్వేనెంబర్‌లో ఒక ఎకరం భూమి కేటాయించారని అన్నారు. తన తండ్రి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటే ఒక ఎకరం భూమి కేటాయించిందని అన్నారు. తనభూమిని ఇటీవల గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కొరకు అంటూ గ్రామానికి చెందిన హత్నూర సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి లాక్కున్నడని మల్లేశం ఆరోపించాడు.

తన భూమి తనకు ఇవ్వాలని తనకు అన్యాయం చేయవద్దంటూ హత్నూర తాహసిల్దార్‌కు, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందజేశానని, తన సమస్యను ఎవరు పట్టించుకోవడం లేదని, గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ తనభూమిని లాకున్నేలా అధికారులకు ప్రోత్సహించడని జక్క మల్లేశం ఆరోపించారు. తనను హత్నూర పోలీస్ స్టేషన్‌లో కూర్చొబెట్టారని, బెదిరింపులకు గురిచేశాడని ఆయన ఆరోపించారు.

దుర్గారెడ్డి ఇతరులకు భూములను కేటాయించి, తనభూమిని లాక్కున్నడని ఆయన ఆరోపించాడు. అధికారులు అతనికే మద్దుతు పలికరాని, తనకు న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. గౌడ సంఘం వారి నుంచి దుర్గారెడ్డి 25 లక్షలు తీసుకొని వారికి భూమి కేటాయించడని జక్క మల్లేశం ఆరోపించాడు. ఎక్కడికి వెళ్ళిన అధికారులు తనసమస్యకు పరిష్కారం చూపడంలేదని, ఆత్మహత్యనే పరిష్కరమార్గమని ఆత్మహత్యకు పాల్పడ్డనని ఆయన అధికారులకు వివరించాడు. ఇప్పటికైన అధికారులు తనకు న్యాయం చేసి తన భూమిని తనకు కేటాయించాలని అధికారులను వేడుకున్నాడు.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు మల్లేశంపై నీళ్లుపోస్తున్న సిబ్బంది



## సిపిఐ ఎపి కార్యదర్శిగా మళ్లీ రామకృష్ణ

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఐ ఎపి రాష్ట్ర సమితి కార్యదర్శిగా వరుసగా మూడవ సారి మాజీ ఎంఎల ఏ రామకృష్ణ ఎన్నికయ్యారు. విశాఖలో జరిగిన 27వ సీపీఐ రాష్ట్ర సభల్లో ఈ ఎన్నిక జరిగింది, సీపీఐ రాష్ట్ర సమితి ఈ విష యాన్ని ఒక ప్రకటనలో తెలిపింది. ఏపీ సీపీఐ సహాయ కార్యదర్శులుగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా మరో పర్యాయం ఎన్నికయిన సందర్భంలో రామకృష్ణ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతి రేక విధానాలను అనుసరి స్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైంద న్నారు. కేంద్రం మేడలు వంచుతామన్న జగన్ ఢిల్లీలో తలవంచారన్నారు.

## హరికృష్ణకు నివాళులు అర్పించిన చంద్రబాబు, నారా లోకేశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు29:** మాజీ మంత్రి, మాజీ ఎంపీ నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు నివాళి అర్పిం చారు. ఆయనతో తమకున్న సాన్నిహి త్యాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, నారా లోకేశ్ కూడా హరికృష్ణకు నివాళి అర్పించారు. మంచితనానికి, అప్యాయతకు రూపమిస్తే అది నందమూరి హరికృష్ణ అని చంద్రబాబు కొనియాడారు. ఆ సౌజన్య మూర్తి స్మృతికి నివాళులు అర్పిస్తున్నానని ట్వీట్ చేశారు. ముక్కుసూటితనం మామ య్య నైజమని నారా లోకేశ్ అన్నారు. హరి మామయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పులస అత్యధిక ధర రూ. 23వేలు

### మత్స్యకారుల వలలో చిక్కిన వైనం



**యానాం, ఆగస్టు 29, కాకినాడ ప్రభాతవార్త బ్యూరో:** యానాం నియోజకవర్గం యానాంలో ఈ ఏడాది పులస అత్యధర పలికింది. సుమారు రూ.23వేల ధరకు పలకడంతో మత్స్యకారుడు ఆనందం వ్యక్తం చేశారు. గౌతమీ గోదావరిలో 2కిలోల బరువు గల పులస మత్స్యకారుల వలకు చిక్కింది. దీనికి స్థానిక రాజీవ్ రివర్ బీచ్ వద్ద జరిగిన వేలం పాటలో రూ.22వేలకు ధర పలికింది. పోనుమండ భద్రం అనే మత్స్యకారుడు దీనిని దక్కించుకున్నారు. దీనిని మార్కెట్లో అమ్మగా రూ.23వేలకు కొత్తపల్లికి చెందిన వెంకటేశ్వరరావు కొనుగోలు చేశాడు.



## తెలంగాణలో సంక్షేమపథకాలే శ్రీరామరక్ష

**తిరుమల,ఆగస్టు 29ప్రభాత వార్తప్రతినిధి:** తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలే ప్రభుత్వానికి శ్రీరామరక్షఅని ఖమ్మం ఎమ్మెల్యే రాములనాయక్ అన్నారు. తెలంగాణాప్రజలు రాష్ట్రంలో ప్రభుత్వం పనితీరుపట్ల సంతోషంగా వున్నార న్నారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధి కారులు వెంకన్న తీర్థప్రసాదాలు అందజేశారు.

# నల్సార్ ఒబిసిరిజర్వేషన్లలో విద్యార్థులకు అన్యాయం

### చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ కమిషన్‌కు జాతీయ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘాల ఫెడరేషన్ వినతి

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గల జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం నల్సార్‌లో ఓబీసీలకు అమలు చేయాల్సిన 27 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయకుండా తగ్గించడంపై జాతీయ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఓబీసీలకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌కు ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిజి కరుణానిధి సోమవారం వినతిప్రతం సమర్పించారు. ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి అధ్వర్యంలో ప్రతినిధి బృందం రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు కె కిషోర్‌గౌడ్, సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద పటేల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఓబీసీ రిజర్వేషన్ల అమలులో ఎలా అన్యాయం జరుగుతుందో కమిషన్‌కు వివరించారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బీసీ జాబితాలో ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూప్‌లకు 29 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చట్టం తీసుకొచ్చిన దరిమిలా ప్రస్తుతం ఆ శాతం అమలు చేస్తున్నారని తెలిపారు. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కరుణానిధి దన్యవాదాలు తెలిపారు. జాతీయస్థాయిలో అమలులో ఉన్న ఓబీసీ రిజర్వేషన్‌లు 27 శాతం పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వలన ఓబీసీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై చర్యలు చేపట్టాలని కమిషన్‌ను కోరారు.

# బూర్గంపహాడ్‌లో సంపూర్ణ బంద్ విజయవంతం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలాన్ని ముంపు మండలంగా ప్రకటించాలని కోరుతూ మండల ప్రజలంతా ఏకమై చేస్తున్న నిరసన దీక్షలు సోమవారం కొత్తపుంతలు తొక్కాయి. కులమతాలకు అతీతంగా వయో భేదం లేకుండా అందరూ సమస్య పరిష్కారానికై బూర్గంపహాడ్ మండల బంద్‌కు ఇచ్చిన పిలుపు విజయవంతమైంది.

ప్రజలంతా ఏకతాటిపై సమస్య పరిష్కారానికి ఉద్యమిస్తే ఫలితం ఎలా ఉంటుందో సోమవారం వారు నిర్వహిం చిన బంద్‌ను చూస్తే ప్రతిఒక్కరికి అర్థమవుతుంది. దీక్షలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి నియోజకవర్గ నాయకులు బట్టా విజయ గాంధీ, నాయకురాలు బర్ల నాగమణి, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు భయ్యా రాము సత్యనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీను, మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు, ముదిగొండ బాలకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు చుక్కపల్లి బాలాజీ, బిజెపీ కిసాన్ రాష్ట్ర నాయకులు ఏనుగుల



వెంకటరెడ్డి, న్యూసెంచరీ విద్యాసంస్థల అధినేత లైక్ ఆశిక్, రాజు, ఏఐవైఎఫ్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, హుజూర్ ఆటోయూనియన్ నాయకులు కన్నా శ్రీను, గద్దల వీరయ్య, భాస్కర్, భజన సతీష్, మున్నా, మహమ్మాద్ బాబా, ఎడారి రాంబాబు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బాచి, దాసరి సాంబ, భూపల్లి నరసిం హారావు, చెక్కం సుబ్రహ్మణం, రాయుడు, వెంకటేశ్వర్లు, కేసుపాక రామకృష్ణ, తోకల రవిప్రసాద్, రామ తులసి, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ యూనివర్సిటీపై ఎన్‌హెచ్ఆర్‌సిలో ఫిర్యాదు: కేసు నమోదు

### తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల ప్రాంతంలో అనుమతులు లేకుండా గురునానక్ యూనివర్సిటీ పేరుతో 125 కోర్సులు అంటూ ప్రచారం చేస్తున్నారని.. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఆర్‌సికి ఫిర్యాదు చేసినట్టు తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ తెలిపారు. గురునానక్ యూనివర్సిటీ యూజీసీ-1956 మరియు ప్రైవేటు యూనివర్సిటీ యాక్ట్-2018 జీవో ఎంఎస్ నంబర్ 26లో పొందుపరచిన నిబంధనల్లో కనీసం 30 శాతం కూడా అమలు చేయడం లేదన్నారు. అంతే కాకుండా అనుమతులు లేకుండా రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ప్రచారాలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులను తప్పుదోవపట్టించే విధంగా ప్రచారం చేస్తున్నారని.. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు చేసినట్టు సంతోష్ తెలిపారు. స్పందించిన ఎన్‌హెచ్ఆర్‌సీ సదరు యూనివర్సిటీపై కేసు నమోదు చేసినట్టు తమకు సమాచారం ఇచ్చిందని తెలిపారు. కేసు నంబర్ 2139/36/9/2022 అని సంతోష్ కుమార్ తెలిపారు.

# వైద్యులే కాంగ్రెస్‌కు చికిత్సచేయాలి

### అయితే ఇపుడు కాంపౌండర్లు చికిత్సలుచేస్తున్నారు
### కాంగ్రెస్ పార్టీపై మాజీ నేత గులాం నబీ ఛలోక్తులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** సమస్యలతో సతమతం అవుతున్న కాంగ్రెస్ పార్టీకి వైద్యులు చికిత్సలు అందించాల్సి ఉందని, మందులు వైద్యు లే ఇవ్వాల్సి ఉంటే ప్రస్తుతం ఆపార్టీకి కాంపౌండర్లు చికిత్స చేస్తున్నారని పార్టీకి రాజీనామాచేసిన మాజీ నేత గులాంనబీ ఆజాద్‌ఎద్దేవాచేసారు. ఢిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తమ మాజీ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి రాజకీయాలపట్ల ఆసక్తిలేదని, అత్యున్నత నాయకత్వం సమస్యలను పరిష్కరించి పార్టీని గాడిలో పెట్టే ఆసక్తితో లేదన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్‌కు మంచి జరగాలనే కోరుకుంటున్నానని, అయితే పార్టీకి మంచి వైద్యుల్లాంటివారు మందులు ఇవ్వాల్సి ఉండగా ఆపార్టీకి ఇపుడు కాంపౌండర్లు చికిత్సలుచేస్తున్నారని, అదే పార్టీ దౌర్భాగ్యమని పేర్కొన్నారు. ఇపుడు పార్టీకి స్పెషలిస్టుల చికిత్స అవసరమని చమత్కరించారు. ఇపుడు ఇలాంటి వారినే పార్టీ నాయకత్వం సమర్థిస్తోందని, వారంతా ఇపుడు పార్టీని సమైక్య పరచడం మాని పార్టీని వీడివెళ్లేవారినిప్రోత్సహిస్తున్నారన్నారు. పార్టీనాయకత్వానికి పరిస్థితిని చక్కబెట్టే సమయం కూడా లేదని, రాష్ట్రాల్లో ఇచ్చిన నాయకత్వం వల్ల ఇపుడు పార్టీనుంచి నిష్క్రమిస్తున్నవారే ఎక్కువ మంది ఉన్నారన్నారు. రాహుల్‌గాంధీపై విమర్శలను ఎక్కుపెట్టిన ఆజాద్ ఆయనకు రాజకీయాలపై ఆసక్తి లేనేలేదని, మేమంతా ఆతడిని నాయకుడిగా మార్చాలని చూసామని, ఇందుకు సంబంధించి ఎన్నోసార్లు గట్టి కృషిజరిగిందని కూడా గుర్తుచేసారు. తానుబిజెపిలో చేరుతున్నట్లు వచ్చిన ప్రచా రాన్ని ఖండించారు. తాను సొంతంగా పార్టీని ఏర్పాటుచేస్తానని, జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు ఏరోజయినా ప్రకటించే అవకాశం ఉందని అందుకే తాను కొత్తపార్టీని స్థాపించదలిచినట్లు చెప్పారు. జమ్ముకాశ్మీర్ రాజకీయాల్లో బిజెపి తనకు ఎంతమాత్రం సాయం చేయలేదని బిజెపికి ప్రత్యేక నియోజకవర్గం ఉందని, ఎవరైతే విషప్రచారంచేస్తున్నారో వారే బిజెపి చేతుల్లో ఉన్నారని, కాంగ్రెస్



పార్టీ ఇపుడు ఈప్రచారం తనపై చేస్తోందని దుయ్యబట్టారు. గుమస్తా పనులుచేసే కాంగ్రెస్ నాయకులు ఇపుడు పార్టీ సీనియర్లపై కట్టుకథలు అల్లుతున్నారని విమర్శించారు. తనకు జరిగిన రాజ్యసభ వీడ్కోలుసభలో నరేంద్రమోడీచేసిన ప్రసంగాన్ని కొందరు కాంగ్రెస్ నిరక్షరాస్యులు పక్కదారిపట్టించారని ఆరోపించారు.

# వచ్చేది రైతు సంక్షేమ సర్కార్

≫ ప్రారంభించిన అనంతరం సిఎం కెసిఆర్ బహిరంగ సభలో మాట్లాడారు. గోల్‌మాల్ ప్రధాని చెప్పేవన్నీ అబద్దాలేనంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో బిజెపిని పారద్రోలి రైతు ప్రభుత్వం రాబోతోంది. దేశంలో రైతులు సాగుకు వాడే విద్యుత్ కేవలం 20.8శాతమే. దీనికి అయ్యే ఖర్చు రూ.1.45 లక్షల కోట్లు మాత్రమే. ఇది కార్పొరేట్ దొంగలకు దోచిపెట్టినంత సొమ్ము కూడా కాదు, మోటార్లకు మీటర్లు పెట్టాలన్న మోదీకే మీటర్ పెట్టాలి. జాతీయ రాజకీయాల్లోకి రావాలని రైతు సంఘాల నేతలు కోరుతున్నారు. మీటర్లు లేని విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు. ఎన్‌పిఏల పేరుతో రూ.12లక్షల కోట్లు దోచి పెట్టారు. రైతులకు ఇవ్వడానికి మాత్రం కేంద్రానికి చేతులు రావడం లేదు. సింగరేణి ప్రైవేటీకరణ కుట్రను భగ్నం చేయాలి. బిజెపి ముక్త్ భారత్ కోసం అందరూ సన్నద్ధం కావాలి' అని కెసిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతుల ధాన్యం కేంద్రం కొనదని, ఇదేమంటే చెప్పదని, తెలివి తక్కువ కేంద్ర ప్రభుత్వం వల్ల బియ్యం, గోధుమలు కూడా మనం దిగుమతి చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రూపాయి విలువ పూర్తిగా పతనమైందని, దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించిందని, మోసపోతే మనం గోసపడుతామని, దయచేసి అందరూ ఆలోచించాలని ప్రజలను కోరారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే.. ఈ రోజు మనం పెద్దపల్లి జిల్లాను ఏర్పాటు చేసుకోవడమే కాదు, అద్భుతమైన కలెక్టరేట్ కట్టుకున్నామని, పేదలు, రైతుల కోసం మనం కలలో కూడా ఊహించనటువంటి మంచి పథకాలు అమలు చేసుకుంటున్నామని తెలిపారు. ఉద్యమ సమయంలో నేను అనేకసార్లు పెద్దపల్లికి వచ్చిన, ఈ రోజు సింగరేణిలో వేల మందికి డిపెండెంట్ ఉద్యోగాలు వస్తున్నాయని, కార్మికులకు దేశంలోనే అత్యధికంగా బోనస్ ఇచ్చుకుంటున్నామన్నారు. కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేసుకున్నామని, ఈ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నదని, నిన్నటి వరకూ 26 రాష్ట్రాల రైతులతో కూర్చున్నామని ఇక్కడ ఉన్న రైతు పతకాలేవీ మాకు లేవు అన్నారు వాళ్లు, నన్ను జాతీయ రాజకీయాల్లోకి రావాలని కోరిండ్రు, పోదామా జాతీయ రాజకీయాలకు అని ప్రజలను అడిగారు. గుజరాత్ మోడల్ అని అధికారంలోకి వచ్చి, ప్రజల్ని గోస పెడుతున్నారని, గాంధీ పుట్టిన రాష్ట్రం గుజరాత్‌లో మద్యపాన నిషేధం చేసామన్నారని, కానీ అక్కడ కల్తీ మద్యంతో 70 మందికి పైగా చనిపోయారని తెలిపారు. గుజరాత్‌లో 24 గంటల కరెంటు రాదని, పేదలకు ఆరోగ్య పథకాలు ఇవ్వరని చెప్పారు. కూలగొట్టడం అల్కటి పని, కానీ కట్టడం అనేది ఎంతో కష్టమైన పని అని, మతం పేరుతో కొట్లాడుండ్రి అని దొంగలు చెబుతున్నరు. విందామా? మన కాల్వల్లో నీళ్ల పారాలన్నా, మతం మంటల్లో నెత్తురు పారాల్నా ఈ దొంగల బారిన పడితే ఎలా? చాలా ప్రమాదం ఉన్నది ఇప్పుడు అని పేర్కొన్నారు. నేను చెప్పే మాటల్లో వాస్తవం ఉన్నదని, అందుకే వాన చినుకులు పడుతున్నాయని అన్నారు. గోల్‌మాల్ ప్రధాని చెప్పేదంతా అబద్దమని, శ్రీలంకలో ప్రధాని తన దోస్తులకు కాంట్రాక్టులిస్తే అక్కడి ప్రజలు ఇండియన్ పిఎం మోడీ గోబ్యాక్ అని నినాదాలిచ్చారని చెప్పారు.

దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రైతులకు ఉచితంగా మీటర్లు లేకుండా 24 గంటల కరెంట్ సరఫరా దేశంలో ఏ రాష్ట్రంలో లేదని, ఈ విషయంలో దేశంలోని రైతాంగాన్ని ఆదుకోవడానికి జాతీయ స్థాయిలో రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేసి సంక్షేమ పరిపాలనను అందించాలని దేశ వ్యాప్తంగా ఉన్న రైతు సంఘాల నాయకులు వేడుకుంటున్నారని తెలిపారు. దేశంలోని వ్యవసాయానికి ఒక సంవత్సరానికి ఉచితంగా కరెంట్ ఇస్తే దేశ విద్యుత్ ఉత్పత్తిలో 20.8శాతం కరెంట్ వాడుతారని తెలిపారు. ఈ లెక్కన దేశంలో రైతాంగమంతా ఉచితంగా కరెంట్ వాడితే సంవత్సరానికి 1 లక్షా 45వేల కోట్ల రూపాయలు మాత్రమే ఆయా ప్రభుత్వాలపై అదనపు భారం పడుతుందని కెసిఆర్ తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజాపా నాయకులు దేశ సంపదను దోచి కార్పొరేట్ సంస్థలకు ప్రతి ఏడు లక్షల కోట్లు దారాదత్తం చేస్తున్నారని, ఈ బిజెపి నే తలు కార్పొరేట్ సంస్థలకు ఇప్పటి వరకు 12లక్షల కోట్ల రూపాయలు దోచి ప ఎట్టారని గుర్తు చేశారు. దాదాపు 60 సంవత్సరాలు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలకు పాల్పడే దోపిడీ వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తమ రాజ్యాధికారం కోసం, ఆత్మగౌరవంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని మాట్లాడితే గుజరాత్ మోడల్ చెబుతారని, గుజరాత్‌లో ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలు ఉన్నాయా అని కెసిఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం గడిచిన ఎనిమిది సంవత్సరాల కాలంలో. ఎంతో ప్రగతి సాధించిందని, అనేక ఉదాహరణలను చూపించారు. కెసిఆర్ ప్రసంగం 15 నిమిషాలలో ముగించినప్పటికీ జాతీయ రాజకీయాలపై ఎక్కువగా వివరించారు. గుజరాత్‌లో పేద వర్గాలకు రూ.2వేల పెన్షన్ ఇవ్వరని, ఆ దొంగల బూట్లు మోసే దొంగలే తెలంగాణలో కనపడుతున్నారని, మన ఆత్మగౌరవంతో ఉందామా? ఢిల్లీకి గులాములవుదామా? ప్రతి ఒక్కరు ఈ విషయం ఆలోచించాలని కోరారు.

# విస్తరిస్తున్న లంపీస్కిన్

### ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాటికి తెలంగాణలో 15 రోజుల క్వారంటైన్

### వైరస్‌పై తెలంగాణలో అప్రమత్తం
### 9 రాష్ట్రాల పశురవాణాపై కేంద్రం నిషేధం

**హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా లంపీస్కిన్ వైరస్ విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. అంతేకాకుండా లంపీస్కిన్ వైరస్ విజృంభిస్తున్న తొమ్మిది రాష్ట్రాల నుండి జరిగే పశు రవాణాపై నిషేధం విధించింది. లంపీస్కిన్ వైరస్ పట్ల జాగరూకతో వ్యవహరించాలని, వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. దేశ వ్యాప్తం గా ఇప్పటికే ఈ వైరస్ సోకి 27 వేల పశువులు చనిపో యాయని, ఇంకా విస్తరిస్తున్నందున రాష్ట్రాల మధ్య రవాణాపై దృష్టి పెట్టాలని కేంద్రం హెచ్చరించింది. ఈ వ్యాధి తీవ్రంగా ఉన్న ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, హరియాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుండి దేశంలోని ఇతర ప్రాంతాలకు పశువులను తీసుకెళ్లడంపై పూర్తిగా నిషేధం విధించిట్లు వెల్లడించింది. **తెలంగాణలో ముందస్తు చర్యలు :** లంపీస్కిన్ వైరస్‌పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఈ వైరస్ సోకుండా ముందుగానే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధికారులకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల నుండి ఏ పశువులను తెలంగాణలోకి తీసుకొచ్చినా సరిహద్దుల్లోనే వాటిని అడ్డుకుని అక్కడే 15 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉంచాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇటీవల కొత్తగా వచ్చిన, వస్తున్న పశువుల వివరాలను సేకరించాలని, వాటిని క్వారంటైన్ చేయాలని తెలిపింది. మరోపక్క లంపీస్కిన్ వ్యాధిని నియంత్రించేందుకు అవసరమైన వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచింది. ఇందులో భాగంగా 20 లక్షల వ్యాక్సిన్ దోసులను నిల్వ ఉంచింది. అంతే కాకుండా ఇతర రాష్ట్రాలకు 35లక్షల దోసులు పంపిణీచేసినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు వెల్లడించారు. పక్షం రోజుల్లో మరో 40 లక్షలవ్యాక్సిన్ దోసులను ఉత్పత్తి చేసేయనున్నట్లు తెలిపారు. కాగా ఈ వ్యాధి సోకిన పశువులకు చర్మంపై పెద్ద పెద్ద కురుపులు, దద్దురుల వస్తాయని పేర్కొన్నారు. వీటిపై వాలే దోమలు, ఈగలు అక్కడి నుండి వైరస్‌ను ఇతర పశువులకు వ్యాప్తి చేస్తుంటాయని చెప్పారు. పశువు శరీరలోపలి భాగాల కు వ్యాధివిస్తరించి క్రమంగా చనిపోతాయని అధికారులు అం టున్నారు. దీన్నిదృష్టిలో ఉంచుకుని ఈ వైరస్‌ను నియంత్రిం చేందుకు తెలంగాణలో వ్యాక్సిన్ ఇస్తున్నట్లు తెలిపారు.

# ఇబ్రహీంపట్నం ఘటనపై విచారణ

### వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
### మృతి చెందిన కుటుంబాలకు రూ. 5 లక్షల నష్టపరిహారం
### ఆదేశాలు జారీ చేసిన పబ్లిక్‌హెల్త్ డైరక్టర్

**హైదరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విఫలమై ఇద్దరు మహిళలు మరణించిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. వారం రోజుల్లో నివేదికను ఇవ్వాలని ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న ఇబ్రహీంపట్నంలోని సివిల్ ఆసుపత్రిలో 34 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసినట్టు తెలిపారు. వారిలో 30 మంది డిశ్చార్జ్ చేయగా వారి ఆరోగ్యం స్థిరంగా ఉందన్నారు. మరో నలుగురి ఆరోగ్యం బాగాలేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో చేరారని.. అందులో నర్సాయిపల్లికి చెందిన ఎన్ మమత, లింగంపల్లికి చెందిన ఎం సుష్మ అనే 22 సంవత్సరాల మహిళలు మృతి చెందారని తెలిపారు. మరో ఇద్దరికి చికిత్స కొనసాగుతుందని హెల్త్‌డైరక్టర్ తెలిపారు. ఘటనపై విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. మరణించిన వారికి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని.. మరణిం చిన వారి కుటుంబంలోని పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువును కొనసాగింప చేయనున్నట్టు తెలిపారు.

## విజయ డెయిరీ పాల సేకరణ ధర పెంపు

### లీటరుకు రూ.2.71 నుండి రూ.5 వరకూ పెంపు

**హైదరాబాద్, అగస్టు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో సేకరి స్తున్న పాల ధరలను పెంచుతూ విజయ డెయిరీ నిర్ణయం తీసుకుంది. గేదె, ఆవు పాల ధరలపై వెన్న శాతం ప్రకారం ధరలు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గేదె పాలకు లీటరుకు 2.71 రూపాయలు, ఆవు పాలకు 5 రూపాయల చొప్పున పెంచినట్లు విజయ డెయిరీ అధికారులు సోమవారం తెలి పారు. గేదె పాలు లీటరు ధర 46.69 రూపాయలు ఉం డగా దాన్ని 49.40 రూపాయలకు పెంచింది. అలాగే ఆవు పాల ధరను లీటరు ప్రస్తుతం 33.75 రూపాయలు ఉండగా, దాన్ని 38.75 రూపాయలకు పెంచింది.

**ఉత్పత్తి వ్యయం పెరిగిన దృష్ట్యా పాల సేకరణ ధర పెంపు: మంత్రి శ్రీనివాసయాదవ్:** క్షేత్ర స్థాయిలో ఉత్పత్తి వ్యయం పెరుగుతున్న నేపథ్యంలో విజయ డెయిరీ పాల సేకరణ ధరలను పెంచినట్లు పశు సంవర్ధక శాఖ మంత్రి టి శ్రీనివాస యాదవ్ తెలిపారు. రాజేంద్రనగర్‌లో సోమవారం పాడి రైతుల అవగాహన సదస్సులో మాట్లా డుతూ పాడి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని విధాలుగాను అండగా ఉంటామన్నారు.



ఎపి సిఎం సమక్షంలో వైస్సార్సీపీలో చేరిన టిడిపి నేత గంజి చిరంజీవి

## వైఎస్సార్సీలో చేరిన టిడిపి నేత చిరంజీవి

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీలో బిసి నాయకునిగా క్రియాశీల కంగా పనిచేసిన గంజి చిరంజీవి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిఎం వ్యక్తిగత కార్యాల యంలో గంజి చిరంజీవికి సిఎం జగన్ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. గంజి చిరంజీవి వంటి బిసి నాయకుడు తమ ప్రభుత్వ విధానాలు నచ్చి పార్టీలో రావడం మంచి పరిణా మమని సిఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యా నించారు. నియోజకవర్గం పార్టీ పటిష్టతకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేందుకు కృషి చేయాలని సూచిం చారు. నాయకులంతా సమన్వయంతో ముందడు గులు వేయాలన్నారు. అనంతరం మీడియాతో గంజి చిరంజీవి మాట్లాడుతూ రాష్ట్రంలో బిసీ సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలు అపూర్వమన్నారు. రాజకీయాల ˆతీతంగా ప్రతి ఒక్కరి అందే విధంగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి జగన్‌కు బిసీ, ఎస్సీ. ఎస్టీ, మైనార్టీలు తమ హృదయాల్లో చెరగని స్థానాన్ని ఇస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో 12 ఓట్లతో తాను ఎంఎల్‌ఏగా పోటీ చేసి అపజయం పాలయ్యానన్నారు. సీఎం జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను చూసి, ప్రభావితుడను అయ్యానన్నారు. బిసి వర్గాలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలనే ఉద్దేశంతో వైకాంగ్రెస్‌లో చేరానన్నారు. రాబోయే రోజుల్లో అధిష్టానం ఎటు వంటి ఆదేశాలు ఇచ్చినా ,ఎలా విని యోగించుకున్నా అంకిత భావంతో పనిచేస్తానన్నారు.

## గోరంట్ల వ్యవహారంలో చర్యలు తీసుకోండి

### ఎపి సిఎస్‌కి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు 29:** హిందూపురం వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ గోరంట్ల మాధవ్ ఘటనపై రాష్ట్రపతి కార్యాలయం స్పందించింది. రాష్ట్రానికి చెందిన పలువురు మహిళా నేతలు ఇటీవల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసి అందజేసిన ఫిర్యాదును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపింది. ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. మాధవ్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యవహారంపై రాష్ట్రానికి చెందిన డిగ్నిటీ ఫర్ ఉమెన్ జెఎసి నేతలు ఇటీవల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్‌తో పాటు జాతీయ మహిళా కమిషన్, పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకి మహిళా నేతలు ఇచ్చిన ఫిర్యాదు విషయంలో ఆమె కార్యాలయం తాజాగా స్పందిం చింది. ఈనెల 23న మహిళా జేఏసీ నేతలంతా రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేశారని, ఆ కాపీని ఏపీ సిఎస్‌కు పంపి ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు లేఖలో పేర్కొంది. ఈ మేరకు మహిళా జేఏసీ కన్వీనర్ చెన్నుపాటి కీర్తికి సమాచారం ఇస్తూ రాష్ట్రపతి కార్యాలయం లేఖ పంపింది. గోరంట్ల మాధవ్ ఓ మహిళతో నగ్నంగా వీడియో కాల్‌లో మాట్లాడు తున్నట్లు వీడియో ఒకటి రాష్ట్రంలో ఇటీవల తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.

## అనుమతి లేకున్నా పందిళ్లలో వేడుకలు

### విజయవాడలో బిజెపి పదాధికారుల సమావేశం
### పాల్గొన్న జివిఎల్, కన్నా, సునీల్ దేవ్‌ధర్ తదితరులు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల మనోభావాలను దెబ్బతీసే రీతిలో ప్రభుత్వ పాలనావిధానాలుంటున్నాయని భారతీయ జనతాపార్టీ ఎపివిభాగం అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. వినాయక ఉత్సవాలకు ఫైర్, మైకు అనుమతలంటూ నిబంధనలను పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుం డానే వినాయక చవితి పందిళ్లు, మండపాల్లో పూజలు జరుపుకుంటామన్నారు. ఎవ్వరు అడ్డు వచ్చినా ఆగేది లేదన్నారు. ఎవ్వరి పండుగల నిర్వహణకు లేని అనుమతులు హిందువులకు ఎందకన్నారు. పోలవరం విషయంలో కేంద్రం తప్పులేదన్నారు. అంచనాలు పెరగడానికి, ప్రస్తుత. గత ప్రభు త్వాలు కారణమన్నారు. భారతీయ జనతాపార్టీ పదాధికారుల సమావేశం వీర్రాజు అధ్యక్షతన విజయవాడలో జరిగింది. సమావేశంలో ముందుగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతాపార్టీ నేతలు గిడుగు రామమ్మూర్తి పంతులు చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాంగ్రెస్ పార్టీ పాలన విధానాలు వివక్షతో కూడు కుని ఉన్నాయన్నారు. హిందువులు ఏ కార్యక్రమం చేపట్టినా వినాయకునికి పూజ చేస్తారన్నారు. అటు వంటి రాష్ట్రంలో వినాయక చవితి ఉత్సవాలపై జగన్ ప్రభుత్వం ఆంక్షలు విధించడం ఎంత వరకు సబబు అన్నారు. ఈ విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. గతంలో కోవిడ్ పేరు చెప్పి హిందువుల పండుగలకు ఆంక్షలు పెట్టిందని ఆరోపించారు. వినాయక చవితికి ఫైర్, విద్యుత్తు.. పోలీసు అనుమతులు తీసుకోవాలని స్వయంగా డీజీపీ ప్రకటించారన్నారు. వినాయక చవితి ఉత్స వాలపై తాను సిఎం జగన్‌కు లేఖ రాసాన న్నారు. దీనిపై సిఎం జగన్ ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. తమ పార్టీ నిర్వహించిన ఉద్యమాల కారణంగానే హిందు దేవాలయాలపై దాడులు ఆగా యన్నారు. తెలుగుదేశం హయంలో ఆలయాలు కూలకొడితే తాము కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వ్యతిరేకించామన్నారు. అప్పుడు మాజీ దేవాదా యశాఖ మంత్రి వెల్లంపల్లి తమ పాటు పోరాటంలో పాల్గొన్నారన్నారు. ఇప్పుడు అవన్ని మరిచి. వైకాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. రాజధాని అమరావతికి తమ ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తోందన్నారు.



## ఫ్యాన్స్‌కు బర్త్‌డే ట్రీట్

కింగ్ నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ఘోస్ట్.. తాజాగా విడుదలైన ట్రైలర్ 9మిలియన్ల వ్యూస్, 200 కె పైగా లైక్స్‌తో ఇప్పటికీ యూట్యూబ్‌లోట్రెండింగ్‌లోఉంది.. కాగా నాగార్జున పుట్టిన రోజును పురస్కరిం చుకుని నిర్మాతలు కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో తమహగనే చేతిలోపట్టుకుని కుర్చీలో కూర్చిని హైలీ ఇంటెన్స్ లుక్‌లోకన్పించారు నాగార్జున... సరికొత్త కాన్సెప్ట్‌తోయాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం నుంచి విడుదలచేసిన ఈ పోస్టర్ పర్ఫెక్ట్ బర్త్‌డే ట్రీట్‌గా నిలిచింది.. ఈచిత్రంలో తమహగనే అనేది నాగార్జున ఆయుధం. తమహగనే గ్లింప్స్‌కు కూడ భారీ స్పందన వచ్చిది. ఈచిత్రంలో నాగార్జున సరసన సోనాల్ చౌహాన్ హీరోయిన్‌గా నటిస్తోంది..నాగార్జున., సోనాల్ ఇద్దరూ ఇంటర్ పోల్ ఆఫీసర్లుగా కన్పించనున్నారు.. ఈచిత్రంలో గుల్‌పనాగ్, అనిఖా సురేంద్రన్ కూడ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై సునీల్‌నారంగ్‌తోకలిసి పుస్కుర్ రామ్మోహనరావు, .శరత్ మరార్ నిర్మిస్తున్నారు.. మార్క్‌కె రాబిన్ సంగీతం అందిస్తున్నారు.. భారీ అంచనాలున్న ఈచిత్రం దసరా కానుకగా అక్టోబర్5న థియేటర్లలోకి రాబోతోంది..

## 'అధర్వ' టైటిల్ లోగో, పోస్టర్

యంగ్‌హీరో కార్తీక్‌రాజు ప్రధాన పాత్రలోపెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్నచిత్రం అధర్వ... క్రైమ్‌థ్రిల్లర్‌మూవీగా డిఫరెంట్‌కాన్సెప్ట్‌ను టచ్ చేస్తూ రాబోతోంది.. ఈసినిమాకు మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. సుభాస్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. నూతలపాటి నరసింహం,అనసూయమ్మ సమర్పణలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో



ఏకకాలంలో ఈసినిమాను ఎంతోగ్రాండ్‌గా రూపొందిస్తున్నారు.. విజయ , ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోతాజాగా మాస్ మహారాజా రవితేజ చేతుల మీదుగా ఈసినిమా తెలుగు టైటిల్ లోగో, మోషన్ పోస్టర్ విడుదల చేశారు.. నేను నమ్మిన సత్యం వెతికే లక్ష్యం, దొరకాల్సిన సాక్ష్యం ఛేధించేందుకు ఈ కేసును వదిలిపెట్టను సార్.. అంటూ హీరో చెబుతున్న డైలాగ్స్ ఈ మోషన్ పోస్టర్‌లోహైలెట్‌గా అయ్యాయి.. ఇప్పటి వరకు వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ సినిమాలతో పోల్చుకుంటే ఈసినిమా డిఫరెంట్ అనుభూతి కలిగిస్తుందని తాజాగా వదిలిన మోషన్ పోస్టర్ స్పష్టం చేస్తోంది..ఈచిత్రంలో సిమ్రాన్ చౌదరి,ఐరా, అరవింద్ కృష్ణ, కబీన్ సింగ్ దుహాన్, కల్పిక గణేష్, గగన్ విహారి తదితరులు నటిస్తున్నారు.

## తల్లిగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అందాల చందమామ కాజల్ అగర్వాల్ ప్రస్తుతం మాతృత్వపు అనుభూతిని ఆస్వాదిస్తున్నారు. ఈమె సినిమాల్లోఎంత పాపులారిటీ సాధించుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.. గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకునానక వీరి ప్రేమకు గుర్తుగా అన్నట్టు ఈ ఏడాదిలోనే వీరికి నీల్ కిచ్లు జన్మించాడు.. తల్లిగా మారిన కాజల్ అగర్వాల్ చాలా మెచ్యూరిటీగా మాట్లాడటంతోపాటు తాను అమ్మను అయినందుకు అత్యంత సంతోషంగా ఉన్నాను అంటూ పేర్కొంది.ఎన్ని సూపర్ హిట్స్‌న దక్కినా కూడ పొందని ఆనందం ఇపుడు కాజల్ అగర్వాల్‌కు కలుగుతున్నట్టుగా ఆమె మాటలను బట్టి అర్థం అవుతోంది.. నేను నాబిడ్డను ఎత్తుకున్న సమయంలో నా బిడ్డను గుండెల మీద పడుకోబెట్టుకున్న సమయలో నేను ఆ తొమ్మిది నెలలు పడ్డ కష్టాలు , సవాళ్లు అన్ని కూడ కనుమరుగయ్యాయి.. అంతేకాకుండా నా బిడ్డతో నేను ఉన్న సమయంలో ఈ ప్రపంచమే కనుమరుగయ్యిందా అన్పిస్తోంది.. ఇలాం ఫీలింగ్స్‌ను కాజల్ ఇపుడు ఆ అనుభూతిని ఆస్వాదిస్తూ తన సంతోషాన్ని సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు షేర్ చేసుకుంటున్నారామె..

# ప్రేక్షకులకు గ్రేట్‌విజువల్ ట్రీట్

చియాన్ విక్రమ్‌హీరోగా దర్శకుడు ఆర్. అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలోతెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ కోబ్రా... ఆగస్టు 31న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ బ్యానర్‌పై, ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మించిన ఈచిత్రం తెలుగులో ఎన్వీ ప్రసాద్ ఎన్వీఆర్ సినిమా ద్వారా విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం యూనిట్ హైదరాబాద్‌లో మీట్ అండ్ గ్రేట్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఈసందర్భంగా చియాన్ విక్రమ్ మట్లాడారు.. ఈచిత్రాన్ని తెలుగులో తిరుపతి ప్రసాద్‌గారు లాంటి మంచి నిర్మాత విడుదల చేయటం ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.




### -'కోబ్రా' మీట్ అండ్‌గ్రీట్ ఈవెంట్‌లో విక్రమ్

నా సినిమా థియేటర్లలోకి వచ్చి మూడేళ్లు అయ్యిందని, ఈసినిమాతో మీ అందరినీ కలుసుకోవటం చాలా ఆనందంగా ఉందనానరు.. కోబ్రా విజువల్ ట్రీట్‌గా ఉంటుందన్నారు. అపరిచితుడు లాంటిసైకలాజికల్ థ్రిల్లరగా ఉంటుందన్నారు. యాక్షన్, రొమాన్స్, ఫ్యామిలీ, లవ్, ఎమోషన్స్ అన్ని ఎలిమెంట్‌స అన్ని అంతకు మించి ఉంటాయన్నారు. ఇందులోముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారని అన్నారు. ఈనెల 31న ప్రేక్షకులముందుకు రాబోతున్నామని తెలిపారు. ఎన్వీ ప్రసాద్ మాట్లాడూత, ఈ సినిమా కోసం రష్యాలో మైనస్ డిగ్రీల వద్ద కూడ చిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ఆగస్టు 31న వినాయక చవితి సందర్భంగా ఈసినిమా థియేటర్లలోకి వస్తుందన్నారు. ప్రేక్షకుల ఆశీర్వాదం ఈచిత్రానికి ఉండాలన్నారు. కార్యక్రమంలో వీడియో బైట్‌లో ఏఆర్‌రెహ్మాన్‌మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనిధి శెట్టి, మృణాళిని, మీనాక్షి తదితరులు మాట్లాడారు.

## అల్లు అర్జున్‌చే 'బ్రేక్ అవుట్' ట్రైలర్

అనిల్‌మోదుగ ఫిలిమ్స్ బ్యానర్‌పై దిగ్గజ హాస్యనటుడు బ్రహ్మానందం తనయుడు రాజా గౌతమ్‌ప్రధాన పాత్రలో సుబ్బుచెరుకూరి దర్శకత్వంలో అనిల్ మోదుగ నిర్మిస్తున్నచిత్రం. బ్రేక్ అవుట్.. బాలకృష్ణ కొండూరి, శ్రీనివాస్ నన్నియాకుల సహనిర్మాతలు. థ్రిల్లర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రం ట్రైలర్‌ను ఐకాన్‌స్టార్ అల్లుఅర్జున్ చేతులమీదుగా విడుదలైంది.. రెండు



నిముసాల నిడివి గల ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్‌లో ఈచిత్రం కథాంశాన్ని చాలా ఇంట్రెస్టింగ్‌గాచూపించారని అల్లు అర్జున్ యూనిట్‌ను అభినందించారు.. హీరో అనుకోని పరిస్థితిలో ఒంటరిగా ఒక గ్యారేజ్‌లో చిక్కుకుపోతాడు.. అతనికి మోనో ఫోబియా అనే మానసిక రుగ్మత ఉంటుంది. ఈఫోబియో ఉన్న వారికి ఒంటరిగా గడపటం అంటే తీవ్ర అందోళనకరంగా ఉంటుంది. గ్యారేజ్‌లో ఒంటరిగా చిక్కుకున్న హీరో అక్కిడి నుంచి బయటపడటానికి ఎలాంటి ప్రయత్నాలుచేశాడు? మోనో ఫోబియోతోహీరో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నడనేది ట్రైలర్‌లో బ్రిలియంట్‌గాప్రజెంట్ చేశారు. గౌతమ్ పెర్ఫామెన్స్ టెర్రిఫిక్‌గా ఉంది. అతని లుక్ ,మేకోవర్ ఆకట్టుకున్నాయి. సాంకేతికంగా ట్రైలర్ ఉన్నంతగా ఉంది. చిత్రం శీను, కిరీటి బాల కామేశ్వరి,ఆనంద చక్రపాణి ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## 'మార్క్ ఆంటోని' ఫస్ట్‌లుక్


వర్సటైల్ యాక్టర్ విశాల్ హీరోగా సరికొత్త గెటప్‌లోపవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న 33వ చిత్రం మార్క్ ఆంటోనీ, మినీ స్టూడియోస్ పతాకంపై రీతు వర్మ, సునీల్ వర్మ, అభినయ , వైజీఈ మహేంద్రన్, నిజగల్ రవి, కింగ్స్ నటీనటులుగా ఆదాఇక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఎస్.వినోద్‌కుమార్ నిర్మిస్తున్న చిత్రం పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.. దర్శకుడు ఎస్‌జెసూర్య ఈ సినిమాలో కీలకపాత్రలో నటిస్తున్నారు..
శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నఈచిత్రం తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. వర్సటైల్ హీరో విశాల్ బర్త్‌డే సందర్భంగామార్క్ ఆంటోనీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మార్క్ ఆంటోనీఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే హీరో విశాల్ చాలా రౌద్రంఆ షాట్ గన్ పట్టుకుని యుద్ధరంగంలో షూట్ చేస్తున్నటువంటి సరికొత్త గెటప్‌లోపవర్‌ఫుల్ పాత్రలో ఉన్నట్టు కన్పిస్తోంది..






## భారీ సెట్‌లో క్లైమాక్స్ ఫైట్

మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈచిత్రం రావణాసుర. యూనిక్‌యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని అభిషేక్ నామా అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ గ్రాండ స్కేల్‌లో నిర్మిస్తున్నాయి.. ఇందులోహీరో సుశాంత్ కీలక పాత్రలోనటిస్తున్నారు. అను ఇమ్మాన్యు యేల్ , మేఘా ఆకాష్ , ఫరియా అబ్దుల్లా , దక్షా నగార్కర్, పూజితా పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈచిత్రం కొత్త షూటింగ్ షెడ్యూల్‌హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. ప్రొడక్షన్ డిజైనర్ డిఆర్కే కిరణ్ పర్యవేక్షణలో నిర్మించిన 5 కోట్ల రూపాయల భారీసెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సన్నివేశాలనుచిత్రీకరిస్తున్నారు. స్టన్ శివ స్టైలిష్, డిఫరెంట్ యాక్షన్ బ్లాక్‌ను డిజైన్ చేశారు. ఈచిత్రంలోని యాక్షన్ సీక్వెన్సులు అభిమానులకు, ప్రేక్షకులకు కనులపండువగా ఉండబోతున్నాయి.. పోస్టర్‌లో రవితేజ లుక్‌కు భారీ స్పందన వచ్చింది.అలాగే సుశాంత్ స్క్రీన్ షేర్ చేసుకోవటం కూడ ఆసక్తికరంగా ఉంది.. సినిమాలో రవితేజ యాక్షన్‌తో కూడిన లాయర్ పాత్రనుపోషిస్తున్నారు.. రవితేజను మునుపెన్నడూ చూడని పాత్రలోప్రజెంట్ చేస్తున్నారు.



## ప్రేక్షకులు పక్కాగా ఎంజాయ్ చేస్తారు:



**ప్రతిష్టాత్మక పూర్ణోదయ క్రియేషన్స్ అధినేత ఏడిద నాగేశ్వరరావు మనుమరాలు శ్రీజ నిర్మాతగా, శ్రీజ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో నిర్మిస్తున్న యూత్‌ఫుల్‌కామెడీ ఎంటర్‌టైనర్ ఫస్ట్‌డే ఫస్ట్ షో.. అనుదీప్‌కెవి ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. శ్రీకాంత్‌రెడ్డి, సంచిత బషు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మిత్రవింద మూవీస్ సహ నిర్మాతగా వ్యవహరిసోతంది.. ఏడిది శ్రీరామ్ ఈచిత్రానిన సమర్పిస్తున్నారు. వంశీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ పుట్టంశెట్టి ద్వయం దర్శకత్వం వహిస్తున్నారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో సంచిత బషు మీడియాతోమాట్లాడారు**

**మీ నేపథ్యం గురించి చెప్పండి? ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
మాది బీహార్, నాకు చిన్నతనం నుంచి నటనఅంటే ఇష్టం.. టిక్‌టాక్‌లోనేనుచేసిన వీడియోలు చాలా జనాదరణ పొందాయి.. సోషల్‌మీడియా వేదికలుగా చేసిన రీల్స్‌కు కూడ మంచి గుర్తింపు వచ్చింది.నా వీడియోలు, చూసి దర్శకుడు అనుదీప్ గారు ఆడిషన్‌కు పిలిచారు.. అలాగే లుక్ టెస్ట్ చేశారు. కొన్ని రోజుల తర్వాత ఫస్ట్‌డే ఫస్ట్‌షో కోసం ఆయన నుంచి పిలుపొచ్చింది. నటిని కావాలని ఉండేది.. కానీ మొదటి సినిమాకే లీడ్‌రోల్ అవకాశం రావటం నిజంగా చాలా ఆనందంగా ఉంది..

**అనుదీప్ చిత్రాల్లో కామెడీ ప్రధానంగా ఉంటుంది.. తెలుగు కామెడీని ఎలా అర్థంచేసుకున్నారు?**
టిక్‌టాక్ వీడియోలు,నటనకు తేడా ఉంటుందని నాకు ముందే తెలుసు.. టిక్‌టాక్ వీడియోలో ఆడియోకి లిప్ సింక్ చేస్తాం..కానీ నటన వచ్చేసరికి వాయిస్,పెర్ఫామెన్స్ మనదేకావాలి.. షూటింగ్‌లో మొదటి రోజు చాలా టెన్షన్ పడ్డాను. అయితే దర్శకులు ప్రతి డైలాగ్, సీన్‌నుచక్కగా అర్థమయ్యేట్టు వివరించి చెప్పారు.. అలాగే బాషను ప్రాక్టీస్ ఏశా.. దీంతో నటన సులువైంది..

**తొలి చిత్రానికి ఇద్దరు దర్శకులతో పనిచేయటం ఎలా అన్పించింది?**
వంశీ, లక్ష్మీనారాయణ ఇద్దరూచాలా ఫ్రెండ్లీగా ఉంటారు. నన్నుచాలా ప్రోత్సహించారు.. మంచి సమన్వయంతో ఈసినిమానుచేవారు.. అలాగేశ్రీజ గారుకూడ నన్ను ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారు. ఎన్నో విలువైన సలహాలు, సూచనలు చేశారు.

**ఈ సినిమాలోమీ పాత్ర ఎలా ఉండబోతోంది?**
ఈచిత్రంలోలయ అనే పాత్రలోకన్పిస్తా.. 2000 కాలం అమ్మాయిని ..లయ పాత్రలోని పేర్లు, అమాయకత్వం ఉంటాయి.
లయ, పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ గారికి పెద్ద అభిమాని.. ఖుషి సినిమా ఫస్డ్‌డే ఫస్ట్ షో టిక్కెట్లు కావాలని తన బాయ్‌ఫ్రెండ్ ను కోరుతోంది..ఆ టిక్కెట్లు సంపాదించటం చుట్టూ ఈ కథ ఉంటుంది.. బీహార్‌లోకూడ హిందీలో డబ్‌చేసిన తెలుగు సినిమాలు చూస్తాం.. ఈసినిమా చేస్తున్నపుడే ఖుషీ చూశా.. నాకు చాలా నచ్చింది. అలాగే అనుదీప్ గారి జాతిరత్నాలు సినిమా కూడ చూశాను.. చాలా ఎంజాయ్ చేశాను..

**ఫస్ట్‌డే ఫస్ట్‌షో ఎలా ఉండబోతోంది?**
ఈచిత్రం హిలేరియస్ ఎంటర్‌టైనర్.. ఫుల్ లెంగ్త్‌కామెడీ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్‌చేస్తారు..ఇది నా తొలి చిత్రం. .ప్రేక్షకులు సపోర్ట్‌చేయాలని కోరుకుంటున్నాను..

**చదువును కొనసాగిస్తారా?**
మనం ఏరంగంలోఉన్నా చదువు చాలా ముఖ్యం. ఇంటర్ పూర్తయింది.. దీని తర్వాత డిగ్రీలో జాయిన్ అవుతా..

**ఎలాంటి సినిమాలు చేయాలని అనుకుంటున్నారు?**
కథ బావుండి నాకు నచ్చే పాత్రలు చేయాలని ఉంది.. పాజిటివ్ ఎనర్జీ ఇచ్చే సినిమాలుంటే ఇష్టం.

# అందానికి అతిమధురం



చర్మతత్వం ఎటువంటిదైనా అతి మధురం పొడితో వేసే ప్యాక్ ముఖాన్ని మెరుపులీనేలా చేస్తుంది. దీన్ని లికొరైస్ పౌడర్ అని కూడా పిలుస్తారు. యాంటీ ఆక్సిడెంట్లు, వ్యాధి నిరోధకశక్తిని పెంచే, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్న ఈ పౌడర్‌తో మొటిమలు, నల్లని మచ్చలు, పిగ్మెంటేషన్ వంటి సమస్యలను దూరం చేసుకోవచ్చు. దీని వినియోగించడం ఎలానో చూద్దాం..

**పచ్చిపాలతో...** చెంచా అతిమధురం పొడిలో కాసిన్ని పచ్చిపాలను కలిపి బాగా మిక్స్ చేయాలి. దీన్ని ముఖానికి పూత వేసుకునే ముందు తప్పనిసరిగా చర్మాన్ని శుభ్రం చేసుకోవాలి. తర్వాత ప్యాక్‌ను పావుగంట ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో కలిగితే చాలు. మోము తాజాగా మెరుస్తుంది. దీన్ని రోజూ వేసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**నిమ్మరసాన్ని చేర్చి..** చెంచా అతి మధురం పొడిలో మూడు చెంచాల నిమ్మరసం, చెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి పది నిమిషాలు ఆరనివ్వాలి. పొడి చర్మం ఉన్నవారు తడిపొడిగా ఉన్నప్పుడు నీటితో శుభ్రం చేసుకుంటే మంచిది. ఇలా వారానికి రెండు లేదా మూడుసార్లు చేస్తే ఫేస్ మాస్క్ క్లెనింగ్‌లా పనిచేసి, మురికినీ, మృత కణాలను తొలగిస్తుంది. ముఖాన్ని మృదువుగా మారుస్తుంది. ఇందులోని సుగుణాలు యాక్నే, మొటిమలు వాటి తాలూకు మచ్చల్ని తగ్గిస్తాయి.

**ముల్తానీ మట్టితో....** మూడు చెంచాల ముల్తానీ మట్టిలో కొద్దిగా అతి మధురం పొడిని వేసి గులాబీ నీటితో పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్ర మాన్ని ముఖానికి లేపనంలా రాసి పావుగంట ఆరనివ్వాలి. ఆపై చన్నీటితో శుభ్రం చేసుకుంటే చాలు. చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. ❑

# చూపులేకపోతేనేం.. గొంతుతో గుర్తింపు



ఆమెకు పుట్టుకతోనే చూపు లేదు. 'అయ్యో ! ఇలా అయితే మీ కూతురు జీవితాంతం మీ మీదే ఆధార పడాల్సి వస్తుందేమో? ! అని జాలి పడ్డారు బంధువులు. అలాగని ఈ మాటలకు ఆమె తల్లిదండ్రులు చిన్నబుచ్చుకోలేదు. అంధురాలైతేనేం.. తమ కూతురికి సంగీతమంటే ప్రాణమని పసిగట్టి అందులోనే ఆమెను ప్రోత్సహించారు. ఇలా తన తల్లి దండ్రులు తనపై ఉంచిన నమ్మకం, తన ఆత్మ విశ్వాసమే తనకు దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిపెట్టి ందంటోంది ఢిల్లీకి చెందిన రేషమ్ తల్వార్. చూపులేక పోయినా తన అద్భుతమైన గొంతుతో వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌గా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, గాయనిగా.. ఇలా బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తోంది. శారీరక లోపం మపలోని తపన అడ్డుకాదు అని నిరూపిస్తోన్న ఈ యంగ్ సెన్సేన్ స్ఫూర్తి .


ఢిల్లీకి చెందిన పాతకేళ్ల రేషమ్ తల్వార్ పుట్టుకతోనే అంధురాలు. వస్తువులు, పరిసరాల్ని చూడలేకపోతనేం. తాకుతూ, ఫీలవుతూ వాటి గురించి తెలుసుకునేది. అయితే తన కూతురి శారీరక లోపాన్ని అర్థం చేసుకున్న ఆమె తల్లిదండ్రులు అధైర్యపడలేదు. ముందు చూపుతో ఆలోచించారు. చిన్న వయసులోనే ఆమెకు బ్రెయిలీ లిపి నేర్పించి.. అందరు పిల్లలతో పాటే సాధారణ పాఠశాలలో చేర్పించారు. 'అయ్యే.. పాపం'! అని జాలి పడ్డారు ! ఈ లోకాన్ని చూడలేని రేషమ్‌ను చూసి ఆమె బంధువులు, ఇతర కుటుంబ సభ్యులు జాలి పడేవారు. 'లోకులు కాకులు అంటుంటారు. ఎవరికే సమస్య ఉన్నా అన్నీ తమకే అవసరం అన్నట్లుగా వ్యవహరిస్తారు. నేనుపుట్టినప్పుడు కూడా మా బంధువులు నా తల్లిదండ్రులపై ఇలాగే జాలి పడేవారట! 'పుట్టు గుడ్డిది.. ఇక జీవితాంతం మీపై ఆధారపడాల్సిందే'! అంటూ దెప్పిపొడుపు మాటలు మాట్లాడేవారట! అయితే అమ్మానాన్న ఈ మాటలేవీ పట్టించుకోకుండా నా కిష్టమున్న రంగంలో ప్రోత్సహించాలని నిర్ణయించున్నారు. మరోవైపు మా అన్నయ్య నా బెస్ట్ ఫ్రెండ్.. నా బలం ! నా ప్రతి అడుగులోనూ నాకు తోడ య్యాడు. ఇక ఇక్కడితో అవహేళనలకు, అవ మానాలకు తెరపడిందనుకుంటే.. స్కూల్లోనూ ఇటు తోటి విద్యార్థులతో, అటు కొందరు టీచర్ల తోనూ నా శారీరక లోపం కారణంగా మాటలు పడాల్సి వచ్చేది. అయినా అధైర్యపడకుండా ఆత్మ విశ్వా సంతో ముందుకు సాగాను.) అంటోంది రేషమ్. ఎవరేమనుకున్నా పట్టించు కోకుండా చదువులో రాణించిన ఆమె.. పదో తరగతిలో సిబిఎస్ఇ నుంచి 'ఇందిరా అవార్డు' గెలుచు కుంది. ఆపై ఢిల్లీ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తిచేసిన ఆమె. ఐజిఎన్ఓయులో మాస్టర్స్ పట్టా పుచ్చుకుంది.

**సంగీతం.. అది నా రక్తంలోనే ఉంది ! ...**ఆవయవ లోపమున్న వాళ్లలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందంటుంటారు. రేషమ్ విషయానికొస్తే.. చిన్నతనం నుంచే సంగీతంపై ప్రేమ పెంచుకుందామె. సంగీత నేపథ్యమున్న కుటుంబం కావడంతో ఇందులో మరింత సునాయసంగా నైపుణ్యం సంపాదించగలిగానంటోంది. 'నాన్న వృత్తిరీత్యా సంగీత కళాకారుడు. అమ్మగాయని. చిన్న వయసులో అమ్మ పాటలు వింటూనే పెరిగాను. కొన్నిసార్లు అమ్మ పాడుతుంటే హార్మోనియం వాచించే వాదాన్ని. ఇలా నాలో ఉన్న సంగీత ఆసక్తిని గుర్తించిన వారు ఈ దిశగా నాకు శిక్షణ ఇప్పించారు. మరోవైపు కాలేజీలోనూ స్నేహితులు, లెక్చరర్లు వెన్ను తట్టేవారు. ఈ క్రమంలో కాలేజీలో జరిగే పలు కార్యక్రమాల్లోనూ పాటలు పాడేదాన్ని. ఈ పెర్ఫార్మెన్స్ కే 'మిస్ ఫ్రెషర్', మిస్ ఫేర్‌వెల్.. వంటి టైటిల్స్ కూడా గెలుచుకున్నా. చదువు పూర్తయ్యాకయ వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌గా స్థిరపడాలనుకున్నా..' అంటోందీ ట్యాలెంటెడ్ సింగర్.

**పనిని ఎంజాయ్ చేస్తున్నా !** సింగర్‌గా 'ది వాయిస్', ఇండియన్ ఐడల్', 'సరిగమప'.. వంటి టివి రియాల్టీ షోలలో తన అద్భుతమైన పెర్ఫార్మెన్స్‌తో పలక్ ముచ్చల్, అజయ్ దేవగణ్ లాంటి ప్రముఖుల మన్ననలందుకున్న రేషమ్.. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా లైవ్ పెర్ఫార్మెన్స్‌లు ఇచ్చింది. కొన్నాళ్ల పాటు 'రేడియో ఉడాన్'లో ఆర్జేగానూ పనిచేసింది. మరోవైపు పలు బాలీవుడ్ సినిమాలకు వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్‌గా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా వ్యవహరిస్తూ.. తనదైన గుర్తింపు తెచ్చుకుంది రేషమ్. 'విభిన్న పాత్రలకు నా గాత్రాన్ని అరువివ్వడం.. అదో థ్రిల్ ఫీలింగ్! ఇదంతా చిన్నతనం నుంచి నేను పడ్డ శ్రమకు, నేను చూపి ఆత్మవిశ్వాసానికి ప్రతిఫలం.. ' అంటోన్న ఈ యంగ్ ఆర్టిస్ట్.. ప్రస్తుతం ఒక సంస్థ నిర్వహించే సంగీత కార్యక్రమాల్లోనూ భాగమైంది. వివిధ శారీరక, మానసిక లోపాలున్న కళాకారులతో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించే వేదిక ఇది. మరోవైపు.. పుట్టినరోజు, పెళ్లిరోజు.. వంటి ప్రత్యేక సందర్భాల్లో వ్యక్తిగత ఆసక్తుల్ని బట్టి చిన్న చిన్న పాటలు కట్టి వారికి అంకితం చేస్తుంటుందీ యంగ్ సెన్సేషన్. ❑

# ఆరోగ్యానికి కాకరకాయ

కాలాను గుణంగా లభించే కాయగూరలు, పండ్లలో చాలా ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అలాంటి వాటిలో ఆకాకరకాయ కూడా ఒకటి. మరి దీనివల్ల కలిగే లాభాలేంటో చూద్దామా...



▸ దీనిలో పోషకాల తోపాటు ఔషధ గుణాలూ ఎక్కువే. పీచు అధిక మొత్తంలోనే ఉంటుంది. దీన్ని ఆహారంలో చేర్చుకుంటే జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ▸ ఆకాకరకాయను తింటే రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీనిలోని యాంటీ లిపిడ్ పెరోక్సిడేటివ్ సమ్మేళనాలు ధమనుల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

▸ ఈ కాయల్లోని యాంటీ అలర్జిక్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ సమ్మేళనాలు వైరల్ ఇన్‌ఫెక్షన్లను అడ్డుకుంటాయి. వీటిని తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ▸ తక్కువ కెలొరీ లుండే కూగాయ ఇది. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు దీన్ని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి కావాల్సిన తేమనూ అందిస్తుంది. ▸ దీనిలోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్ ఫ్రీరాడికల్స్‌ను అడ్డుకుంటాయి. ఇది కాలేయాన్ని రక్షించి, కొవ్వు పేరుకుపోకుండా చూస్తుంది.

▸ ఇందులోని కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి.

▸ ఇవి రక్తంలోని చక్కర స్థాయులను క్రమబద్ధీకరిస్తాయి. కాబట్టి మధుమేహులూ వీటిని తీసుకోవచ్చు.

▸ మలబద్ధకం ఉన్నవారు దీన్ని ఆహారంలో చేర్చుకుంటే ఆ ఇబ్బంది క్రమంగా తగ్గిపోతుంది. ❑

# వర్షాకాలంలో హెన్నా ప్యాక్...

చినుకులు, చల్లని వాతావరణానికి జుట్టు తీవ్రంగా ప్రభావిత మవుతుంది. వర్షాకాలంలో సరైన రీతిలో సంరక్షించుకోకపోతే శిరోజాలు రాలడం, చుండ్రు వంటి పలు రకాల సమస్యలు ఎదురవుతాయంటున్నారు నిపుణులు.

చల్లని వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం, తగినంత నీటిని తీసుకోకపోవడంతో డీహైడ్రేషన్ పెరిగి ఆ ప్రభావం శిరోజాలపై పడుతుంది. దీంతో జుట్టు నిర్జీవంగా, పేలవంగా మారుతుంది. అందుకే తగినంత నీటిని తాగడంతోపాటు పోషకాహారం తీసుకోవడం మంచిది. అలాగే వారానికి కనీసం రెండు సార్లు మాస్క్ వేస్తే శిరోజాలకు కావాల్సిన పోషకాలను అందించొచ్చు. మురికి లేకుండా తలస్నానం చేసిన తర్వాతే.. ఈ మాస్క్ వేయాలి. మాస్క్‌ను శుభ్రం చేసుకున్నాక చివర్లో కండిషనర్ తప్పనిసరి. తడి శిరోజాలను సహజంగా గాలికి ఆరనివ్వాలి. లేదా మృదువైన వస్త్రంతో చెమ్మ లేకుండా తుడవాలి. డ్రయ్యర్ వినియెగిస్తే శిరోజాల చివర్లు చిట్లిపోయి, పేలవంగా మారతాయి. జుట్టుకు డై వేసే అలవాటున్న వారు రసాయన రహితమైంది ఎంచుకోవాలి.



షాంపూతో రెండు రోజులకొకసారి తప్పక తలస్నానం చేయాలి. లేదంటే వర్షంలో తడిసినప్పుడు డై ప్రభావం కుదుళ్లపై పడుతుంది. రక్తప్రసరణ లేకపోవడంతో శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. చుండ్రు, పలు ఇన్ఫెక్షన్లకూ దారి తీస్తుంది.

**హెన్నాతో...** వర్షాకాలంలో సహజసిద్ధమైన హెన్నా ప్యాక్ వేస్తే మంచిది. ఇది కండిషనింగ్ ఏజెంట్‌గా పనిచేసి జుట్టును మృదువుగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయిదు చెంచాల హెన్నా పొడికి రెండుమైదు చెంచాల టీ డికాక్షన్, కోడిగుడ్డు తెల్లసొన, అరచెక్క నిమ్మరసం, చెంచా చొప్పున మెంతులపొడి, ఉసిరిపొడి, పెరుగు కలిపి మూడు గంటలు నానబెట్టాలి. ఇందులో పావుచెంచా యూకలిప్టస్ నూనె కలిపి మెత్తని పేస్టులా చేసి తలకు కుదుళ్ల నుంచి పట్టించి అరగంట ఆరనిచ్చి తనస్నానం చేయాలి. ఉసిరి పొడి మాడుకు కండిషనర్‌గా మారి చుండును దూరం చేస్తుంది. జుట్టు పెరగడానికి దోహదం చేస్తుంది. నిమ్మ రసంలోని విటమిన్ సి శిరోజాలకు మృదుత్వాన్ని అందిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ జుట్టును ఆరోగ్యంగా ఉంచితే, ఫోలిక్‌యాసిడ్ జిడ్డుని దూరం చేస్తుంది. గుడ్డులోని ప్రొటీన్, సెలీనియం, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్, జింక్, విటమిన్ బి శిరోజాలను ఆరోగ్యంగా ఉంచి ఒత్తుగా అయ్యేలా చేస్తాయి. టీ డికాక్షన్ శిరోజాలకు మృదుత్వాన్ని అందించి, చివర్లు చిట్లిపోకుండా కాపాడుతుంది. మాడును ఆరోగ్యంగా ఉంచి జుట్టు రాలే సమస్య నుంచి దూరం చేస్తుంది. ఈ ప్యాక్‌ను పదిరోజులకొకసారి వేస్తే మంచిది.

# పిల్లలెందుకు.. అబద్ధాలు చెబుతారంటే..

మన పిల్లలంటే మనకు బోల్డంత ఇష్టం. కానీ బుడతలు అనేకసార్లు అలవోకగా అబద్ధాలు చెప్పేస్తుంటారు. అది అలవాటుగా మారితే మట్టుకు భవిష్యత్తులో వాళ్లకీ మనకీ కూడా ఇబ్బందే. ప్రమాదంగానూ పరిణమించవచ్చు. ఈ నేపథ్యంలో చిన్నారులు నిజాయతీగా ఉండేందుకు నిపుణుల సూచనలు చూడండి..

▸ పిల్లలు ఏయే సందర్భాల్లో నిజాలు చెప్పడం లేదో గమనించండి. హోంవర్క్ చేయకుండానే చేశాను.. టీచర్ ప్రోగ్రెస్ కార్డ్ ఇచ్చినా ఇవ్వలేదు. లాంటి అబద్ధాలు చెబుతున్నారంటే కొన్ని సబ్జెక్టుల్లో వారికి బొత్తిగా ఆసక్తి



లేదని గ్రహించండి. బోధనలో తేడా ఉందో లేక చిన్నారి అవగాహనా సామర్థ్యంలో లోపం ఉందో తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నించండి.

▸ ప్రవర్తనా తీరు, నిజాయతీకి సంబంధించిన కథలు తరచుగా చెబుతుండండి. అవి పిల్లలపై ఎంతో ప్రభావం చూపుతాయి. ఇంకొన్ని సార్లు మీకు తెలిసిన వ్యక్తులు అబద్ధలు చెప్పడం వల్ల ఎంత ప్రమాదంలో ఇరుక్కున్నారో, ఎలా పరాభవం జరిగింతో విడమరిచి చెప్పండి. ఇలాంటి ఉదాహరణలు కూడా బలమైన ముద్ర వేస్తాయి.

▸. టెక్స్ట్ పుస్తకం పోవడం, స్కూల్ బ్యాగ్ చిరిగిపోవడం లాంటివి జరిగినప్పుడు మీరు కొడతారు లేదా కోప్పడతారని.. వాటిని కప్పిపెట్టి అబద్ధాలు చెబుతుంటారు. ఆ భయాన్ని పోగొట్టండి. నిజం చెప్పకపోతే మరిన్ని ఇబ్బందులు వస్తాయని స్పష్టంచేసి, ఈ సారి నష్టం జరగకముదే అప్రమత్తంగా ఉండాలని అనునయంగా చెప్పండి.

▸ వ్యక్తిత్వం రూపుదిద్దుకునేది బాల్యంలోనే కనుక మంచి నడవడిక అలవరచుకోవాలని, ఇప్పుడు కనుక నిర్లక్ష్యంగా ఉంటే ఆ మూస పోసిన ఆకృతిని ఇక మార్చడం కుదరదని తెలియజేయండి. దొంగలా తయారైతే హేళన చేస్తారు. నీతిగా ఉంటే గౌరవం అందుకోవచ్చు. ఏది కావాలో నువ్వే ఆలోచించుకో తరహాలో అర్థమయ్యేలా చెప్పండి.

▸ ఇంకొందరు పిల్లలు జరిగింది జిరగినట్టు చెబితే విషయంలో ఆసక్తి ఉండదు, తమపై ధ్యాస పెట్టరని అబద్ధాలు చెబుతారు. తమకు ప్రాధాన్యత, గుర్తింపు కావాలనే తాపత్రయం అది. వాళ్లేదైనా చెబుతున్నప్పుడు 'ఇంక చాల్లే ఆపు' అనకుండా ఓపిగ్గా వింటుంటే అబద్దాల జోలికి వెళ్లరు. తమ మీద తమకు విశ్వాసం పెరుగుతుంది. నలుగురిలో తామొకరు కాకుండా ప్రత్యేకంగా ఉండాలనుకునే చిన్నారులు కూడా అబద్ధాలను ఆశ్రయిస్తారు. ఈ లక్షణం ముదరకముందే మంచి మాటలతో సరిచేస్తే సరిపోతుంది.ఈ లక్షణం ముదరకముందే మంచి మాటలతో సరిచేస్తే సరిపోతుంది. శయిస్తారు. ఈ లక్షణం ముదరకముందే మంచి మాటలతో సరిచేస్తే సరిపోతుంది.శయిస్తారు. ఈ లక్షణం ముదరకముందే మంచి మాటలతో సరిచేస్తే సరిపోతుంది. ❑

# అంజనీపుత్రుడు

ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయస్వామి ప్రత్యక్షమవుతరని మన విశ్వాసం. ఎక్కడ హనుమ ఉంటారో అక్కడ శ్రీరామచంద్రులవారు తప్పక ఉంటారు. శ్రీరాముని పేరు వినగానే మనకు ఆంజనేయస్వామి తప్పక గుర్తువస్తారు. హిందువులంతా హనుమంతుని ఆంజనేయుడనీ, మారతి అనీ ఇంకా అనేక నామాలతో కొలిచి కీర్తిస్తుంటారు. రామాయణంలో రామునికున్నంత ప్రాముఖ్యం హనుమకూ ఉంది. హనుమాన్ అంజనాదేవి, కేసరిల సుతుడు. చైత్ర శుద్ధపౌరమినాడు, మూలానక్షత్రాన, మహారాష్ట్రలోని త్రయంబకేశ్వరంలో జన్మించినట్లు ఒక కథనం. వేదాల కథ ఆధారంగా, అంజనా దేవి ఒక అప్సరస అనీ, శాపవశాన భూలోకంలో వానర వంశంలో జన్మించిందనీ, రుద్రదేవుడైన శివుని వరం వల్ల ఆమెకు పుత్రుడు జన్మించాక ఆమె శాప విముక్తురాలు అవుతుందని చెప్పబడింది. అందువల్ల ఆమె భర్తతో కూడి శంకరుని అతిభక్తితో ధ్యానించి, ఆ రుద్రుని వరంతో, ఆయన అంశతో ఆంజనేయుని పుత్రునిగా పొందింది. హనుమకు 28 మహిమలు లభించాయి. ఆకాశగమనం, శరీరాన్ని పెంచడం, కుంచించడం వంటివి. మరొక చారిత్రక కథనం ప్రకారం. కర్ణాటకలోని, హంపీవద్ద గల 'గుంలవ్య తోట' అనే గ్రామానికి 18 కిలోమీటర్ల దూరంలో ఆంజనేయ పర్వతంలోని 'అంజనిగుహ'లో, పంపానదీ తీరం వద్ద ఆంజనేయస్వామి జన్మించినట్లు ఉంది. వాల్మీకి రామాయణంలోని యుద్ధకాండలో కేసరి బృహస్పతి కుమారుడనీ, రామరావణ యుద్ధ సమయంలో ఆయన రాముని సేనలో చేరి యుద్ధం చేసినట్లు ఉంది. అయోధ్యలో దశరథ మహారాజు సంతానం కోసం పుత్రకామేష్టి యాగం చేసినప్పుడు, యుజ్ఞపురుషుడు ప్రసాదించిన పాయసాన్ని, మహారాజు ముగ్గురు రాణులకూ పంచగా, సమిత్రభాగమున్న పాత్రను ఒక గ్రద్ధ తన్నుకుని ఆకాశంలో వెళుతూ విడచివేయంతో అదివెళ్లి శివుణ్ణి భక్తితో ప్రార్థిస్తున్న అంజనాదేవి దోసిట్లోపడినట్లూ, ఆమె దాన్ని దైవప్రసాదంగా భావించి భక్తితో స్వీకరించగా, ఆమెకు ఆంజనేయస్వామి జన్మించినట్లు



రామాయణంలో ఉంది. అందుకే శ్రీరాముడు హనుమంతుణ్ణి తన నాల్గవ సోదరునిగా ఆదరించారు. ❑



ఆధ్యాత్మికం

# పెద్దవారిలా కనిపిస్తున్నారా ?

కొందరు తమ వయసు కంటే పెద్దవారిలా కనిపిస్తారు. అందుకు కారణాలు ఏంటి? ఆ సమస్యను ఎలా అధిగమించాలో చూద్దామా..

▸ ఒత్తిడి .. దీని ప్రభావం మొదట పడేది ముఖం (చర్మం) మీదే. ఆందోళన ఎక్కువైతే కార్టిసోల్ అదే పనిగా విడుదలై ప్రీమెచ్యూర్ ఏజింగ్‌కు కారణమవుతుంది. అధిక ఆందోళన, ఒత్తిడి వల్ల చర్మంపై గీతలు, ముడతలు త్వరగా వస్తాయి. యోగా, వ్యాయామం, నడక, స్నేహితులతో సరదగా గడపడం వంటివి చేయాలి. ▸ సబ్బు.. దీంట్లో గాఢ రసాయనాలు చర్మంలోని సహజ నూనెలను పీల్చేస్తాయి. దాంతో చర్మం నిర్జీవంగా మారి గీతలు, ముడతలు కనిపిస్తాయి. అప్పుడూ పెద్దవారిలా కనిపిస్తారు. అందుకే తక్కువ గాఢత ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. రోజూ ఏడెనిమిది గ్లాసుల నీళ్లు తాగాలి. అప్పుడే శరీరం తాజాగా ఉంటుంది.

▸ నిద్రలేమి.. తగినంత నిద్ర పోయినప్పుడు మాత్రమే శక్తిని పుంజుకోగలగతాం. మనం నిద్రపోతున్న సమయంలో చర్మం మరమ్మతులు చేసుకుంటుంది. నిద్రలేమి వల్ల అది తనను రీజెనువేట్ చేసుకోలేదు. ఫలితంగా ముఖంపై ముడతలొస్తాయి. రోజుకు కనీసం ఏడెనిమిది గంటల పాటు కంటినిండా నిద్రపోవాలి.

▸ ఎక్కువగా చక్కెరలు.. కొల్లాజెన్, ఎలాస్టిన్‌లు చర్మానికి స్థితిస్థాపకతను కలిగించి యౌవ్వనంగా ఉండేలా చేస్తాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం చక్కె, గ్లూకోజ్ ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకున్న వారిలో ఈ రెండింట్లో అమైనో ఆమ్లాలు కలిసి వాటిని దెబ్బతీస్తాయి. ఫలితం శరీరం సహజ మరమ్మతులకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి తీపిని తగ్గించడం మంచిది. ❑



## చెలి చిట్కా



దుస్తులపై పడే పరిమళాల మరకల్ని తొలగించాలంటే. ఆ ప్రాంతంపై వెనిగర్, నీళ్ల కలిపి చల్లండి. కాసేపయ్యాక రుద్ది ఉతికితే సరిపోతుంది. ❑

# ఒకే ఒక్క గేమ్‌ప్లాన్ తప్పుతో పాక్ ఓటమి



## కెప్టెన్ బాబర్ ఆజమ్

**దుబాయి:** భారత్‌పై ఆసియాకప్ మ్యాచ్‌లో పాకిస్థాన్ టీమ్ ఒకే ఒక గేమ్‌ప్లాన్‌తో బరిలోకి దిగిందని జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్ వెల్లడించాడు. దుబాయ్ వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ టీమ్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. దాంతో లక్ష్యఛేదనకు దిగిన భారత జట్టుని కట్టడిచేస్తూ మ్యాచ్‌ని ఆఖరి ఓవర్‌వరకూ తీసుకెళ్లాలనేది పాక్‌ప్లాన్ అని బాబర్ ఆజమ్ చెప్పుకొచ్చాడు. చివరి ఓవర్‌లో కళ్లుచెదిరే సిక్స్ బాదిన హార్థిక్ పాండ్య రెండు బంతులు మిగిలి ఉండగానే భారత జట్టును గెలిపించాడు. మ్యాచ్‌ను చివరివరకూ తీసుకెళ్లే ఏకైక వ్యూహంతో ఆడామని, నసీమ్‌షా చాలా బాగా బౌలింగ్‌చేసి కీలక వికెట్లని పాక్‌కి అందించాడని, కానీ హార్థిక్ పాండ్యా తొలుత బౌలింగ్ తర్వాత బ్యాటింగ్‌తో మ్యాచ్‌ని గొప్పగా ముగించాడన్నాడు. ఆతడుమంచి ఆల్‌రౌండర్ అని అన్నాడు. మేం ఆశించినట్లు మ్యాచ్‌ను ముగించలేకపోయామని ఇక్కడ టాస్ అనేది మ్యాటర్ కాదని, జట్టు ఆటతీరే ముఖ్యమని బాబర్ ఆజమ్ చెప్పాడు. నిజానికి పాకిస్థాన్ టీమ్ చివరివరకూ వెళ్లే వ్యూహంతో ఉన్నా ముందుచూపులేకపోవడంతో చివరి ఓవర్ వచ్చేసరికి పేసర్లవద్ద ఓవర్లు లేకపోయాయయని, స్పిన్నర్ మహ్మద్ నవాజ్‌తో బౌలింగ్‌చేయించారు. చివరి ఆరు బంతుల్లో ఏడు పరుగులే కీలకం అయితేక్రీజులో రవీంద్రజడేజా, హార్థిక్ పాండ్యలున్నారు. తొలి బంతికే జడేజా ఔట్ అయినా దినేశ్‌కార్తీక్ బ్యాటింగ్‌కి వచ్చాడు. ఈ ముగ్గురు స్పిన్నర్ల బౌలింగ్‌లో చెలరేగి ఆడగలరు. అలాగే హిట్టింగ్‌కూడా చేస్తారు. మ్యాచ్‌ని చివరివరకూ తీసుకెళ్లే తాపత్రయంలో పేసర్లను మిడిల్ ఓవర్లలో వినియోగించిన పాకిస్థాన్ చివరకు మూల్యం చెల్లించుకుంది.



### గాయం నొప్పి వెంటాడుతున్నా

# ఆపని బౌలింగ్

## పాక్ యువపేసర్ పోరాట స్ఫూర్తి

**దుబాయి:** పాకిస్థాన్ యువపేసర్ నసీమ్‌షా మ్యాచ్‌లో మంచి పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాడు. భారత్‌తో ఆదివారం రాత్రి జరిగినమ్యాచ్‌లో గాయం వేధిస్తున్నా నొప్పిని పంటి బిగువన భరిస్తూ బౌలింగ్‌చేసి ప్రశంసలు అందుకున్నాడు. చివరికి బౌలింగ్‌చేసే క్రమంలో ఆతడు కనీసం తన పాదాన్ని నేలపై కూడా ఉంచలేకపోయాడు. అయినప్పటికీ ఆతడు మాత్రం బౌలింగ్ ఆపలేదు. దానికి కారణం పాకిస్థాన్ టీమ్‌కి ఆరో బౌలింగ్ ఆప్షన్ లేకపోవడమే. 19 ఏళ్ల నసీమ్‌షా పాకిస్థాన్ టి20 జట్టులోకి ఆదివారమే అరంగేట్రంచేసాడు. కెరీర్‌లోతాను వేసిన మొదటి ఓవర్‌లోనే కెఎల్‌రాహుల్‌ని గోల్డెన్ డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. తర్వాత మ్యాచ్‌కీలక సమయంలో సూర్యకుమార్ యాదవ్‌ని బోల్తా కొట్టించాడు. చివరిగా భారత్‌జట్టు విజయానికి చివరి 18 బంతుల్లో 32 పరుగులు అవసరం కాగా అప్పటికి మూడు ఓవర్లువేసిన నసీమ్‌షా రెండు వికెట్లు తీసి 16 పరుగులే ఇచ్చాడు. దాంతో ఆ ఓవర్‌లోనూ భారత్ బ్యాటర్లకు సవాల్ తప్పదని అంతా ఊహించారు. అయితే గాయం ఆతడి స్థైర్యాన్ని దెబ్బతీసింది. ఇన్నింగ్స్ 18వ ఓవర్‌ని బౌలింగ్‌చేసేందుకు రన్నప్‌తో వస్తుండగా ఆతని పాదానికి గాయం అయింది. దాంతోరన్నప్‌ని మధ్యలోనే ఆపేసిన నసీమ్ మళ్లి వెనక్కివెళ్లివచ్చి బౌలింగ్‌చేసాడు. ఆ ఓవర్ మొత్తం ప్రతి బంతికి ఆతడి నొప్పి తీవ్రత పెరుగుతూ పోయింది. దాంతో ఒకానొకదశలో పిచ్‌పై ఆతను నొప్పితో పడుకుండిపోయాడు. అయినా ఫిజియోసాయంతో మళ్లీ బౌలింగ్‌చేసాడు. ఎట్టకేలకు ఓవర్ పూర్తిచేయగలిగాడు. కానీ వేగం తగ్గిన ఆతని బౌలింగ్‌లో జడేజా ఒకఫోర్, సిక్స్ బాదేసి మొత్తం 11 పరుగులు సాధించాడు.

## పాక్ యువబ్యాటర్‌కు కోహ్లి జెర్సీ గిఫ్ట్

**దుబాయి:** ప్రత్యర్థి జట్టులోని బ్యాటర్ అయినా, రెండుదేశాలమధ్య ఎలాంటి ఉద్రిక్తతలు ఉన్నా తాను మాత్రం కోహ్లికి వీరాభిమానినేనని చాటిచెప్పాడు పాకిస్థాన్ యువపేసర్ హారీస్ రౌఫ్. ఆసియా కప్‌లో టీమిండియా చేతిలో ఓటమి అనంతరం రవూఫ్ తన ఆరాధ్య ఆటగాడితోముచ్చటిస్తూ పైవ్యాఖ్యలు చేసాడు. ఈ సందర్భంగా రౌఫ్ ఆటోగ్రాఫ్‌చేసిన జెర్సీని తనకు గిఫ్ట్‌గా ఇవ్వాల్సిందిగా కోహ్లిని కోరాడు. అందుకు ఏమాత్రం తడబాటులేకుండా కోహ్లి తన అభిమాన ఆటగాడి కోరిక నెరవేర్చాడు. విరాట్‌నుంచి కానుక అందుకున్న అనంతరం రవూఫ్ చాలా సంతోషంగా కనిపించాడు. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ సోమవారం ట్విట్టర్‌లోషేర్‌చేసింది. షేర్‌చేసిన కొద్దినిమిషాలకే ఈ వీడియో వైరల్ అయింది. ఫామ్‌లో లేకపోతేనేం కోహ్లి ఎప్పటికీ కింగేనని ఆతని అభిమానులు సంబరపడ్డారు.

### క్రీడాదినోత్సవం రోజున హాకీ దిగ్గజం

# ధ్యాన్‌చంద్‌కు నివాళి



**న్యూఢిల్లీ:** హాకీ దిగ్గజం మేజర్ ద్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 29వ తేదీని జాతీయ క్రీడాదినోత్సవంగా దేశ వ్యాప్తంగా ఉన్న క్రీడా సంఘాలు ఘనంగా జరిపాయి. ఆసియాకప్‌లో టీమిండియా పాక్‌ను ఓడించిన మరుసటిరోజే జాతీయ క్రీడా దినోత్సవం రావడం ఈ వేడుకలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్, ఇతర క్రీడా సంఘాలు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. ధ్యాన్‌చంద్ 117వ జయంతి సందర్భంగా ప్రధానిమోడీ హాకీ పితామహుడికి ప్రత్యేక నివాళి అర్పించారు. ఇటీవలికాలంలో భారత్ క్రీడల్లో విశేషంగా రాణిస్తోందని, ముందు ముందు ఇదేజోరును కొనసాగించాలని ప్రధాని ట్విట్టర్ వేదికగా ఆకాంక్షించారు. ప్రధాని తన ట్వీట్‌లో ధ్యాన్‌చంద్‌తోపాటు ఇతర క్రీడలకు సంబంధించిన ఒక ప్రత్యేక విడియోను పోస్ట్‌చేసారు. కాగా వివిధక్రీడాంశాలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రజల రోజువారి జీవితంలో అటలను భాగంచేయాలనే ఉద్దేశ్యంతో 2012లో హాకీ పితామహుడు మేజర్‌ధ్యాన్‌చంద్ పుట్టినరోజును నాటి కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుంచి ప్రతి ఏటా కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధక్రీడా సంఘాలు ఈ స్పోర్ట్స్‌డేను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

### గ్యాలరీలో జాతీయపతాకం

# తిరస్కరించిన జైషా

## ఎసిసి అధ్యక్షుడైనందువల్లనే జైషా తటస్థవైఖరి



**దుబాయి:** ఆసియాకప్‌లో భాగంగా దాయాదులమధ్య జరిగిన పోరులో పాకిస్థాన్‌ను టీమిండియా ఓడించింది. చిరకాలప్రత్యర్థిపై మన జట్టు ఘనవిజయం సాధించడంతో భారత్‌లో సంబరాలు మిన్నంటాయి. టపాసులు పేలుస్తూ జాతీయ జెండాను చేతబట్టి టీమిండియా గెలుపును జనాలు పండుగలా చేసుకున్నారు. మరోవైపు ఈమ్యాచ్‌ను బిసిసిఐ కార్యదర్శి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకుమారుడు జైషా స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించారు. భారత్ గెలిచిన వెంటనే జైషా ఆనందంలో మునిగిపోయారు లేచినిలబడి చప్పట్లు కొడుతూ విజయం ఆస్వాదించారు. ఇదే సమయంలో ఆయనకు పక్కనున్న వ్యక్తి త్రివర్ణపతాకాన్ని అందించబోగా ఆయన వద్దంటూ చప్పట్లు కొట్టారు. ఇందుకు సంబంధించిన విడియో వైరల్ కావడంతో ఇపుడు నెట్టింట విమర్శలు కురుస్తున్నాయి. బిజెపియేతర నేత జాతీయపతాకాన్ని తిరస్కరిస్తే బిజెపినేతలంతా మీదపడిపోయేవారని, దేశ వ్యతిరేకి అని ముద్రవేసారని ఇపుడు జైషాను ఏమనాలని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే జైషాపై అవగాహన లేకుండా విమర్శలుచేయడం మంచిది కాదని జైషా కేవలం బిసిసిఐ కార్యదర్శి మాత్రమే కాదని, ఏసియన్‌క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు కూడా అని అందుకే కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం ఆసియకప్‌లోభాగమైన అన్ని దేశాల విషయంలో ఆయన తటస్థ వైఖరి ప్రదర్శించాలని అందుకే అలా వద్దన్నారని జైషాకు కొందరు క్రికెట్ పండితులు మద్దతిస్తున్నారు.

# ఎఫ్ఎంజిసి రంగంలోకి రిలయన్స్

**ముంబై, ఆగస్టు 29:** రిలయన్స్ జియో పేరుతో టెలికం రంగంలో సునామీ సృష్టించిన ఆయిల్-టు-టెలికం దిగ్గజం రిలయన్స్ త్వరలోనే మరో రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. రిటైల్ విభాగం, రిలయన్స్ రిటైల్ వ్యాపారంలో భారీ వృద్ధి తర్వాత ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్ఎంసిజి) విభాగంలోకి అడుగు పెట్టనున్నామని రిలయన్స్ మెగా ఈవెంట్‌లో ప్రకటన వెలువడింది. కంపెనీ



45వ సర్వసభ్య సమావేశంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ డైరెక్టర్ ఇషా అంబానీ ఈ విషయాన్ని వెల్లడించారు. హైక్వాలిటీ, సరసమైన ఉత్పత్తులను అభివృద్ధి డెలివరీతో పాటు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో ఎఫ్ఎంసిజి విభాగంలో అడుగులపెడుతున్నట్లు తెలిపారు. అలాగే కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని మెరుగుపర్చే ఉద్దేశంతో 2021లో ప్రారంభించిన వాట్సాప్-జియోమార్ట్ భాగస్వామ్యం ఎలా పనిచేస్తుందో ప్రదర్శించింది చూపించింది. డిజిటల్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రతి రోజూ దాదాపు 6 లక్షలకు ఆర్డర్‌లు డెలివరీ చేస్తున్నాం. గత సంవత్సరం కంటే 2.5రెట్లు పెరిగిది, 260కిపైగా పట్టణాల్లో డెలివరీ చేస్తున్న జియోమార్ట్ ఆన్‌లైన్ గ్రోసరీ ఇండియా నంబర్‌వన్ విశ్వసనీయ బ్రాండ్‌గా రేట్ సాధించింది. 42 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మా స్టోర్ల సంఖ్యను 15వేలకు పైగా పెంచడానికి ఈ యేడాది 2500 స్టోర్‌లను ప్రారంభించామని, స్టోర్ నెట్‌వర్క్, మర్చంట్ పార్టనర్‌ల జోడింపు ద్వారా మరింత మంది కస్టమర్లు మా ఖాతాలో చేరుతున్నారన్నారు. ప్రతి భారతీయుడి రోజువారీ అవసరాలను తీర్చే లక్ష్యంతో ఈ రంగంలోకి అడుగుపెడుతున్నట్లు ఆమె తెలిపారు. అంతేకాకుండా భారతదేశం అంతటా గిరిజనులు, ఇతర అణగారిన వర్గాలు ఉత్పత్తి చేసే నాణ్యమైన వస్తువుల మార్కెటింగ్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

# జియో 5జి కోసం 2 లక్షల కోట్ల పెట్టుబడి

**ముంబై, ఆగస్టు 29:** రిలయన్స్ 45వ యాన్యువల్ జనరల్ బాడీ సమావేశంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కీలక విషయాలను వెల్లడించారు. జియో 5జి ప్రపంచంలోనే అత్యంత విలువైన సేవలందించే సంస్థగా నిలుస్తుందని చెప్పారు. భారత డిజిటల్ సేవలను అందించడంలో రిలయన్స్ ఎప్పుడు ముందుందని అంబానీ చెప్పారు. ఈ నేపథ్యంలో రిలయన్స్ 4జి సేవలు, త్వరలోనే 5జి సేవలని తెలిపారు. దేశవ్యాప్తంగా జియో 5జి ట్రూ సేవలకు 2 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించనుందని తెలిపారు. జియో 5జి సేవలు 100 మిలియన్ల కుటుంబాలకు చేరాలనేది తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నైలలో వచ్చే దీపావలికి సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2023 డిసెంబరు నాటికి ప్యాన్ ఇండియా లెవల్లో 5జి సేవలందిస్తామని కూడా ముఖేష్ అంబానీ వెల్లడించారు. అలాగే జియో ఎయిర్ ఫైబర్ పేరుతో బ్రాండ్ బాండ్ సేవలను ప్రారంభిస్తామన్నారు. జియోఆప్టిక్‌ఫైబర్ విస్తీర్ణం భారతదేశం అంతటా 11 లక్షల కిలోమీటర్లుగా ఉంటుందన్నారు. రిలయన్స్ ఎగుమతులు 75శాతం పెరిగి 2,50,000కోట్లకు చేరుకున్నాయని ముఖేష్ అంబానీ తెలిపారు. గత యేడాది 6.8శాతంగా ఉన్న భారత దేశ సరుకుల ఎగుమతుల్లోతమ వాటా దాదాపు 8.4శాతం అని పేర్కొన్నారు. రిలయన్స్ తన వ్యాపారాలలో ఆల్ రౌండ్ పురోగతిని కొనసాగిస్తూనే ఉంది. వార్షిక ఆదాయాలలో 100బిలియన్లను దాటిన భారతదేశపు మొదటి కార్పొరేట్ సంస్థగా నిలిచామన్నారు. రిలయన్స్ ఏకీకృత ఆదాయాలు 47శాతం వృద్ధి చెంది రూ.7.93లక్షల కోట్లకుచేరుకున్నాయి. ఎబిటా మార్జిన్లు రూ.1.25 లక్షల కోట్ల కీలకమైన మైలురాయిని దాటింది. వుయ్ కేర్ స్ఫూర్తితో, రిలయన్స్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా మిలియన్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తోందని అంబానీ వెల్లడించారు.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్సడ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |


# భారీగా క్షీణించిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, ఆగస్టు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలకు ఏ దశలోనూ కొనుగోళ్లమద్దతు లభించకపోవడంతో రోజంతా అదే ధోరణి కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం రెండు శాతానికి చేరే వరకు రేట్ల పెంపు ఉంటుందన్న ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటన మార్కెట్ల పతనానికి ప్రధాన కారణం. మరోవైపు రూపాయి బలహీనత, చమురు ధరలు ఎగబాకడం కూడా సూచీలను కలవర పెట్టింది. సెన్సెక్స్ ఉదయం 57,367.47 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై చివరికి 861.25 పాయింట్లు క్షీణించి 57,972.62 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,188.65 పాయింట్ల ప్రారంభమై చివరికి 223.80 పాయింట్లు నష్టపోయి 17,335.10 పాయింట్ల వద్ద స్థిరపడింది. మారుతిసుజుకి, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు పుంజుకున్నాయి. టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్, కొటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

## త్వరలో 'అల్ట్రా-అఫర్డబుల్' 5జి స్మార్ట్‌ఫోన్: ముఖేష్

**ముంబై, ఆగస్టు 29** భారతదేశంలో 'అల్ట్రా-అఫర్డబుల్' 5జి స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయనున్నామని రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ప్రకటించారు. ఇందుకోసం జియో గూగుల్‌తో కలిసి పని చేస్తోందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 45వ వార్షిక సర్వసభ్య సమావేశంలో అంబానీ పలు కీలక విషయాలను వెల్లడించారు. మేడ్ ఇన్ ఇండియా 5జి సేవలకుగాను ప్రపంచంలోని ప్రముఖ టెక్ కంపెనీలను భాగస్వాములుగా ఉండటం విశేషమని ముఖేష్ అంబానీ అన్నారు. జియో ప్రస్తుతం మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఎరిక్సన్, నోకియా, శాంసంగ్, సిస్కో వంటి గ్లోబల్ నెట్‌వర్క్ టెక్నాలజీ ప్రొవైడర్లతో మంచి సంబంధాలున్నాయని చెప్పారు. అలాగే ఇండియా 5జి సొల్యూషన్స్




డెవలపర్‌మెంట్‌కి క్వాల్కంతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు చెప్పారు. రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ ఇషా అంబానీ మాట్లాడుతూ, రిటైల్ దిగ్గజం ఈ సంవత్సరం ఎఫ్ఎంసిజి వ్యాపారంలోకి ప్రవేశిస్తుందని వెల్లడించారు. అలాగే తన తల్లి నీతా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఫౌండేషన్ అనేక సేవలందించిందని తెలిపారు.

# రూ.640 కోట్లతో విల్లా కొనుగోలు చేసిన అంబానీ !

**దుబాయ్, ఆగస్టు 29:** భారత అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ విదేశాల్లో మరో లగ్జరీ విల్లాను కొనుగోలు చేశారు. అరబ్ నగరం దుబాయ్‌లోని సముద్ర తీరంలో 80 మిలియన్ డాలర్లతో అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.640 కోట్లతో ఈ విల్లాను కొనుగోలుచేసినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దుబాయ్‌లో ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద రెసిడెన్షియల్ ప్రాపర్టీ డీల్ అని ఈ వ్యవహారంతో సంబంధమున్న ఇద్దరు వ్యక్తులు చెప్పినట్లు ఈ కథనం పేర్కొంది. దుబాయ్‌లోని పామ్ జుమైరాలో ఉన్న ఈ విల్లాను ముఖేష్ అంబానీ తన చిన్న కుమారుడు అనంత్ కోసం ఈ యేడాది ఆరంభంలోనే కొనుగోలు చేసినట్లు తెలిసింది. అయితే ప్రైవేట్ డీల్ కావడంతో దీన్ని అత్యంత రహస్యంగా ఉంచినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. దుబాయ్ స్థానిక కథనాల్లోనూ అంబానీ పేరును



వెల్లడించకుండా, భారత బిలియనీర్ అని పేర్కొన్నారు. రిలయన్స్ ఆఫ్‌షోర్ సంస్థల్లో ఒకటి ఈ డీల్‌ను రహస్యంగా జరిపినట్లు తెలుస్తోంది. ఈ విల్లాను తమకను గుణంగా మార్చుకోవడంతో పాటు, భద్రత కోసం అంబానీలు మరిన్ని కోట్లు ఖర్చుచేయనున్నట్లు సమాచారం. చెట్టు ఆకారంలో ఉండే ఈ పామ్ జుమైనా, దుబాయ్‌లో కృతిమంగా ఏర్పాటుచేసిన దీవుల సముదాయం. ఈ ప్రాంతంలోనే ఓ బీచ్ సైడ్ లగ్జరీ విల్లాను అంబానీ కొనుగోలు చేశారు. ఇందులో 10పడకగదులు, ప్రైవేట్‌స్పా, ఇండోర్, అవుట్‌డోర్ స్విమ్మింగ్ పూల్స్ ఉన్నాయి. ఈ విల్లాకు సమీపంలోనే బ్రిటిష్ ఫుట్‌బాలర్ డేవిడ్ బెక్‌హమ్, బాలీవుడ్ ప్రముఖ నటుడు షారుక్ ఖాన్ నివాసాలు కూడా ఉన్నాయి.

# వాణిజ్యం

## రైలు, హోటల్ టిక్కెట్లు రద్దు చేసినా జిఎస్‌టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** కన్ఫామ్ అయిన రైలు, హోటల్ టిక్కెట్లు రద్దు చేసుకోవాలనుకుంటే మీకు వద్దన తప్పదు. ఆ టిక్కెట్లను వద్దనుకుంటే రద్దు ఛార్జీలు చెల్లించాలని తెలుసు. కానీ ఇప్పుడు రద్దు ఛార్జీలపైనా వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) కట్టాల్సి ఉంటుంది. దాంతో టిక్కెట్లను రద్దు చేయడం కూడా ఖరీదైన వ్యవహారం కానుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కొత్త రకం జిఎస్‌టి విధింపుపై సర్క్యూలర్ జారీచేసింది. ఈ నెల 3వ తేదీనే ఆర్థిక మంత్రిత్వ శాఖ పన్ను పరిశోధన విభాగం జారీచేసిన ఈ సర్క్యూలర్ ప్రకారం టిక్కెట్ల బుకింగ్ అనేది ఒక 'కాంట్రాక్ట్' అని పేర్కొంది. దీనికింద సర్వీస్ ప్రొవైడర్ వినియోగదారుడికి సేవలను అందిస్తానని హామీ ఇస్తుందనితెలిపింది. కాబట్టి టిక్కెట్లు రద్దు చేసుకున్నా పన్ను చెల్లించాల్సిందే అని




స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, ఫస్ట్ క్లాస్ లేదా ఎసి కోచ్ టిక్కెట్‌ను రద్దు చేసేందుకు క్యాన్సెలేషన్‌ఛార్జీపై అదనంగా 5 శాతం జిఎస్‌టి విధిస్తారు. విమాన ప్రయాణం, హోటల్ టిక్కెట్లను క్యాన్సిల్ చేసినా ఐదు శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. టిక్కెట్లను బుక్ చేసుకునేటప్పుడు వర్తించే జిఎస్‌టి రేటునే రద్దు చేసుకున్నప్పుడు కూడా వర్తింపచేస్తున్నారు. క్యాన్సెలేషన్ ఫీజు అనేది ఒప్పంద ఉల్లంఘనకు బదులుగా జరిగే చెల్లింపు కాబట్టి దానిపై జిఎస్‌టి కట్టాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ప్రయాణికులు తమ ఒప్పందాన్ని ఉల్లంఘించినప్పుడు, సర్వీస్ ప్రొవైడర్‌కు చిన్న మొత్తంలో పరిహారం చెల్లించాలి. దీన్ని క్యాన్సెలేషన్ ఛార్జీగా వసూలు చేస్తారు. క్యాన్సెలేషన్ ఛార్జీ అనేది ఒప్పందాన్ని ఉల్లంఘించడం కాదు. అది ఒక పేమెంట్ మాత్రమే. కాబట్టి దానికి జిఎస్‌టి వర్తిస్తుంది అని నోటిఫికేషన్‌లో పేర్కొంది. రైల్వే ప్రయాణాల్లో ఫస్ట్‌క్లాస్, ఎసి కోచ్ టిక్కెట్ల బుకింగ్స్ పైనే ఐదు శాతం జిఎస్‌టి విధిస్తున్నారు. సెకండ్ క్లాస్, ఇతర తరగతులకు జిఎస్‌టి లేదు. కాబట్టి ఫస్ట్‌క్లాస్, ఎసీ కోచ్‌ల టిక్కెట్లు రద్దు చేస్తేనే, క్యాన్సెలేషన్ ఫీజుపై అదనంగా జిఎస్‌టి కట్టాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.